ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 80, పేజీలు : 10+6 వెల : 6.50

అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిసామికి ఇసి గుర్తింపు 13
ప్రపంచానికి బుద్ధుని బోధనలే మార్గదర్శకం: ప్రధాని

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

● చిన్నారుల భవిష్యత్తుకు దిక్సూచులుగా రూపకల్పన ● ఈ స్కూళ్లనుంచే వారి విద్యకు పునాది ● ప్రతి కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు.సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు.వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లే స్కూళ్లలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగి వుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.అంగన్‌వాడీలపై అధికారుల, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పర్యవేక్షణ అనగానే పెత్తనం కాదని,ఆ కేంద్రాల్లో ఎటువంటి అవసరతలు ఉన్నాయో గుర్తించాలన్నారు.ఏయే సదుపాయాలు ఉన్నాయి?, కల్పించాల్సినవి ఏమిటీ? అన్న దానిపై గ్రామ సచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, టాయిలెట్లు ఇలాంటి సౌకర్యంపై సమాచారం తెప్పించుకోవాలన్నారు. కీలకంగా మంచినీటి అవసరతలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.వాటిని తనకు నివేదికగా పంపాలన్నారు.పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరాలను అంగన్‌వాడీల్లో ఉంచుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్‌మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖలో పనితీరుపై పర్యవేక్షణ అవసరమన్నారు.పిల్లల్లో,బాలింతలు, చూలింతల్లో, ఇతర గ్రామీణ శ్రామిక స్త్రీలల్లో విరివిగా ఉండే రక్తహీనత సమస్యను పూర్తిగా నియంత్రించే దిశలో చర్యలుండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్య ≫2



మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

## భూ హక్కు పరిరక్షణ 2వేల గ్రామాల్లో పూర్తి

మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

పాల్గొన్న మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీగా భూసర్వే చేపట్టలేదన్న మంత్రులు

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూ హక్కు పరిరక్షణ మొదటిదశ కార్యక్రమం రెండువేల గ్రామాల్లో పూర్తి కావొచ్చింది.ఈ గ్రామాల్లో సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా మే నెలల్లో హక్కుదారులకు సంబంధిత పత్రాలను అందిస్తారు.జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్షణ అమలుపై మంత్రివర్గ ఉప సంఘం (కేబినేట్ సబ్ కమిటీ) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ కమిటీలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ్యులుగా ఉన్నారు. సచివాలయంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై ఏర్పాటైన ఈ కమిటీ గురువారం సమావేశమైంది.మంత్రులతో పాటు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు అజేయ్‌కల్లం ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఉన్నత ≫2



## ఆర్మీ ట్రక్కుపై గ్రెనేడ్ దాడి

మంటల్లో చిక్కుకొని ఐదుగురు సైనికులు మృతి

పూంఛ్‌లో ఉగ్ర కుట్ర

**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో హైవేపై వెళుతున్న మిలిటరీ వాహనంపై ఉగ్రవాదులు దాడులుచేయడంతో ఐదుగురు సైనికులు చనిపోయారు. ఉగ్రవాదులు గ్రేనేడ్లువిసిరి వాహనాన్ని దగ్ధంచేయడం వల్లనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భీంబర్‌గాలి ప్రాంతంలో ఈ గ్రేనేడ్లు విసిరారని, వెనువెంటనే ఆర్మీట్రక్కు మంటల్లో చిక్కుకున్నది. ఈ మంటల్లోనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. గుర్తుతెలీని మిలిటెంట్లు ఆర్మీవాహనాన్ని దగ్ధంచేసారని, భారీ వర్షం సాకుగా తీసుకుని తక్కువస్థాయిలో వాతావరణం కనిపిస్తున్నందున ఇదే అదునుగా ఉగ్ర మూకలు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. ఉగ్రవాదులు గ్రేనేడ్లు విసరడంవల్లనే ఆర్మీట్రక్కు మంటల్లో దగ్ధం అయిం ≫2

## అధికారంలోకి రాగానే వెలిగొండ పూర్తి చేస్తా



మార్కాపురం జిల్లా ఇచ్చి పశ్చిమప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతా: టిడిపి అధినేత చంద్రబాబు

**ఒంగోలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధికారంలోకి రాగానే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కరువును పారద్రోలి సస్యశ్యామలం చేస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. ఎస్‌వీకేపీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పశ్చిమ ప్రాంత ప్రజలు కరువుకాటకాలతో అల్లాడిపోతున్నారని అటవీశాఖ అనుమతి తీసుకువచ్చి 1996లో వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో 95శాతం పనులు పూర్తయ్యాయని, ఆతరువాతవచ్చినప్రభుత్వాలు వెలుగొండను పట్టించుకోలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్లు గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఓట్లు దండుకుని హామీ ఇచ్చిన వెలుగొండ ప్రాజెక్టును గాలికొదిలేశారని అన్నారు. ప్రాజెక్టును పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని, తాను అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు నీరిచ్చి శాశ్వితంగా కరువు పారద్రోలతామన్నారు. గుక్కెడుమంచినీటి కోసం అల్లాడిపోతున్న పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరప్రదాయిని అని అన్నారు.

నీటిసౌకర్యంఉంటే పరిశ్రమలు వస్తాయని, తద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా సంపన్నులు కాగలరని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ఇక్కడ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, పశ్చిమప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. తన హయాంలో 64వేల కోట్లతో 25ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల ఆంధ్రరాష్ట్రం కొంతమేరకు తాగునీటిసౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. సైకో జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చోడిచేతిలో రాయిమాదిరిగా ఉందని, ఆ రాయిని ఎటువిసురుతాడో తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. నాలుగేళ్లుగా రాజధాని మూడు ముక్కలాటతో సరిపెట్టాడని, రాజధాని లేకపోవడం సిగ్గుచేటనిఅన్నారు. తనహయాంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడం జరిగిందని, పిక్క శంకరయ్య పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పిక్కశంకరయ్యను చిత్తుచిత్తుగా ఓడించి శాశ్వితంగా ఇడుపులపాయకు పంపడం ఖాయమని అన్నారు. భోగాపురం, బందర్ ఏయిర్ ఫోర్టులకు తాను శంకుస్థాపన చేస్తే తిరిగి వాటికి మళ్లీశంకుస్థాపన చేస్తూ ప్రజలను ≫2



సిఎం జగన్‌తో భేటీ అయిన ఉద్యోగ సంఘాల నాయకులు

## డిఎ బకాయిలపై ఈ నెలలోనే జీవో

ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ హామీ


**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల డిఎ బకాయిలపై ఏప్రిల్ నెలలోనే జీవో జారీచేస్తామని సిఎం జగన్ హామీఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ఈ విషయం స్పష్టం చేసారు.ఉద్యోగుల సమస్యలను విన్నవించి పరిష్కరించే దిశలో చర్యలను తీసుకోవాలని సిఎం జగన్ కలుసుకుని అభ్యర్థించామన్నారు. పెండింగ్ డిఎలు విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు కుడా అనుమతించాలని కోరామని తెలిపారు,ఇప్పటికే ప్రోబేషన్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా విజప్తి చేసినట్లు స్పష్టం చేసారు. ≫2



## రాహుల్‌కు మరో షాక్

పరువు నష్టం కేసులో స్టే పిటిషన్ కొట్టివేత

**గాంధీనగర్, ఏప్రిల్ 20:** గుజరాత్ కోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురు దెబ్బ తగిలింది. పరువు నష్టం కేసులో తనకు విధించిన శిక్షను నిలిపివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సూరత్ సెషన్స్ గురువారం కోర్టు కొట్టివేసింది. దీంతో ఇదే కేసులో రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించనున్నారు. కాగా 2019 కర్ణాటక ఎన్నికలసమయంలో ప్రధాని మోడీ ఇంటిపేరుపైవివాదాస్పద వ్యాఖ్యలు ≫2



## ఒక్క రోజులో 12 వేలు పైగా కొత్త కేసులు

మరో 40 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** దేశంలో కరోనా కొత్త కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 12,591 మందికి కరోనాసోకినట్లు తేలింది. ఎనిమిదినెలల నాటి గరిష్టస్థాయిలో కేసులు నమోదయ్యాయి. దీనితో కరోనా క్రియాశీలకేసులు 65,286కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. మరణాలుకూడా 40వరకూ నమోదయ్యాయి. అత్యధికంగా 11 మంది కేరళలో చనిపోయారు. దీనితో మరణాల సంఖ్యకూడా 5,31,230కి పెరిగాయి. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు 4.48 కోట్లకు పెరిగినట్లు ఆరోగ్య ≫2



## పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

కోర్ అలాన్ తరహాలో 16వ ప్రయోగం

ఇది పరిశోధనాత్మక ఉపయోగ రాకెట్ ప్రయోగం

నేటి మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహారికోట (తడ), ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రాకెట్ల అనుసంధానంలో సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియ ప్రారంభించిన తర్వాత తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం ఇందుకు వేదికయ్యింది. షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.49 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించనున్నారు. గురువారం షార్‌లో లాంచ్ రిహార్సల్స్ వంటివి విజయవంతంగా పూర్తి చేశారు. సింగపూర్ ఉపగ్రహాల ప్రయోగం కారణంగా ఆ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో ఉండి ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. శ్రీహరికోట నుంచి పదేపదే రాకెట్లు ప్రయోగించుకోవడానికి సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియను ప్రస్తుతం మొదలుపెట్టారు.

మునుపటి ప్రయోగాల మాదిరి కాకుండా పిఎస్ ఎల్‌వి రాకెట్‌లోని వివిధ దశలను అనుసంధానం చేసి ఏకీకృతం చేయడానికి ఉపయోగించిన ప్యారలల్ ఇంటిగ్రేషన్ ప్రాసెస్ పిఎస్‌ఎల్‌వి సి-55 నుంచే కొనసాగుతోంది. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి అనే నూతన అనుసంధాన భవనాన్ని షార్‌లో నిర్మించారు. అక్కడ రాకెట్‌లోని మొదటి మరియు రెండవ దశలను అనుసంధానం చేశారు. గతంలో ఈరాకెట్‌లోని నాలుగు ≫2

## హాత్యా! గుండెపోటా?

వివేకా హాత్యకేసును గుండెపోటుగా చిత్రించిందెవరని ప్రశ్నించిన సిబిఐ

అవినాష్‌రెడ్డిని మళ్లీ 8 గంటలపాటు ప్రశ్నించిన అధికారులు

అతడికి ముందస్తు బెయిలు వద్దంటూ 'సుప్రీం'ను ఆశ్రయించిన సునీత

కొనసాగిన భాస్కరరెడ్డి, ఉదయ్ రెడ్డి విచారణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్20:** వివేకానందరెడ్డి హత్యకేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అంటూ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని గురువారంనాడు సిబిఐ 8 గంటల పాటు విచారించినట్లు సమాచారం.సిబిఐ అధికారులు హైదరాబాద్‌లో అవినాశ్‌రెడ్డిని రెండు రోజు కూడా విచారించారు. ఎంపీ నుంచి ఏయే విషయాలు రాబట్టాలన్న దానిపై సిబిఐ అధికారులు ఇప్పటికే ప్రశ్నావళిని రూపొందించుకున్నారు. బుధవారం కొన్ని ప్రశ్నలు అడగ్గా, గురువారం వాటికి కొనసాగింపుగా మరిన్ని ప్రశ్నలు సంధించింది. అందులో వివేకా హత్య కేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అనే ప్రశ్నను ప్రధానంగా సంధించినట్లు తెలుస్తోంది. ఓవైపు సిబిఐ కస్టడీలో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి విచారణ... మరోవైపు దస్తగిరిని అప్రూవర్‌గా అనుమతించొద్దని సహ నిందితులు... ఎర్రగంగిరెడ్డి బెయిల్ పిటీషన్ రద్దుపై సిబిఐ దాఖలు చేసిన పిటీషన్లపై తెలంగాణ హైకోర్టులో ఇరు వర్గాల వాదన... ఇంకో వైపు అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైఎస్ వివేకానంద కూతురు సునీత... ఇలా వివేకా హత్యకేసులో అనుహ్య పరిణామాలు గురువారం మరింత వేగంగా చోటు చేసుకున్నాయి. వివేకా హత్య కేసును త్వరగా ముగించాలన్న సిబిఐ సిట్... తనదైన శైలిలో దూకుడు ప్రదర్శిస్తోంది. దస్తగిరిని అప్రూవర్‌గా మార్చవద్దని భాస్కర్‌రెడ్డి,కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. పిటీషన్‌పై విచారణ జూన్ మూడోవారానికి వాయిదావేసిన న్యాయ మూర్తి.... కౌంటర్ దాఖలుచేయాలని దస్తగిరికి నోటీ సులు ఇచ్చింది. ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న సిబిఐ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు ఈనెల 25కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ పిటీషన్ దాఖలు చేయగా, సిబిఐ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగేంద్ర,అనిల్ వాదనలు వినిపించారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టును కోరిన సిబిఐ... వివేకా హత్య కేసులో గంగిరెడ్డి కీలకం అని తెలిపింది. హత్యకు కుట్ర చేయడంతో పాటు హత మార్చడంలో గంగిరెడ్డిది కీలక పాత్ర అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ చార్జిషీట్ వేయనందునే గంగిరెడ్డికి బెయిల్ వచ్చిందని సిబిఐ తరఫు న్యాయవాదులు వాదించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరారు. హత్య వెనుక దాగి ఉన్న భారీ కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇక... గంగిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడు తన వాదనలు వినిపిస్తూ అన్నీ పరిశీలించాకే ఎపి హైకోర్టు బెయిల్ రద్దుకు నిరాకరించిందని అన్నారు. సాక్షులను ప్రభావితంచేసే అవకాశాలు ఉన్నాయన్న అనుమానంతో బయిల్ రద్దు చేయడం తగదని అన్నారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు ≫2



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ బౌద్ధ సమ్మేళనంలో ఆచార్యులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# 2వేల గ్రామాల్లో పూర్తి

స్థాయి సమీక్షలో దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేపట్టడం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలకు తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవ్వరు టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు. ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కూడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చాలా వరకు పత్రాలు పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని మంత్రులు ఆదేశించారు. సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్లను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ల కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనంతమేర రోవర్లను ఆర్డర్‌చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలుండాలన్నారు. భూహక్కుదారుల తరతరాల పాటు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.

## వివేకా హత్యకేసులో అప్రూవర్

# దస్తగిరికి భద్రత పెంపు

కడప, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో : మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి భద్రత పెంచారు. ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ టూ భద్రత స్థానంలో వన్ ప్లస్ ఫైవ్ రక్షణ కల్పించారు. తనకు ప్రాణహాని ఉందని దస్తగిరి బుధవారం ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి భద్రత పెంచాలని కోరారు. ఇందుకు స్పందించిన పోలీసు యంత్రాంగం దస్తగిరికి భద్రత పెంచారు. కడప ఎంపి వై.ఎస్.అవినాష్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ఇటీవల మీడియా ఎదుట చెప్పడంతో పాటు భద్రత పెంచాలని అటు సిబిఐని ఇటు జిల్లా ఎస్పీని కోరిన నేపథ్యంలో దస్తగిరికి అదనపు భద్రత కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకొంది. సిఎం, ఎంపిపై ఆరోపణలు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

క్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్థవంతమైన ఎస్ఓపీ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. పెన్షన్లు ఎంత పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామో, సంపూర్ణ పోషణ పంపిణీ కూడా అంతే సమర్థవంతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మెరుగైన పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు. పనితీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలా స్పందిస్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్‌వైజర్లపైన కూడా పర్యవేక్షణ అవసరమన్నారు. అధికారులు వారి పనివిధానం, ప్రగతిపై ఆరా తీయడంతో పాటుగా, అంగన్‌వాడీలపై నివేదికలు తెప్పించుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు-నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు. వాల్యు విధానాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మక, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పొరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాశిక్షణాన్ని అందించేస్థితిలో పటిష్ఠంగా ఉంటాయన్నారు. అంగన్‌వాడీల్లో నాడు-నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకితభావంతో వ్యవహరించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు పోషణ అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారులపై నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు కోసం రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్డు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. అంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసేవిధ్యాన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికత విషయంలో కచ్చితంగాఉండాలని సిఎం జగన్ అధికారులకుఆదేశించారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాశ్రీచరణ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసి అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రెనేడ్ దాడి

దని ఆర్మీ ఉత్తరకమాండ్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదలచేసింది.

రాష్ట్రీయ రైఫిల్స్ దళానికి చెందిన ఐదుగురు సిబ్బంది ఉగ్రవాదుల ఏరివేతకు నియమితులైన దళంలో ఉన్న సభ్యులు స్పాట్‌లోనే చనిపోయారని ఆర్మీ ప్రకటించింది. మరోసైనికుడు తీవ్ర గాయాలతో బయటపడ్డాడని, వెనువెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలుచేపట్టారు. పూంచ్‌లో జరిగిన ఈ ఘోర దుశ్చర్యలో భారత సైనికులు దుర్మరణం పాలుకావడం దురదృష్ట కరమని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌లు ప్రస్తుతం అక్కడి పరిస్థితిపై సమీక్షనిర్వహించారు.

## ఈ నెలలోనే జీవో

సాధారణ బదిలీల్లో భాగంగా గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కుడా అవకాశం కల్పిస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించిన ముఖ్యమంత్రికి వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టివేత

చేసిన కేసులో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం విదితమే. ట్రయల్ కోర్టు ఈ కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టకుండా కఠినంగా వ్యవహరించిందని, రెండేళ్ల జైలు శిక్ష విధించాల్సిన కేసు కాదంటూ రాహుల్ గాంధీ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. శిక్షను నిలిపివేయకపోతే తన ప్రతిష్టకు నష్టంకలుగుతుందని పేర్కొన్నారు. రాహుల్ పిటిషన్‌పై గత గురువారం వాదనలు విన్న అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్‌పి మొగేరా తీర్పును గురువారానికి రిజర్వు చేశారు. తాజాగా రెండేళ్ల జైలు శిక్షను రద్దు చేయాలన్న రాహుల్ అభ్యర్థనను సెషన్స్ కోర్టు తోసిపుచ్చింది.

# 12 వేలు పైగా కొత్త కేసులు

శాఖ బులిటెన్‌లో వివరించింది. రోజువారి పాజిటివిటీరేటు 5.46శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంది. ఇక కరోనా రికవరీలు కూడా ఆశాజనకంగాపెరుగుతున్నాయి. దేశంలో ఇప్పటివరకూ 4,42,61,476వరకూ పెరిగాయి. మరణాలు 1.18శాతంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశం మొత్తంగా 220.66 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. అలాగే గడచిన 24 గంటల్లో 2,30,419 మందికి పరీక్షలునిర్వహిస్తే వారిలో 12వేలమందికిపైగా వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కరోనా ప్రభలడానికి కారణం ఒమిక్రాన్ ఉపవేరియంట్ ఎక్స్‌బిబి.1.16అని నిపుణులు చెప్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పాజిటివిటీరేటు సుమారు 29శాతంగా ఉంది. గత 24 గంటల్లో ఢిల్లీలో 6127 మందికి పరీక్షలునిర్వహిస్తే 1767 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. అలాగే వైరస్‌కారణంగా ఆరుగురుచనిపోయారు. మంగళవారం నాటికి 26.5శాతం ఉన్న పాజిటివిటీరేటు బుధవారానికి మరింతపెరిగింది.

# ప్రయోగానికి సర్వం సిద్ధం

దశలు రాకెట్ ప్రయోగ వేదిక మీదే మొబైల్ సర్వీస్ టవర్ సహాయంతో అనుసంధానం చేసేవారు. ఇప్పుడు రెండు దశలు వేరేచోట అమర్చి మొబైల్ లాంచ్ ఫెడస్టల్‌పై ఏకీకృతం చేశారు. పిఐఎఫ్‌లో తొలి రెండు దశలు అనుసంధానింపబడే సమయాన మొదటి ప్రయోగ వేదికపై ఇతర సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించుకొని రాకెట్‌ను వడివడిగా సిద్ధం చేశారు. ఈ దశలను పిఐఎఫ్ నుంచి రైలుపట్టాలపై మొదటి ప్రయోగ వేదికకు చేర్చారు. అనంతరం మూడు, నాలుగు దశల మాడ్యూల్‌ను అమర్చి చివరిగా హీట్ షీల్డ్‌ను బిగించారు. ఈ కారణంగా రాకెట్ అనుసంధానం సమయం బాగా తగ్గింది. ఈ తరహా ప్రయోగాలు పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ప్రయోగాల సంఖ్య పెరగడానికి మార్గం చూపించింది.

**ఉపగ్రహాలు ఇవే**

సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహం సింగపూర్ ప్రభుత్వ విభాగం డిఫెన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజన్సీ మరియు సింగపూర్ టెక్నాలజీస్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ విభాగాల యొక్క ఉపగ్రహ చిత్రాల అవసరాలను టెలియోస్-2 తీరుస్తుంది. ఈ ఉపగ్రహంలో ఒక సింథటిక్ ఎపార్చర్ రాడార్ (ఎస్ఎఆర్) అనే ఉపకరణాన్ని అమర్చారు. అన్ని వాతావరణ స్థితులలో పగలు రాత్రి తేడాలేకుండా ఈ ఉపగ్రహం సేవలను అందిస్తుందని అక్కడి శాస్త్రవేత్తలు తెలిపారు. ఒక మీటరు పూర్తి పోలార్ రిమెట్రిక్ రిజల్యూషన్‌లో ఛాయాచిత్రాలను ఈ ఉపగ్రహం అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఈ ఉపగ్రహం బరువు 741 కిలోలు. లుమిలైట్-4 అనే ఉపగ్రహం సింగపూర్‌కు చెందిన ఏజన్సీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ మరియు నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ శాటిలైట్ టెక్నాలజీ మరియు రీసెర్చ్ సెంటర్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. హై పర్ఫార్మెన్స్ సాంకేతిక ప్రదర్శన కోసం ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. సింగపూర్‌లోని ఈ-నావిగేషన్ సముద్ర భద్రతలను పెంపొందించడం మరియు ప్రపంచ షిప్పింగ్ కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ఇది 16 కిలోల బరువు ఉన్న ఉపగ్రహం. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఇస్రో జరుపుతున్న వాణిజ్య రాకెట్ ప్రయోగం కావడంతో పిఎస్‌ఎల్‌వి సి-55ను కమర్షియల్ ప్రయోగంగా చెప్తున్నారు. ఈ రెండు వాణిజ్య ఉపగ్రహాలతో పాటు పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ (పిఓఇఎం)ను కూడా ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. ఇది అంతరిక్షంలోని ఒక పరిశోధనాత్మక ఉపకరణంగా శాస్త్రవేత్తలు పరీక్షించే అవకాశం ఉంది. పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో ఈ ప్రయోగం 57వది కాగా, స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించిన 16వ ప్రయోగంగా శాస్త్రవేత్తలు తెలిపారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లేటప్పుడు కోర్ అలాన్ తరహా పిఎస్‌ఎల్‌విలను ఇస్రో తయారు చేస్తోంది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 183265
2nd Prize Rs.7000/- 89025
3rd Prize Rs.3500/-
13616 29084 37571 54412 55245
61533 67419 80201 91876 92893
4th Prize Rs.200/-
0512 0746 0942 1463 2934 4911 5241
7436 8300 9005
5th Prize Rs.100/-
0211 2064 3741 4231 4858 6058 6325
7349 8058 8271
6th Prize Rs.50/-
0024 2050 3264 4501 5969 7689 9471
0350 2163 3294 4531 6098 7852 9529
0565 2208 3382 4572 6153 8006 9554
0813 2236 3421 4809 6270 8055 9649
0814 2317 3471 4841 6285 8111 9651
0835 2543 3516 5062 6300 8228 9817
1187 2560 3620 5084 6472 8295 9821
1284 2697 3780 5151 6730 8337 9854
1361 2767 3914 5153 6837 8634 9943
1414 2786 3947 5191 6862 8685 9997
1422 2791 4100 5352 6942 8980
1620 2833 4109 5366 7064 9108
1670 2912 4317 5393 7210 9120
1762 3054 4319 5537 7405 9157
1847 3185 4337 5808 7530 9296

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 554454
2nd Prize Rs.7000/- 59805
3rd Prize Rs.3500/-
09581 11974 27856 33963 51115
72234 75627 92280 94259 99922
4th Prize Rs.200/-
0465 0509 0518 1177 2833 2917 2986
3435 4707 5720
5th Prize Rs.100/-
0634 0905 2087 2944 4889 4893 5914
7287 7790 8854
6th Prize Rs.50/-
0914 2877 4364 5143 6224 7653 9083
0928 2905 4431 5263 6276 7678 9087
1108 3021 4556 5318 6335 7691 9161
1579 3037 4562 5323 6369 7743 9340
1599 3085 4639 5337 6627 8038 9597
1954 3135 4788 5381 6746 8079 9712
2276 3201 4792 5406 6850 8084 9757
2343 3226 4925 5694 6866 8130 9820
2348 3322 4934 5945 7014 8622 9951
2403 3374 4941 5986 7040 8644 9961
2441 3730 4982 6026 7151 8737
2563 3782 5021 6030 7325 8764
2564 3813 5087 6122 7466 8945
2640 4222 5107 6141 7503 9016
2809 4226 5124 6180 7574 9068

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 721396
2nd Prize Rs.7000/- 04015
3rd Prize Rs.3500/-
06633 19070 54767 54983 62249
64111 64378 65693 93745 99011
4th Prize Rs.200/-
1566 2944 4041 5858 6724 7012 7056
7411 8007 9439
5th Prize Rs.100/-
0475 1220 1757 3203 4768 5031 5569
6266 7134 8232
6th Prize Rs.50/-
0031 2186 3706 4618 6238 7391 8911
0068 2212 3894 4863 6254 7400 8926
0193 2335 3968 5082 6317 7424 9019
0237 2345 3980 5140 6359 7438 9219
0312 2366 3981 5259 6397 7474 9221
0464 2506 4005 5526 6557 7813 9343
0565 2648 4120 5535 6630 7900 9398
0622 2831 4121 5609 6719 8021 9516
1224 2935 4200 5774 6869 8205 9541
1299 2972 4363 5779 6872 8222 9884
1327 3216 4387 5820 7067 8664
1376 3443 4422 5879 7085 8685
1989 3451 4450 6014 7100 8698
2118 3595 4600 6052 7137 8763
2151 3606 4617 6211 7150 8811

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 239249
2nd Prize Rs.7000/- 00207
3rd Prize Rs.3500/-
07281 31432 42562 46790 50209
50610 85853 89536 91107 97961
4th Prize Rs.200/-
0332 1243 2179 2199 3668 3746 5596
6268 6764 7436
5th Prize Rs.100/-
0119 0196 0541 0821 2620 2691 3144
4073 5763 6913
6th Prize Rs.50/-
0045 1274 2342 3707 5191 7356 9076
0189 1284 2359 3708 5195 7679 9138
0327 1418 2535 3725 5256 7927 9368
0399 1421 2629 3750 5471 7940 9477
0594 1547 2731 3908 6197 8008 9478
0608 1612 2917 4015 6214 8107 9800
0652 1686 2995 4182 6237 8193 9866
0657 1691 3034 4226 6455 8207 9893
0662 1809 3049 4324 6486 8219 9952
0743 1941 3170 4927 6527 8351 9954
0829 2020 3202 5005 6634 8557
0866 2021 3350 5088 6747 8743
0916 2070 3389 5175 6757 8860
1028 2225 3610 5180 7284 8902
1053 2334 3662 5183 7299 9029

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 596942
2nd Prize Rs.7000/- 65237
3rd Prize Rs.3500/-
05011 08023 20332 29784 30049
43551 47632 49625 63974 76582
4th Prize Rs.200/-
0518 0623 2603 2720 5063 5098 6883
7561 8156 9830
5th Prize Rs.100/-
0145 2903 3301 3405 3871 5340 6376
6849 7537 9352
6th Prize Rs.50/-
0001 2277 3253 5037 6059 7364 9032
0025 2365 3256 5046 6115 7424 9059
0252 2447 3292 5148 6263 7437 9389
0530 2500 3304 5186 6280 7659 9396
0685 2537 3356 5212 6327 7795 9464
0758 2613 3414 5288 6332 7933 9467
1079 2656 3422 5292 6407 8045 9538
1097 2832 3469 5335 6608 8180 9687
1228 2921 3729 5404 6880 8287 9846
1240 3008 4143 5720 6910 8499 9973
1261 3055 4159 5872 6972 8655
1798 3121 4282 5907 7021 8659
2083 3135 4824 5983 7111 8872
2188 3138 4840 5991 7286 8873
2261 3220 4937 6048 7354 9008

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 629583
2nd Prize Rs.7000/- 59541
3rd Prize Rs.3500/-
03040 15202 18018 32312 38008
46158 48959 68205 69106 76067
4th Prize Rs.200/-
0038 0293 0530 1325 4819 5468 7586
8695 9732 9992
5th Prize Rs.100/-
0935 1317 1398 1868 2873 4888 9593
9651 9800 9834
6th Prize Rs.50/-
0301 1730 3144 4570 5856 7048 8891
0349 1751 3183 4574 5960 7050 8916
0378 1756 3583 4588 5975 7195 8917
0662 1833 3723 4635 6009 7226 8930
0772 1882 3752 4748 6022 7459 8935
0834 2051 3777 4902 6068 7559 9221
1047 2126 3969 4988 6204 7649 9620
1181 2137 3988 5134 6209 7663 9752
1297 2389 4062 5184 6517 7689 9901
1323 2406 4281 5467 6618 7755 9994
1340 2626 4293 5478 6701 7986
1440 2639 4354 5540 6718 8049
1447 2660 4428 5650 6828 8374
1458 2922 4452 5658 6842 8670
1546 2961 4548 5661 6895 8677

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 954110
2nd Prize Rs.7000/- 44913
3rd Prize Rs.3500/-
06911 38443 42910 47794 64772
67329 67572 71432 86523 87773
4th Prize Rs.200/-
0147 0853 2145 3602 5602 5980 6864
7783 7996 8613
5th Prize Rs.100/-
0973 3451 4179 5243 5716 6817 7178
7368 7871 9127
6th Prize Rs.50/-
0076 1504 3034 4327 6333 7334 9024
0222 1538 3447 4359 6372 7478 9033
0231 1717 3526 4540 6385 7508 9465
0263 1803 3622 4763 6435 7597 9493
0316 2090 3660 4890 6649 7631 9554
0497 2269 3662 5010 6719 7695 9593
0500 2327 3724 5465 6761 7749 9634
0580 2405 3794 5539 6875 7760 9643
0658 2438 3880 5678 7040 7775 9663
0804 2451 3910 5715 7052 7916 9879
0905 2482 4068 5813 7125 8036
0916 2774 4111 5899 7137 8308
1106 2775 4176 6016 7227 8322
1231 2819 4227 6069 7246 8632
1384 2902 4301 6195 7290 8969

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 234713
2nd Prize Rs.7000/- 26343
3rd Prize Rs.3500/-
09460 15692 24887 35092 41709
52823 62695 65542 75243 83477
4th Prize Rs.200/-
0553 1263 1296 1994 2370 2634 5253
6822 8913 8944
5th Prize Rs.100/-
1603 2240 2774 3522 4073 6599 7463
8858 9830 9905
6th Prize Rs.50/-
0077 1405 2694 4878 6220 7721 9002
0081 1425 2866 4992 6258 7890 9428
0168 1449 2935 5034 6353 7938 9471
0627 1467 3032 5048 6442 7975 9472
0651 1831 3209 5124 6593 8160 9520
0728 2297 3385 5130 6725 8217 9588
0730 2302 3419 5397 7000 8297 9682
0817 2373 3599 5665 7077 8330 9758
0943 2432 3815 5734 7150 8390 9908
0944 2499 4080 5766 7166 8453 9914
1038 2534 4103 5825 7274 8595
1043 2588 4189 5851 7319 8733
1156 2602 4322 5979 7322 8790
1273 2654 4621 5981 7355 8892
1388 2692 4681 6038 7611 8932

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 463819
2nd Prize Rs.7000/- 54310
3rd Prize Rs.3500/-
07974 12630 15736 27445 27668
54894 57679 60630 65366 74866
4th Prize Rs.200/-
0287 0722 3984 5511 5914 6346 7267
7292 8255 9847
5th Prize Rs.100/-
1271 1666 2472 4002 5522 6198 6265
6391 7866 9226
6th Prize Rs.50/-
0007 0647 1818 3810 5952 7645 8787
0114 0688 1882 3890 6380 7680 9004
0222 0912 2081 4005 6510 7790 9289
0224 0928 2194 4027 6539 7799 9347
0285 1001 2253 4098 6566 7975 9488
0288 1073 2349 4185 6626 7982 9507
0295 1125 2506 4605 6707 8009 9524
0358 1379 2623 4842 6720 8083 9600
0457 1402 2770 4904 6977 8115 9644
0460 1446 2800 5004 6981 8325 9820
0499 1542 2915 5133 7360 8410
0571 1559 3101 5251 7375 8495
0580 1637 3117 5347 7386 8596
0615 1695 3622 5708 7530 8644
0618 1784 3633 5737 7568 8758

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 542754
2nd Prize Rs.7000/- 63795
3rd Prize Rs.3500/-
29079 42905 46889 52241 57871
58869 61908 72477 99590 99698
4th Prize Rs.200/-
0969 1144 1571 1808 1855 2327 2972
3774 7434 8719
5th Prize Rs.100/-
0408 1230 2275 2960 3389 5066 6175
8304 8445 9198
6th Prize Rs.50/-
0088 2043 3371 4753 6466 7541 8906
0353 2106 3505 4885 6608 7554 9247
0459 2269 3725 5005 6641 7608 9391
0574 2450 3777 5026 6772 7767 9496
0698 2455 3860 5029 6807 7796 9510
0715 2604 3878 5084 6808 7805 9616
0721 2681 3929 5088 6874 7950 9737
0936 2758 4189 5093 6917 7991 9780
1023 2802 4329 5111 7010 8016 9832
1385 2869 4469 5668 7209 8055 9947
1493 2876 4483 5831 7372 8104
1508 2930 4535 5845 7392 8137
1812 3076 4547 5936 7405 8162
1873 3119 4627 6171 7417 8376
1947 3261 4678 6296 7471 8591

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 913448
2nd Prize Rs.7000/- 46839
3rd Prize Rs.3500/-
13309 13787 24632 35845 46135
57563 68410 79906 81749 92210
4th Prize Rs.200/-
0572 1652 2090 3468 4259 4488 4618
6443 8362 9972
5th Prize Rs.100/-
0336 0654 1437 1524 2693 5416 5539
6112 7469 9893
6th Prize Rs.50/-
0004 1822 3675 5248 7364 8015 9274
0789 1897 4020 5355 7374 8066 9358
0968 2006 4124 5611 7399 8161 9422
1040 2384 4129 5728 7439 8256 9645
1186 2615 4156 5818 7517 8325 9675
1290 2633 4215 5912 7656 8391 9703
1332 2733 4400 5931 7691 8411 9835
1356 2845 4433 6203 7695 8494 9880
1408 2875 4598 6213 7762 8631 9936
1433 2941 4678 6449 7764 8837 9982
1551 3012 4679 6484 7776 8843
1614 3062 4828 6667 7809 8970
1730 3108 4939 6705 7888 9037
1787 3244 4993 7047 7985 9085
1794 3385 5001 7137 7991 9246

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 389386
2nd Prize Rs.7000/- 91543
3rd Prize Rs.3500/-
12383 23210 23746 34288 45978
56611 67705 78192 78717 89841
4th Prize Rs.200/-
1974 2319 2915 4568 5501 5712 5782
6338 7514 9801
5th Prize Rs.100/-
1365 1898 3446 4809 7472 8512 8901
9063 9568 9949
6th Prize Rs.50/-
0004 1683 3467 5112 6399 7716 8865
0082 1704 3496 5188 6496 7741 8949
0146 2005 3722 5308 6516 7766 9024
0369 2045 3733 5353 6740 7791 9027
0414 2094 3801 5438 6787 7845 9093
0609 2110 3850 5439 6809 8060 9250
0870 2279 3914 5627 6837 8090 9675
0938 2783 3935 5637 6850 8295 9827
1053 2928 3981 5745 6913 8336 9854
1186 2991 4262 5759 6997 8493 9919
1199 3095 4282 5916 7111 8529
1261 3162 4345 5967 7158 8600
1272 3298 4680 6194 7513 8718
1340 3366 4700 6207 7579 8785
1673 3385 4801 6277 7600 8823



తన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలకు ప్రసాదం వడ్డిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వెలిగొండ పూర్తి చేస్తా

మధ్యపెడుతున్నారనిఅన్నారు. మానవత్వం, వక్తిత్వ విలువలు లేని జగన్‌మోహన్‌రెడ్డిపై తాను పోరాటం సాగిస్తున్నాని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లోని పట్టభద్రులు టిడిపి అభ్యర్థులను గెలిపించి టిడిపి జెండాను ఎగురవేశారని అన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం తాను నిరంతరం కష్టపడుతున్నానని స్పష్టం చేశారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అరాచక పాలనసాగిస్తూ టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. వెలుగొండ ప్రాజెక్టు పనులను టిడిపి హయాంలోనే చేపట్టడం జరిగిందని, తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు పూర్తిచేస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగేళ్లుగా పశ్చిమ ప్రాంత ప్రజలను మభ్యపెడు తుందని, టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు నిర్విఘ్నంగా పూర్తిచేస్తానని అన్నారు. వెలుగొండ, జిల్లా ఏర్పాటుతో పాటు పలు అంశాలపై చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు.

# హత్యా! గుండెపోటా?

చేయాలన్న సిబిఐ వాదనను సునీత తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ సమర్థించారు. తెలంగాణ హైకోర్టులో ఈనెల 25న వాదనలు కొనసాగనున్నాయి.

**రెండో రోజు ముగిసిన విచారణ**

వైఎస్ వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి రెండో రోజు కస్టడీ ముగిసింది. చంచల్‌గూడ జైలు నుంచి తమ కార్యాలయానికి తరలించిన సిబిఐ అధికారులు... సుమారు ఆరు గంటల పాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈనెల 19 నుంచి 24 వరకు సిబిఐ అధికారులు ఈ ఇద్దరు నిందితులను తమ అదుపులోకి తీసుకోనున్నారు. అంటే కోఠి సిబిఐ కార్యాలయంలో నిందితులను ఉంచి సెల్‌లో ఉంచవచ్చు. కస్టడీ ముగిసిన తర్వాత అంటే 24వ తేదీన న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించాల్సి ఉంటుంది. కానీ అనారోగ్యంతో ఉన్న భాస్కర్‌రెడ్డిని తమ వద్ద ఉంచుకోవడం శ్రేయస్కరం కాదన్న ఉద్దేశంతో ఏరోజుకారోజు జైలుకు తరలించి మళ్లీ మర్నాడు ఉదయం విచారణ కోసం సిబిఐ కార్యాలయానికి తీసుకొని రావాలని అధికారులు నిర్ణయించారు.

**సుప్రీంలో సవాలు చేసిన సునీత...**

వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయద్దంటూ తెలంగాణ హైకోర్టు సిబిఐని ఆదేశించడం విషయం తెలిసిందే. ఈనెల 25వ తుది తీర్పు ఇవ్వనున్నట్లు వెల్లడించినా... హైకోర్టు నిర్ణయాన్ని సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అవినాష్‌రెడ్డిని ఈనెల 25 వరకు అరెస్ట్ చేయవద్దన్న తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కూతురు సునీత సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ ముందస్తు బెయిల్ వ్యవహారంపై సుప్రీం ధర్మాసనం ముందు సునీత తరఫు న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పిటీషన్‌పై ఈనెల 21న విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వెల్లడించింది.

## వారం - వర్జ్యం

21-4-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని

పాడ్యమి ఉ.08-36; భరణి రా.11-19

వర్జ్యం ఉ.08-56 ల 10-31

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ధన లాభం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**మిథునం:** శుభ యోగం. పాత బాకీలు తీర్చి ఊరట పొందుతారు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** మనస్పర్థలకు ఆస్కారం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ప్రతికూలతలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నన్నయలో పిహెచ్‌డి పూర్తి చేసిన నైనా జైస్వాల్

● గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు ● పిన్న వయస్సులోనే పిహెచ్‌డి పూర్తి చేయడం ఆనందం: నైనా జైస్వాల్



గవర్నర్ చేతులమీదుగా పిహెచ్‌డి అవార్డును అందుకుంటున్న నైనా

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త):** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం నుండి అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ 22 సంవత్సరాల వయస్సులో పిహెచ్‌డి డీగ్రీ పూర్తి చేసి భారతదేశంలోనే మొదటి వ్యక్తిగా నిలిచారు. గవర్నర్ కార్యాలయంలో పిహెచ్‌డి అవార్డును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ అందజేసి నైనా జైస్వాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నైనా జైస్వాల్ మాట్లాడారు. భారతదేశంలో 22 సంవత్సరాల వయస్సులో డాక్టరల్ డీగ్రీ, పిహెచ్‌డి పొందిన అతి పిన్న వయస్కురాలిగా మొట్ట మొదటి అమ్మాయిని అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. 'తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్‌జిల్లాకు సంబంధించి మహిళా సాధికారతలో మైక్రో ఫైనాన్స్ పాత్రపై అధ్యయనం' అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మార్గదర్శకంలో విజయవంతంగా పరిశోధనను పూర్తి చేసానని అన్నారు.

పిహెచ్‌డి అవార్డుకు సహకరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్ర రెడ్డి, నన్నయ విసి ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు, గైడ్ ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు, కోగైడ్ ఆచార్య ఎస్ టేకి, రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్ నన్నయ విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి విజయ ప్రస్థానం తనకు 8 సంవత్స రాల వయస్సులో ప్రారంభమైందన్నారు. లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి 8 సంవత్సరాల వయస్సులో 10వ తరగతి పూర్తి చేసిన ఆసియాలో అతి పిన్న వయస్కురాలుగా, 10 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 13 సంవత్సరాల వయస్సులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి భారతదేశంలో పిన్న వయస్సులో పట్టభద్రుడయ్యానని తెలిపారు. ఆ తర్వాత ఏంఏ పూర్తి చేసి ఆసియాలోనే అతి పిన్న వయస్కురాలిని అయ్యానని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పరిశోధన చేశానని, స్వయం సహాయక బృందాలు మరియు మైక్రోఫైనాన్స్‌కు సంబంధించిన అంశా లపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు. చిన్నప్పటి నుంచి మంచి పౌరుడిని కావాలని కోరుకునే దాన్ని, చదువు పరంగా ఇప్పుడు పిహెచ్‌డి పూర్తి చేసినందున సివిల్ సర్వీసెస్‌కి వెళ్లాలన్నది నా తదుపరి ఆశయమని అన్నారు.

క్రీడలకు సంబంధించి, నేను ప్రస్తుతం నా క్రీడా కెరీర్‌పై ఎక్కువ దృష్టి సారిస్తున్నాను. నేను అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌లు మరియు కామన్వెల్త్ గేమ్స్‌లో కూడా పాల్గొనాలను కుంటున్నానని తెలియజేశారు. నైనా జైస్వాల్ పిహెచ్‌డికి గైడ్ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నప్పుడు ఒక మీటింగ్‌లో నైనా జైస్వాల్‌ని కలిశానని, అప్పటికే ఆమె చాలా చిన్న వయస్సులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిందని ఆమె చెప్పినప్పుడు ఆశ్చర్య పోయా నన్నారు. ఆమె ఇంకా పరిశోధన చేయాలనే ఆశక్తిని వ్యక్తం చేసిందని వెంటనే ఆమెకు నన్నయ యూనివర్సిటీలో చేరమని ప్రతిపాదన చేశాను. పరిశోధనకు గైడ్ మరియు సూపర్‌వైజర్‌గా ఉండి దాదాపు నాలుగు లేదా ఐదు సంవత్సరాలు ఆమెకు మార్గనిర్దేశం చేసానని చెప్పారు. తన మార్గ దర్శకంలో భారతదేశంలోనే అతిపిన్న వయస్సులో పరిశోధన పూర్తి చేసిన తొలి అమ్మాయి నైనా జైస్వాల్ కావడం, ఆమెకు తాను గైడ్‌గా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్

## క్లాస్‌రూమ్‌లో విద్యార్థిపై మరో విద్యార్థి కత్తితో దాడి

### గాయాలపాలైన విద్యార్థి ఆసుపత్రికి తరలింపు

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాత వార్త):** ప్రేమ వ్యవహారంలో తొమ్మిదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిపై అదే తరగతి చదువుతున్న మరో విద్యార్థి క్లాస్ రూమ్‌లోనే ఉపాధ్యాయుడు, విద్యార్థులు చూస్తుండగానే కత్తితో దాడి చేసిన సంఘటన సంచలనం కలిగించింది. రాజానగరం జిల్లా పరిషత్‌హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న పెంకే శ్రీహరి సాయి ప్రసాద్ గురువారం పరీక్ష రాసేందుకు క్లాస్ రూమ్‌కి వెళ్లాడు. తరగతి గదిలో పరీక్ష రాస్తున్న శ్రీహరి సాయి ప్రసాద్‌పై 9వ తరగతి చదువుతున్న ఉదయ శంకర్ తనతో తెచ్చుకున్న చాకుతో తరగతిగదిలో అందరూ చూస్తుండగానే దాడికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు, క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అడ్డుకుంటున్నప్పటికీ వారిపైకూడా దాడి చేసేందుకు శంకర్ ప్రయత్నించాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ దాడిలో గాయాలు పాలైన శ్రీ హరి సాయి ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం రాజానగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరానికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు విద్యార్థికి వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

విద్యార్థి దాడిలో గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్‌ను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజేసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి వైద్యులకు సూచించారు. తన కుమారుడు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ప్రసాద్‌ను పరామర్శించేందుకు వచ్చానని తెలిపారు. బాలుడు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్రమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్20, ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారం యూనియన్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మంత్రి వీరేంద్రకుమార్ దంపతులు మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఎఇఒలు హరిదాసు, మోహన్‌లు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఏఈఒ హరిదాసు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు

### కిటకిటలాడిన ఆలయం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తి అంటారు. ఎవరైనా సరే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టడానికి వచ్చినపుడు కంచుగడప ఎదురుగా చిన్మయ ముద్రతో దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలతో అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో నాలుగైదు రోజులుగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్య క్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుపఠిస్తూ హోమాలు నిర్వహించారు. తరువాత స్వామికి కలశ స్థాపన జరిపారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వతహారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ శ్రీనాథ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

### ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎన్టీఆర్‌రాజు కుటుంబం మొక్కులు

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధివైపు నడిపించే నాయకుడు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు ఎన్టీఆర్‌రాజు కుటుంబం. చంద్రబాబు జన్మదినం సందర్భంగా గురువారం తిరుమలలో తెలుగుయువత నాయకుడు, టిడిపి రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, భాస్కర్‌వర్మ, రూపేష్‌వర్మ, మధు, వెంకటస్వామి, సుబ్బు, గౌతం తదితరులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ముందు అఖిలాండం వద్ద 74కొబ్బరికాయలు కొట్టారు. 7.40కిలోల కర్పూరంవెలిగించారు. చంద్రబాబు జన్మదినంసందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధిచేయడంతోబాటు సంక్షేమ పథకాలు అందించే శక్తిని చంద్రబాబుకు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు శ్రీధర్‌వర్మ తెలిపారు.

## చంద్రబాబుకు బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన విజయసాయి

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఏప్రిల్ 20 నిత్యం విమర్శలు చేస్తూ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తు తుంటారు. వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అయితే అనూహ్యంగా ఆయన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలపడం సర్వతా ఆసక్తి నెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలపడం సర్వత్రా ఆసక్తినెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్యుతో మరెన్నో ఆనందకరమైన పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నా అని విజయసాయి ట్వీట్ చేశారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాకు విజయసాయి దూరంగా ఉంటున్నారనే చెప్పాలి ముఖ్యంగా చంద్రబాబు టిడిపికి వ్యతిరేకంగా ఆయన ట్వీట్లు చేయడాన్ని దాదాపుగా ఆపేశారు. ఈ తరుణంలో చంద్రబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలపడం అందరినీ ఆకట్టుకుంటోంది.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో మూడేళ్లు జైలు రూ.5వేలు జరిమానా

**కడప క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నేరం నిర్ధారణ కావడంతో ముద్దాయి బండారు చంద్రమోహన్‌రావు (38)కి మూడేళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు ఇన్‌ఛార్జి జడ్జీ ఫస్ట్ ఏడిజె కోర్టు జడ్జీ సి.ఎస్.మూర్తి గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా మరో మూడు నెలలు శిక్ష అనుభవించాలని జడ్జీ తీర్పులో పేర్కొన్నారు. కేసువివరాలు.. ప్రకాశం జిల్లా వేటపాలెంకు చెందిన బండారు చంద్రమోహన్‌రావు రిమ్స్ పీఎస్ పరిధిలో తైక్వాండో కోచ్‌గా ఓ స్కూలులో పని చేసేవాడు. 2019 మార్చి 21న స్కూలుకు చెందిన ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాధిత బాలిక ఫిర్యాదు మేరకు అప్పటి రిమ్స్ పీఎస్ ఎస్పై ఎ.విద్యాసాగర్ కేసు నమోదు చేశారు.

## గుండెమార్పిడి శస్త్రచికిత్సకోసం ముగ్గురు చిన్నారుల ఎదురుచూపు

### అవయదానంపై అవగాహనకు నిర్ణయం



**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రిలో మరో ముగ్గురు చిన్నారులు గుండెమార్పిడి శస్త్రచికిత్సలకోసం వేచివున్నారు. వీరికి గుండెను అమర్చి వారి జీవితాల్లో నిండునూరేళ్ల ఆయుష్షుతో జీవించేందుకు వీలు కల్పించేందుకు పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు గుండెమార్పిడి శస్త్రచికిత్సలను పద్మావది హృదయాలయం వైద్యులు విజయవంతం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తిరుపతిలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం, జిల్లా అధికారయంత్రాంగంతో కలసి అవయదానం చేయడంపై అవగాహన కల్పించేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇదే విషయంపై గురువారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి, బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, ఇన్‌ఛార్జి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మదలతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ అవయవదానంపై టిటిడి ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతిలోని ప్రైవేటుఆస్పత్రుల యాజమాన్యాలతో త్వరలోనే సమావేశం నిర్వహించి తగిన సహకారం అందించేందుకు చూస్తామన్నారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల గుండెశస్త్రచికిత్సల ఆస్పత్రిలో అడ్మిషన్‌లో ఉన్న ముగ్గురు చిన్నారులకు గుండె అవసరమని, ఎక్కడైనా ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి గుండె సేకరించగలిగే అవకాశం లభిస్తే భవిష్యత్తులో ఎక్కువమంది చిన్నారులకు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయవచ్చని ఇఒ తెలిపారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జూన్ 30 వరకు గ్రామ స్థాయి అవగాహనా సదస్సులు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్20 (ప్రభాత వార్త) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హైరిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారంబ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిఎం జీవన్‌జ్యోతి పథకం క్రింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సంవత్సరానికి 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అదేవిధంగా పిఎం సురక్షా బీమా క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా క్రింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందని పథకం వివరాలను వెల్లడించారు. ఈ పథకాలలో నమోదు చేయడానికి ఈ నెల 1 నుండి జూన్ 30 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. లక్ష్యాలతో సంబంధం లేకుండా జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలను, ఆటో డ్రైవర్లను, డ్వాక్రా మహిళలను, కల్లు గీత కార్మికులను, భవన కార్మికులను హైరిస్క్ ఉన్న రంగాల్లో పని చేస్తున్న వారందరిని ఈ పథకం క్రింద నమోదు చేయాలనీ సూచించారు. పథకంలో చేరడానికి కావలసిన డాక్యుమెంట్ల వివరాలు, ఫోటోలు, అర్హతలు తదితర అంశాల గురించి ముందు రోజే గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని, మరుసటి రోజు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలస్థాయిలో ముందుగానే ఒకషెడ్యూల్ తాయారు చేసుకోవాలని, సచివాలయాల్లో, బ్యాంకులలో ఈ షెడ్యూల్‌ను ప్రదర్శించాలని తెలిపారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పూర్తిగా అవగాహన కలిగించాలని, తర్వాత గ్రామ స్థాయిలో క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వారం ఈ నమోదు వివరాల నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంకర్లే కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దీనితో పాటు బ్యాంకు అధికారులు జగనన్న తోడు, పంట రుణాల మంజూరు, పరిశ్రమలకు ప్రోత్సహించే రుణాల లక్ష్యాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.శ్రీనివాసరావు, నాబార్డ్ డిడి నాగార్జున, డి.ఆర్.డి.ఎ పిడి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సిఈఓ డాక్టర్ అశోక్ కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజు, డిఎల్‌డిఓ నిర్మలా కుమారి, పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'మేము చదవడానికి ఇష్టపడతాం'

### వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే దిశలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు మే 1 నుంచి 40 రోజులకు పైగా ఈ కార్యక్రమం జరుగుతుంది, 'మేము చదవడానికి ఇష్టపడతాం' పేరిట ఈ కార్యక్రమాన్ని ఎపి విద్యాశాఖ అమలు చేస్తోంది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 1 నుంచి జూన్ 10వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించింది. ఉపాధ్యాయులు, అధికారులు భాగస్వాములు కావాలని ఆదేశించింది. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా విభజించి ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి రోజు వారికథలను ఈ గ్రూపుల్లో పోస్ట్ చేయాల్సి వుంటుంది. ఆ కథలు చదివాక విద్యార్థుల అభిప్రాయాలను ఉపాధ్యాయులు సేకరించాల్సి ఉంటుంది. తరగతుల వారిగా గ్రంథాలయం పుస్తకాలను విభజించి, ప్రదర్శించాలని వెల్లడించింది. పుస్తకాలు చదవడం, కథలు రాయడంపై పోటీలను నిర్వహిస్తారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు కథ చదువుతూ రికార్డు చేసి పంపించాలి. 6నుంచి 8తరగతులవారు స్వయంగా కథలు రాసి, పంపించాలి. 9నుంచి 12 తరగతులు, డైట్ విద్యార్థులు రెండుకథలు రాసి ఈ-మెయిల్ చేయాలి.

## ఐసర్‌కు కొత్త డైరెక్టర్ నియామకం



కొత్తగా నియమితులైన ఐసర్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐసర్ విద్యాసంస్థలకు కొత్త డైరెక్టర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రిసర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా ప్రొఫేసర్ సంతాను భట్టాచార్యను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసారు. భట్టాచార్య ఇక్కడ ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు గతంలో ఇక్కడ పని చేసిన ఇప్పటి వరకు ఇక్కడ పని చేసినడైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్.గణేష్ నుంచి బాధ్యతలు చేపట్టారు. భట్టాచార్య బెంగుళూరు, కలకత్తాలో లోనిరెండు పేరు మోసిన ఐఐఎస్‌సి, ఐఏసిఎస్‌లలో పని చేసారు.

**పుణ్యక్షేత్రం విద్యాక్షేత్రం:**

శ్రీకాళహస్తి ఓ వైపు ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో కేంద్ర విద్యాసంస్థలు రాణిస్తున్నాయి. శ్రీకాళహస్తికి సుమారు 15కిలో మీటర్ల దూరంలో ఓ వైపు ఐఐటి, మరో వైపు ఐసర్ విద్యాసంస్థలు ఏర్పడి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేస్తున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రం సమీపంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది, వీటిని అప్పటి మంత్రులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, స్థానిక నాయకుడు మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారథ్యంలో ప్రారంభించారు. ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను ప్రారంభించారు. అయితే భవనాల నిర్మాణాల పరిస్థితి ఆలస్యం కావటంతో ఐఐటిని తిరుపతిమార్గంలోని ఓ కార్పొరేట్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. అలాగే ఐసర్‌ను తిరుపతికి సమీపంలోని మంగళంలో ప్రారంభించారు. అక్కడ తరగతులు నిర్వహిస్తూ భవనాలనిర్మాణాలను చేపట్టారు. అయితే నిర్మాణాలు ఆలస్యం కావటంతో తరగతులను ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఐసర్‌భవనాల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయి. కీలక దశలో భట్టాచార్య బాధ్యతలు చేపట్టారు. రాబోవురోజుల్లో మంగళంలోని విద్యాసంస్థను కూడా ఇక్కడకు తరలింపు చేయాల్సి ఉంది.

**భట్టాచార్య గమనం:**

ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భట్టాచార్య 1958లో జన్మించారు. ఇండియన్‌బయో ఆర్గనిక్ కెమిస్ట్రీను మలకూలర్‌డిజైన్‌లో నిష్ణాతులు. ఆయన 2000 సంవత్సరం ఇండియన్ ఆకాడమి ఆఫ్‌సైన్స్‌లో ఫేలోషిఫ్ తీసుకున్నారు. 2007లో ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమి2012లో ప్రపంచ అకాడమి సైన్స్‌లో పని చేసారు. ఆయన సిఎస్ఐఆర్ నుంచి శాంతి స్వరూప్ భట్‌నాగర్ అవార్డును సైన్స్ అండ్ టెక్నాలజీ (2003), టావాస్ కెమికల్ సైన్సు అవార్డును 2009లో అందుకున్నారు. ఆయన బియస్‌సి హానర్స్‌ను కలకత్తా యూనివర్శిటిలో చేసారు. గ్రాడ్యుయేట్ కెమిస్ట్రి చేసారు. మాస్టర్‌డిగ్రీని రాజబజార్ సైన్స్‌కాలేజ్ యూనివర్శిటి నుంచి తీసుకున్నారు. కాగా 1988లో బయో ఆర్గానిక్ కెమిస్ట్రిలో పిహెచ్‌డి తీసుకున్నారు. ఆయన 1991-96 మధ్య ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్సులో అసిస్టెంట్ ప్రొఫేసర్‌గా, 1996- 2001లో అసోసియేట్ ప్రొఫేసర్‌గా 2001లో ప్రొఫేసర్‌గా పనిచేసారు. 2012- 15 మధ్య జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ అడ్వాన్సుడ్ సైంటిఫిక్ రిసెర్చ్‌ను గౌరవ ప్రొఫేసర్‌గా రాణించారు.

ఆయన 2015-2021 వరకు ఐఏసిఎస్‌లో పని చేసారు. ఆయన సారధ్యంలో ఐసర్ సంస్థ ప్రతిష్టాత్మక పరిశోధనలతో తిరుపతి ఐసర్ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేస్తారని సుమారు 7 సంవత్సరాల పాటు డైరెక్టర్‌గా పని చేసిన ప్రొఫేసర్ గణేష్, ఐసర్ ఆఫీసర్ అన్ స్పెషల్‌డ్యూటి డాక్టర్ సిపి మోహన్ కుమార్‌లు అభిప్రాయపడ్డారు.

## విజయవాడలో మే 12 నుంచి చండీ రుద్ర మహాయజ్ఞం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మే నెలల్లో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తోంది. ఈ యజ్ఞం నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్ధ క్రీడా మైదానంలో జరుగుతుంది. యజ్ఞం ఏర్పాట్లు పర్యవేక్షణకు 13 కమిటీలను నియమించింది. వచ్చే నెల 12 నుంచి 17 వరకు ఈ యజ్ఞం జరుగనున్నది, ఆ మేరకు దేవాదాయశాఖా కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసారు. రిసెప్షన్ కమిటీ, యజ్ఞవాటిక, ఇతర నిర్మాణాలు, ద్రవ్యాల కొనుగోళ్ళు, బోజనాల ఏర్పాట్లుకు కొనుగోళ్ళు, యజ్ఞశాల పర్యవేక్షణ, రుత్వికులు, పరిచారకులు, సహాయకుల డిప్యుటేషన్, రవాణా, భోజన ఏర్పాట్లు. వివిధ పరిపాలన అనుమతులు, ఇతర సిబ్బంది డిప్యుటేషన్. రోజు పూజ సామాగ్రి పంపిణీ, ప్రచార కార్యక్రమాలకు కమిటీలను ఏర్పాటు చేసారు. మహాయజ్ఞానికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లును ఈ కమిటీలు పర్యవేక్షిస్తాయి. వివిధ పీఠాధిపతులను ఆహ్వానించడం, ఏడు నదుల జలాలు, మూడు సముద్రాల జలాలు తీసుకుని రావడం, అయిదు ప్రధాన ఆలయాల తరపున ఒక్కో రోజు, ఒక్కో ఆలయం ద్వారా కల్యాణోత్సవం నిర్వహిస్తారు. అయిదు రోజుల పాటు సంప్రదాయక సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాలను ఈ కమిటీలు సమన్వయం చేస్తాయి. ఈ కమిటీలతో దేవాదాయశాఖా కమీషనర్ సమన్వయం చేసుకుంటూ పరిస్థితులపై ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తారు. ప్రజాసంక్షేమం కోసం విజయవాడలో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహి స్తున్నట్లు దేవాదాయ మంత్రిత వ్యశాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ నిన్న వెల్లడించారు. ప్రజా సంక్షేమం, అభ్యున్నతిని ఆశించి చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తున్న విషయం ఆయన తెలిపారు.

21-4Pg4 :Layout 1 4/21/23 12:35 AM Page 1



వార్త

చాలా మందికి పొగడటం అంటే తెలుసు కానీ, ప్రశంసించడం మాత్రం తెలియదు.

-వెండెల్ ఫిలిప్స్

# ఇంకెన్నాళ్లీ కాకిలెక్కలు?

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్నిఅడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటారు. అదేవిశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవజీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది తమను ఆదుకునేవారు లేరని నిరాశా నిస్పృహలతోతమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతుల జీవనం ఏమాత్రం మెరుగుపడడం లేదు. భారత దేశంలో రైతుల్లో అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు.కానీ ఆ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏమేరకు కురుస్తాయో సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. వాతావరణశాఖ అధికారులను ఇందుకు నిందించి ప్రయోజనం లేదు. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నారని రైతులనే కాదు అందరిని వేధిస్తున్న ప్రశ్న. తాజాగా ప్రస్తుతం రాష్ట్రంలో గత రెండు, మూడు నెలలుగా వదలకుండా కురుస్తున్న వర్షాలు ఎంతటి భారీనష్టాన్ని తెస్తున్నాయో,అందువల్ల రైతులు పడుతున్న కష్టనష్టాలు గూర్చి వర్ణించలేం.చేతికందిన పంట నీటిపాలుకావడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొందరు గుండెపగిలి కన్నుమూస్తున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి పచ్చగా ఉన్న రైతుపై పగబట్టి పిచ్చిబట్టి వ్యవహరిస్తున్నదేమోన పిస్తున్నది. రుతువులతో సంబంధం లేకుండా ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడపడితే అక్కడ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరి నుంచే వర్షాలు ఆరంభమయ్యాయి. వదలకుండా కురుస్తున్న ఈ వర్షాలతో పత్తి, మిర్చి లాంటి మెట్టపంటలకే కాదు వరి పంటకు కూడా భారీగానే దెబ్బతగిలింది. పండ్లతోటలు ముఖ్యంగా మామిడి పంటరైతులకు భారీగానే నష్టం వాటిల్లింది. వర్షాల కంటే వడగండ్ల వానలు రైతులను మరింత కృంగదీస్తున్నాయి. ఈ రుతువనాల గమనం కానీ, వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం ఖచ్చితమైన అంచనాలు అందించలేకపోతున్నది. కేంద్రమంత్రులు కూడా పలుసార్లు సాక్ష్యాత్తు పార్లమెంటులో అంగీకరించారు. మొన్న ఉగాది నాడు పంచాగ కర్తలు, మరికొందరు వేద పండితులు సకాలంలో వర్షాలు కురుస్తాయని వారు యధావిధిగానే చెప్తున్నారు. ప్రభుత్వం, పార్టీలు ఏర్పాటు చేసే పంచాగశ్రవణ కార్యక్రమాల్లో పోటీలు పడి నేతలను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వర్షాలు కురుస్తాయని సెలవివ్వడం ఆనవాయితీగా మారిపోతున్నది. పంచాగాలపై చాలా మందికి విశ్వాసం ఉండకపోవచ్చు. సాంకేతికంగా అభివృద్ధిచెందామని చెప్పుకుంటున్న దశలోవర్షాలు సృష్టించి కురిపించకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అటు,ఇటుగా అంచనాలు వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువు అయింది. 1988 నుంచి మొన్నటి వరకు వాతావరణశాఖ అంచనాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులు అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక గణాంకాల విధానాల్లో జోస్యాలు చెప్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి ఇది. గణితశాస్త్రం ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసే సంఖ్యాత్మక పద్ధతిని 1940నుంచి అమలు చేస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు తారుమారు అవుతాయి. గణాంకాల పద్ధతిలోనే సంఖ్యాత్మక పద్ధతిని అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనావేయడంతో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తూ అమెరికా లాంటి దేశాలు చాలావరకు ఖచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు దూసుకువెళుతుంటే భారత్ కాలంచెల్లిన పరికరాలతో కాలం వెళ్లబుచ్చుతుందనే విమర్శలను తోసిపుచ్చలేం. ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. మన దేశానికి సంబంధించి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల విశ్వాసాన్నిపెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలంచెల్లిన పరికరాలతో తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని,వర్షపాతాలను ఎంతోముందుగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానపరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. పాలకుల మెప్పుకోసం కొందరు పంచాంగ పండితుల చిలుకజోస్యం,మరికొందరు శాస్త్రజ్ఞుల కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ధర్మంకాదు.

# పుడమి ఒడికి దూరమవుతున్న పచ్చని ప్రకృతి

**సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట వలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు కనుగొనాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఇతర గ్రహాల్లో జీవం ఉందో లేదో ఈనాటికీ శాస్త్రీయంగా నిరూపణకాలేదు. ఇప్పటివరకు మనకు తెలిసిన గ్రహాల్లో భూగ్రహమొక్కటే జీవరాశుల మనుగడకు అనుకూలమైన గ్రహం. భూమికున్న ప్రత్యేక లక్షణాలు జీవజాలం వృద్ధి చెందడానికి తోడ్పడిన మాట వాస్తవం. ఇప్పటివరకు ఎన్నో జీవరాశులు భూమిపై అవతరించాయి. అనుకూల పరిస్థితుల నేపథ్యంలో మరికొన్ని అంతరించిపోయాయి. ప్రస్తుతం భూమిపై ఉన్న జీవరాశుల్లో సుమారు 800 కోట్ల మంది మానవులే.వీరి మనుగడ భూవాతావరణంపై, భూమిపైన, భూమిలోపల నిక్షిప్తమైన వనరులమీద ఆధారపడి ఉంది. భూమిపై నివసిస్తున్న మనకు భూమితో గల సన్నిహిత సంబంధాన్ని కాదనలేం. అలాంటి భూమిని, భూమికోసం పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనపై ఉంది. మొక్కలను నాటడం, పర్యావరణాన్ని రక్షించడం హానికరమైన వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదకేతర శక్తి వనరులపై ఆధారపడే పరిస్థితులను అధిగమించి,కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం తక్షణ కర్తవ్యం.ధరిత్రి పరిరక్షణ కోసం ప్రపంచస్థాయిలో అవగాహన కలిగించడం, ప్రపంచ భూ పరిరక్షణ దినోత్సవం ప్రధాన ధ్యేయం. పరిశ్రమల వలన, మోటారు వాహనాల వలన వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని అంతర్జాతీయ సమాజం ఏనాడో గుర్తించింది. పర్యావరణ సమస్యల వలన భూగ్రహానికి ఎదురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 1969వ సంవత్సరంలో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన యునెస్కో సమావేశంలో భూమి ప్రాధాన్యతను గుర్తించి, భూమి కోసం ఒక ప్రత్యేక దినోత్సవం కేటాయించాలని ప్రతిపాదించడం జరిగింది. తర్వాత జరిగిన అనేక చర్చల అనంతరం భూసంరక్షణ కోసం 1970వ సంవత్సరం నుండి ప్రతియేటా ఏప్రిల్ 22వ తేదీన 'ప్రపంచ ధరిత్రీ' దినోత్సవం జరుగుతున్నది. గతంలో జరిగిన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాలకు కొనసాగింపుగా జరుగుతున్న ఈ సంవత్సరంపు వరల్డ్ ఎర్త్‌డే ఇన్వెస్ట్ ఇన్ అవర్ ప్లానెట్ అనే అంశంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అడవులను నరికివేయడం,శిలాజ ఇంధనాల వినియోగం ముఖ్యంగా బొగ్గు వినియోగం పెరగడం, గృహాల్లో వినియోగించే ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం వలన భూతాపం పెరుగుతున్నది. భూగోళంలో వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలన భూగోళం వేడెక్కుతున్నది. కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోకార్బన్లు, మిథేన్ తదితర వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పరిశ్రమల వలన రసాయనాల వ్యర్థాల వలన ప్లాస్టిక్ వినియోగం వలన భూగోళం పెను ముప్పు ఎదుర్కోవడం జరుగుతున్నది. భూతాపం వలన భారతవంటి దేశాలతోపాటు చైనా, బంగ్లాదేశ్ వంటి పలు దేశాలు పలు సమస్యలను ఎదుర్కోబోతున్నాయి. న్యూయార్క్ లండన్ బ్యాంకాక్, ముంబై వంటి అనేక సముద్రతీర నగరాలకు పెను ముప్పు ఏర్పడబోతున్నది. కోట్లాది సంవత్సరాల క్రితం మహా విస్ఫోటనం ఫలితంగా భూమి ఏర్పడిందనే వాదన ప్రచారంలో ఉంది. భూమి ముందు ఏర్పడిందా, ఇతర గ్రహాలు ముందు ఏర్పడ్డాయా అనే సందేహానికి ఈనాటికీ స్పష్టమైన సమాధానం దొరకలేదు. భూమికి సంబంధించిన ఎన్నో ప్రశ్నలను ఛేదించడానికి శాస్త్రవేత్తలు నిరంతరం తపిస్తున్నారు. భూమి ఏర్పడినతర్వాత భూమిపై జీవించడానికి అనేక వనరులు ఏర్పడ్డాయి. దీనితో జీవజాలం ఏర్పడింది. మానవులతోపాటు వివిధ రకాల జీవరాశులు ఉద్భవించి మనుగడ సాగిస్తున్నాయి. ఇతర జీవరాశుల కంటే మానవ జాతి అత్యంత శక్తివంతమైనదిగా రూపాంతరం చెందింది. మానవుని తెలివితేటల నుంచి ఆలోచనా జ్ఞానం నుంచి సైన్స్ ఆవిర్భవించింది. శాస్త్రీయ ఆలోచనల ఫలితంగా ఎన్నో మార్పులు




రేపు ప్రపంచ 'భూ'సంరక్షణ దినోత్సవం

భూగోళంపై సంభవించాయి. కాలక్రమంలో మానవ జాతిలో ఇతర జీవరాశులపై ఆధికృత, ఆధిపత్యం పెరిగింది.మానవుల్లో దూరదృష్టి, విచక్షణ నశించి, స్వార్థం పెరగడం వలన సువిశాలమైన భూగ్రహం ప్రమాదంలో పడింది. ఒకప్పుడు అందమైన ప్రకృతిలో ఆరోగ్యకరమైన పర్యావరణంలో జీవించే పరిస్థితులు నేడు తలకిందులైనాయి.జనాభా విపరీతంగా పెరిగింది. అవసరం లేకపోయినా ఇబ్బడిముబ్బడిగా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. పెరిగిన విలాసవంతమైన జీవన విధానం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నది. నగర జీవనం అస్తవ్యస్తంగా మారింది. అడవులు నశించిపోతున్నాయి. పచ్చదనంతో వికసించిన ప్రకృతి నేడు దీనావస్థను చవిచూస్తున్నది.మానవ జీవన విధానంలో సహజ సిద్ధమైన పద్ధతులు నశించి పోయాయి. విషవాయువుల వలన వాతావరణం కలుషితమైపోయింది. గాలి,నీరు, ఆహారం కలుషితంగా మారింది. మానవ అవసరాల కోసం సృష్టించుకున్న అనేక విధానాలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. పెరిగిన అవసరాలు భూమిపై సహజసిద్ధమైన వాతావరణాన్ని విచ్ఛిన్నం చేశాయి. పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం, వ్యవసాయరంగంలో వినియోగిస్తున్న రసాయనాలు,పెరిగిన అభివృద్ధి మానవమనుగడకు ముప్పుగా మారింది. ప్లాస్టిక్ వినియోగం నిత్య జీవితంలో పెనవేసుకుపోయింది. వందల కోట్ల టన్నుల ప్లాస్టిక్ భూమిలోను, సముద్రాల్లోను పేరుకుపోయింది. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వేలాది సంవత్సరాల కాలం పడుతుంది. ప్లాస్టిక్ తగలబెట్టడం వలన కాలుష్యం మరింత పెరుగుతున్నది. స్వల్పస్థాయిలో జరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వలన పెద్దగా ప్రయోజనం లేదు. ప్లాస్టిక్ తయారీ యూనిట్లను మూసివేయకుండా ప్లాస్టిక్ వాడుతున్న ప్రజలపైన, వ్యాపార సంస్థలపైన కొరడా ఝుళిపించడం వలన ప్రయోజనం లేదు.ప్లాస్టిక్ వినియోగం ఇలాగే కొనసాగితే భూగోళం ప్లాస్టిక్ నిలయంగా మారి, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు వంటివి శిలాజ ఇంధనాలు. కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానంగా ఉండే ఇంధనాల వాడకం వలన పర్యావరణం దెబ్బతింటున్నది. వాహనాల్లో వినియోగించే ఇంధనాలు వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. సహజమైన వనరుల ద్వారా లభ్యమయ్యే ఇంధన వనరులను వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన శక్తి వినియోగం పెరగాలి. బయోఎనర్జీ సూర్యరశ్మి, గాలి వలన లభించే శక్తి వనరులను శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వినియోగించాలి. భూమిపై అనేక జీవరాశులు నివసిస్తున్నాయి.అయితే వాటిలో చాలా జీవరాశులు అంతరించిపోతున్నాయి. పంటపొలాల్లో ఉండే సహజమైన జీవజాతి మనం వినియోగించే పురుగుమందులు, ఇతర రసాయనాల వలన నశించిపోతున్నది. కాలుష్యకారకాల వలన మనతో మమేకమై జీవించే జీవజాతులు అంతర్ధానమై పర్యావరణానికి శాపంగా మారుతున్న పరిస్థితులు ఏర్పడు తున్నాయి. భూ ఉపరితలం వేడెక్కిపోవడం, సముద్రజలాలు కలుషితం కావడం వలన జరుగుతున్న పరిణామాలు భయంకరం గా ఉండబోతున్నాయి. ప్రపంచ జనభా 8 బిలియన్లకు చేరుకుం దని కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి. భారత జనాభా 140 కోట్లకు పెరిగిందనే అంచనాలున్నాయి. జనాభా విస్ఫోటనం ప్రక్క తిపైన, పర్యావరణంపైన పెను ప్రభావం చూపుతున్నది. జనావా సాల కోసం అడవులను నరికివేస్తున్నాం. రవాణా సౌకర్యాల కోసం పచ్చని భూములు హరించుకుపోతున్నాయి. ఆధునిక నాగరికత పేరుతో మానవ ప్రేరిత కాలుష్యాలు పెరిగిపోతున్నాయి. మనం వినియోగించే ప్రతీ వస్తువు కాలుష్యానికి కారణమవుతున్నది. ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతున్నది. కేవలం రీసైక్లింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు పరిష్కారం కాదు.ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, కాలుష్యరహితమైన వస్తువుల వినియోగానికి దోహదం చేయాలి. ప్రజలను సహజసిద్ధమైన జీవనశైలికి సంసిద్ధం చేయాలి. భోగాలు పెరిగితే రోగాలు పెరుగుతాయన్న నానుడి అక్షరసత్యం. మానవ సుఖసౌఖ్యాల కోసం ఏర్పడిన సైన్స్‌పరిశోధనల ద్వారా అనేక ఆవిష్కరణలు వెలువడ్డాయి. విచక్షణతో సైన్స్‌ను వినియోగించుకోవడమే ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు మూలకారణం. సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట పలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ

మానవుని చొరవను, స్వేచ్ఛను హరించడం ద్వారా అతని ప్రవర్తనను, నడవడిని తీర్చిదిద్దలేం.



అబ్రహాం లింకన్

మనపట్ల ఎదుటివారు మంచిగా ప్రవర్తించేదీ లేనిదీ మన వైఖరిపై ఆధారపడి ఉంటుంది.



నెహ్రూ

# హింసకు చరమగీతం ఎప్పుడు?

ఐ.పి.రావు

చరిత్ర పుటల్లో అనేక చీకటి అధ్యాయాలు, కన్నీటి గాథలు, అంధకార సంఘటనలు మనం అందరం ఏదో సమయంలో అధ్యయనం చేసిన వాళ్లమే. ముఖ్యంగా మత మారణహోమాలు క్రూసేడులు, జాత్యహంకారంతో హిట్లర్ చేసిన మారణకాండ, దక్షిణ ఆఫ్రికా, అమెరికా వంటి దేశాల్లో జాతివివక్షత, భారత్‌లో అగ్రకులాల దాడులు, పేదలపై ధనికుల దాడులు, గోద్రా అల్లర్లు, స్వేచ్ఛ కోసం పోరాడితే మరణశిక్షలు, ప్రశ్నిస్తే ప్రాణాలు తీసేయడం, వలసపాలకుల దౌర్జన్యాలు, జలియన్ వాలాబాగ్ ఉదంతం ఇలాఒకటేమిటి అనేక చీకటికోణాలు. అందుకే శ్రీశ్రీ ' ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతి సమస్తం పరపీడన పరాయత్వం' అన్నారు. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం, ఆధిపత్యమే. ఒక వ్యక్తిపై లేక సమూహంపైన కొందరి ఆర్థిక,రాజకీయ, సామాజిక ఆధిపత్యమే అని సూక్ష్మంగా గ్రహించవచ్చు. సాటి మానవులను తోటి వారిగా (అందరూ సమానమే) అనుకోలేనంత కాలం ఈ అమానుష సంఘటనలు జరుగుతూ చీకటి చరిత్రకి పునాదులు వేస్తూనే ఉంటారు. ఇక ఇటీవల కాలంలో మయన్మార్‌లో జుంటా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశమైన 100 మందిపై ఆకాశమార్గాన వారిపై బాంబులు కురిపించి హతం చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటన మనం చూశాం. దక్షిణ సూడాన్‌లో దాడులు, నిత్యం అట్టుడుకుతున్న ఇజ్రాయెల్, పాలస్తీనా గొడవలు, ఆఫ్రికా, అఫ్ఘనిస్థాన్, పాక్ వంటి ప్రదేశాల్లో తరచూ జరుగుతున్న దాడులు.మానవ మారణ కాండకు నిలువెత్తు నిదర్శనంగా మన అందరినీ ప్రశ్నిస్తున్న సంఘటనలు. మానవత్వమా నీవెక్కడ? అనే ప్రశ్న. ఈ పరిణామాలు పూర్తిగా కాలగర్భంలో కలిసిపోవాలంటే ముందుగా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. కుల,మత, జాతి లింగ ప్రాంతీయ భాషా వంటి ఆధారంగా చేసే పాలనకు చరమగీతం పాడాలి. ముఖ్యంగా మనలాంటి దేశంలో రాజకీయాలను మతానికి ముడిపెట్టే ధోరణికి స్వస్తిపలకాలి. లౌకిక విధానాన్నిఅమలు చేయాలి. మతమౌఢ్యంతోనే దాదాపు ఈ ప్రపంచంలో జరుగుతున్న దాడులు అధికంగా నమోదు అవుతున్నాయి. మనదేశంలో కూడా వివిధ మైనారిటీ వర్గాల వారి మీద, అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల మీద జరిగిన దాడులు కోకొల్లలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 72 సంవత్సరాలు అయినా, అందరికీ సమానమైన హక్కులు లభించకపోవడం గమనార్హం. అనేక మంది పాలకులు పార్టీలు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణం చేసినా, పరిపాలనలో మాత్రం కొన్నిఉన్నత వర్గాల ప్రజలకు అనుకూలంగా పాలన అందించడం జరుగుతుంది. ఇది వాస్తవం. ఇకనైనా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. ముఖ్యంగా యువత నేటి పాలకుల విధానాలపై విశ్లేషణ చేయాలి. ముఖ్యంగా ఈ ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో ముందుకు సాగాలి. మధ్యయుగాల సంకుచిత భావాలకు స్వస్తిపలకాలి.శాంతియుతంగా సామ్యవాద భావాలతో కదలాలి. అమెరికా వంటి దేశాల్లో గన్‌కల్చర్ పెరుగుతూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన పెరగాలి. ముఖ్యంగా అమెరికా తన ఆధిపత్య ధోరణులకు స్వస్తిపలకాలి. ప్రపంచం అంతానా గుప్పిట్లో ఉండాలనే తపననుంచి బయటపడాలి. పరోక్షంగాయుద్ధాన్ని ప్రోత్సాహిస్తున్న 'నాటో' తన ఆలోచనలను సమీక్షించుకోవాలి. ఐక్యరాజ్యసమితి పనితీరు మెరుగుపరుచుకోవాలి. వివిధ దేశాల మధ్య సమస్యలను చర్చల ద్వారానే పరిష్కారం అందివ్వాలి. శరణార్థులు, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. ప్రతీ దేశం ప్రజాస్వామ్య పాలన పాటించడం ద్వారానే ఈఅమానుష మానవ మారణకాండకు స్వస్తిచెప్పగలరు. ప్రపంచంలోనే మొట్టమొదటి మానవ హక్కులను ప్రకటించి మాగ్నాకార్ట్ ప్రస్తుతం ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన, వివిధ దేశాల రాజ్యాంగాలు ఆయా దేశాల ప్రజలకు ఇచ్చిన హక్కులు, భద్రత ఈ యావత్ ప్రపంచంలో ఉన్న మానవాళికి అందించిన సమానంగా జీవించే హక్కుకు రక్షణగా ఉంటాయి. అన్నిటికంటే ముఖ్యంగా అందరికీ విద్యఅందించుటకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ కులం,మతం,ప్రాంతం, వర్గం భాష లింగ వంటి సంకుచిత భావాలకు స్వస్తిచెప్పి సర్వేజనా సుఖినోభవంతు అనే భావనతో ఈ ధరణిపై విరాజిల్లుతారు. ●

# ప్రజావాక్కు



## గోప్యత అవసరమా?

ఒక ప్రత్యేక విమానంలో వచ్చిమరీ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇచ్చిన స్వామీజీ వ్యవహారంపై టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి గారి వివరణ మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఈ స్వామీజీ గారినేపథ్యం చూస్తేవారికి లాబీయింగ్ తప్పితే ప్రత్యేక అద్భుత శక్తులేమీ లేనట్లు అర్థమవుతున్నది. అసలు వారిని టిటిడిప్రత్యేక ఆహ్వానితునిగా నియమించడానికి ఎవరు సిఫార్సు చేశారు.ఇప్పుడు వారికి ఆహోదా లేకపోయినావారు తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రముఖులతోపాటు స్వామి వారి దర్శనం కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారు. వారు విజయవాడ ఎందుకు వచ్చారు. ముఖ్యమంత్రి గారిని ఆరు గంటలపాటు ఆశీర్వదించారంటే నమ్మశక్యంగా లేవు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సవివరంగా ఒకప్రకటన చేయాలి. లేకుంటే లాబీయింగ్ కోసమే వచ్చారని ప్రజలు భావిస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది.ముఖ్యమంత్రి ఇప్పటికేవారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు.అయితే పలువురు మంత్రులు, అధికారపార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికారపార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేదిసుస్పష్టం.అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి ఎలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి?వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## అసత్యప్రచారం

ఇటీవలకాలంలో మనదేశంలో ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి. కారణం ఏదైనా మనిషి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది పిరికివాళ్లు చేసేపని. మనం పుట్టినప్పుడు ఏమి తెచ్చుకోలేదు. పోయేటప్పుడు ఏదిరాదు. అటువంటప్పుడు ఉన్నప్పుడు అహంకారపడరాదు. లేనప్పుడు బాధపడరాదు. అన్నవస్త్రాలకు లోటులేకుండా ఉంటే చాలు. ప్రభుత్వాలు కూడా పేదలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నాయి. మరి ఆత్మహత్యలెందుకు?

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## వేడిమి తీవ్రం

ఈయేడు వేసవి తీవ్రత దేశమంతా ఎక్కువగా ఉంది. అత్యధిక వేడిమి నమోదవుతుంది. మహారాష్ట్రలో జరిగిన ఒక భారీ బహిరంగ సభలో 13 మంది మరణించడం, మరో ఎనిమిది మంది ఆసుపత్రిపాలవ్వడం వేసవి తీవ్రతను తెలియబరుస్తోంది. నడివేసవిలో పూర్తిస్థాయి జాగ్రత్తలుతీసుకోకుండా మిట్టమధ్యాహ్నం లక్షలాది మందితో సభనిర్వహించడం అనుచితం అయినప్పటికీ ఈ నివారింపదగ్గ మరణాలు అందరికీ కనువిప్పుకావాలి. ముఖ్యంగా ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకూ ఎండలో తిరగరాదు. వీలైనంత మేరకు నీడపట్టున ఉండాలి. అధికార వర్గాలు, రాజకీయ పార్టీలు ఆ సమయంలో సభలు,ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండాలి. తప్పనిసరిఅయితే మంచినీళ్ల అందుబాటు,నీడ,గాలి వీచే ఏర్పాట్లు, ప్రాథమికచికిత్స అందుబాటులో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

## బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమంపేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తునుముందే ఖాయం చేసుకుంటున్నారు.అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

## పెరుగుతున్న కొవిడ్ కేసులు!


రాష్ట్రంలో కొవిడ్‌కేసులు, మరణాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం కావలసిన జాగ్రత్త చర్యలు చేపట్టినదాఖలాలు మృగ్యం.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లు పనిచేయడం లేదు. మెడికల్ కిట్లు లేని పరిస్థితి. మందులు, సిబ్బంది కొరత చెప్పనవసరంలేదు. 108అంబులెన్స్ వాహనాలు మొరాయిస్తున్నాయి. మహాప్రస్థానం అంబులెన్స్ సేవలు ఎప్పుడో నిలిపివేశారు. కేంద్రం నిధులు ఇచ్చినా కొవిడ్ వైరస్‌తో మరణించిన వారి కుటుంబాలకు ఇంకా పూర్తిస్థాయిలో చెల్లింపు జరగలేదు. వేతనాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు అస్తవ్యస్తం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# పాలనాయంత్రాంగానికి వెన్నెముక పౌర సేవలు

రామ కిష్టయ్య సంగనభట్ల

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశ వ్యాప్తంగా ప్రతియేటా నిర్వహిస్తారు. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికారులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థలో ఈ భారత పౌర సేవలు అతిముఖ్యరంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్దిమంది ప్రజాప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌరసేవల అధికారులు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసనకర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలుపరుస్తుంది. పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్‌ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ.ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింపబడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్‌ఎస్)లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్‌బి తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో ఉన్న భారత పౌరసేవారంగం (ఇండియన్ సివిల్‌సర్వీసెస్) పూర్వ బ్రిటిష్ ఇండియా భారత ప్రజాసేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారి వారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయపౌర సేవల సంస్థ 2016 ఏప్రిల్ 21ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, ప్రశంసించేందుకు పౌర సేవల దినోత్సవాన్ని ప్రతియేడాది నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులై తర్వాత




అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసుకునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్‌గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు.1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకార్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్రం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగసంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు బృందాలకు పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా మంది అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధానమంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి 'ప్రధాన మంత్రి' అవార్డును ఇస్తారు. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌరసేవల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పౌరసేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరిలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, దీన్‌దయాల్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామిగంగే యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతిపదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com






తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో కేక్ కటింగ్ మరియు బాణా సంచా కాల్చి పెద్దఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)

## చంద్రబాబు బర్త్‌డే ఊహించని విధంగా

# విషెష్ చెప్పిన ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఏప్రిల్ 20 నిత్యం విమర్శలు చేస్తూ టిడిపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తుతుంటారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అయితే అనూహ్యాంగా ఆయన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలపడం సర్వతా ఆసక్తి నెలకొంది. టీడీపీ అధ్యక్షులు ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలపడం సర్వత్రా ఆసక్తినెలకొంది. టీడీపీ అధ్యక్షులు ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్యుతో మరెన్నీ ఆనందకరమైన పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నా అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాకు విజయసాయిరెడ్డి దూరంగా ఉంటున్నారనే చెప్పాలి ముఖ్యంగా చంద్రబాబు టీడీపీకి వ్యతిరేకంగా ఆయన ట్వీట్లు చేయడాన్ని దాదాపుగా ఆపేశారు. ఈ తరుణంలో చంద్రబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలపడం అందరినీ ఆకట్టుకుంటోంది.

# విశాఖ రాజధానికి మీరు అనుకూలమా? ప్రతికూలమా?

- టీడీపీ నేతను ప్రశ్నించిన మంత్రి అమర్నాథ్- ముఖ్యమంత్రి ఎక్కడ నుంచైనా పరిపాలన సాగించవచ్చు - దానికి ఏ వ్యవస్థ ఏ రాజకీయ పార్టీ అడ్డు చెప్పలేదు

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

విశాఖ రాజధానికి మీరు అనుకూలమా? ప్రతికూలమా ? తేల్చి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడును ఈ అంశంపై పదేపదే మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సూటిగా ప్రశ్నించారు. గురువారం ఆయన విశాఖ ఎయిర్ పోర్టులో తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తారని స్పష్టం చేశారు. బుధవారం మూలపాడు పోర్టు శంకుస్థాపన సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి విశాఖలోనే కాపురం ఉంటామని చెప్పడాన్ని ప్రతిపక్షాలు రకరకాలుగా వక్రీకరిస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన పొలిటికల్ డైవర్షన్ కోసమని, ప్రజలను మభ్య పెట్టడానికేనని చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను అమర్నాథ్ తిప్పి కొట్టారు. విశాఖ రాజధానికి తెలుగుదేశం పార్టీ అనుకూలమా? ప్రతికూలమా? వ్యతిరేకమా? అంశంపై స్పష్టత ఇచ్చినతర్వాతే దీనిపై మాట్లాడాలని అప్పటివరకు ఈ అంశంపై మాట్లాడొద్దు అని మంత్రి అమర్నాథ్ ప్రతిపక్ష నాయకులను హెచ్చరించారు శ్రీకాకుళం జిల్లాలో అచ్చంనాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇంతటి అభివృద్ధి ఎప్పుడైనా చేశారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో 1500 కోట్ల రూపాయలతో మూడు మెడికల్ కాలేజీలు, ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 3500 కోట్ల రూపాయలతో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడైనా వీటిపై దృష్టి పెట్టిందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. అదేవిధంగా విశాఖ నగరాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి ఎక్కడ ఇనుంచైనా పాలన సాగించవచ్చని దీనికి ఏ వ్యవస్థ ఏ రాజకీయ పార్టీ అడ్డు చెప్పలేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ నుంచి జగన్మోహన్‌రెడ్డి విశాఖ నుంచే పాలన సాగిస్తారని, అధికార యంత్రాంగం కూడా ఇక్కడికి వస్తుందని, ఇందులో చంద్రబాబునాయుడుకి కానీ ఆ పార్టీ నాయకులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి అనుమానం అవసరం లేదని, రాష్ట్రానికి విశాఖే భవిష్యత్తు అని అమర్నాథ్ నొక్కి వక్కాణించారు.



# మళ్లీ పుట్టినరోజుకు చంద్రబాబును సీఎంగా చూస్తాం

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మళ్లీ పుట్టిన రోజుకు చంద్రబాబును సీఎంగా చూస్తాం అని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రక్త దాన శిబిరం ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద విద్యార్థిని దత్తత తీసుకోవాలని పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన నేపధ్యంలో పెదగంట్యాడకు చెందిన ఓ పేద కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నాము అని చెప్పారు ఇంజనీరింగ్ కాలేజీ పాలసీని మార్చి విద్యార్ధులకు మేలు చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. నిరంతరం ప్రజలను కలిసి వారి కష్టసుఖాల్లో భాగంగా అవతూ గ్రీవెన్స్ నిర్వహించేవారు. ఇప్పుడున్న సీఎం ప్రజలతో ఎన్ని గంటలు వున్నాడో చెప్పాలి అని అన్నారు. ఆర్ధిక సంక్షోభంలో వున్న రాష్ట్రాన్ని ఆదుకోగలిగే సత్తా చంద్రబాబు నాయుకుడికే వుంది అని అన్నారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో పాలిచ్చే ఆవుని కాదని తన్నే దున్నను తెచ్చుకున్నాము అని అన్నారు. ప్రభుత్వం రోజులు లెక్క పెట్టుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. నాలుగేళ్లపాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ఏడాదిలో పోర్టు ఎయిర్‌పోర్టు కడతానని కల్లబోల్లి కబుర్లు చెప్పి నమ్మిస్తున్నాడు, అని అన్నారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాల్లో మొదటిస్థానంలో నిలబడిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేని అన్నారు. అస్తవ్యస్థ పాలనను గాడిలో పెట్టడానికి మళ్ళీ చంద్రబాబే ముఖ్యమంత్రి కబోతున్నారు తాను కూడా ఒక విద్యార్ధిని దత్తత తీసుకుంటాను విశాఖలో పార్లమెంట్ ఇంచార్జ్ ఎం శ్రీభరత్ మాట్లాడుతూ మళ్లీ ఏడాది నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోవాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు చంద్రబాబు పాలననే కోరుకుంటున్నారు. అని మిగతా7లో

## 21వ శతాబ్దంలో పేరుమోగిపోతున్న కొత్త తరం

## భారత మెట్రోపాలిటన్ నగరాలు, హైదరాబాద్, బెంగళూరు

ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఐక్యరాజ్య సమితి తాజా అంచనాల ప్రకారం కర్ణాటక రాజధాని బెంగళూరు అత్యధిక జనాభా ఉన్న మొదటి నాలుగు నగరాల్లో స్థానం సంపాదించింది. తెలుగు రాష్ట్రం తెలంగాణ రాజధాని హైదరాబాద్ భారతదేశంలో జనాభా రీత్యా ఆరో అతిపెద్ద నగరంగా అవతరించింది. అలాగే ప్రపంచ సంపను ్నల జాబితాలు రూపొందించే హెన్లీ అండ్ పార్టనర్స్ సంస్థ అధ్యయనం ప్రకారం బెంగళూరు, హైదరాబాద్‌లో ఆపర కుబేరుల సంఖ్య వేగంగా పెరుగుతోంది 30ఏళ్ల క్రితం, అంతకు ముందు దేశంలో మహానగరాలు అంటే ఢిల్లీ బొంబాయి, కలకత్తా, మద్రాసు పేర్లే చెప్పావారు బ్రిటీష్ వారి పాలనాకాలంలో వీటిలోని మూడు నగరాలు వాటి పేరుతో ఉన్న 3 ప్రెసిడెన్సీలకు (కలకత్తా, మద్రాసు, బొంబాయి) రాజధానులు 1911లో బ్రిటీష్ పాలకులు దేశ రాజధానిని కలకత్తా నుంచి ఢిల్లీకి తరలించాలని నిర్ణయించాక నాలుగో అతిపెద్ద నగరంగా హాస్తిన అవతరణకు పునాది పడింది. ఇవి పాలనా రాజధానులు గానే గాక, పారిశ్రామిక కేంద్రాలుగా శతాబ్ధల పాటు సేవలందించాయి. ఐరోపా దేశాల పారిశ్రామిక విప్లవం కూడా కలకత్తా మద్రాసు, బొంబాయి నగరాల అభివృద్ధికి కారణమైంది. పారిశ్రామిక విప్లవం, ఆంగ్లేయుల పాలన చెన్నై మిగతా7లో

# జ్ఞానాపురంలో రౌడీలు

- పోలీసులతో నిండిన జ్ఞానాపురం ... ఆందోళనలో స్థానికులు
- కేసుల నుంచి తప్పించేందుకు పెద్దల ప్రయత్నం ?

ఇనుప రాడ్స్‌తో ముగ్గురిపై దాడి ... ఒకరి పరిస్థితి విషమం

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

జ్ఞానాపురం రౌడీ రాజ్యంగా మారింది. రక్తాలు వచ్చేలా కొట్టుకుంటూ జ్ఞానాపురం ప్రతిష్టకు భంగం వాటిల్లే పరిస్తితి ఏర్పడుతోంది. ఎంతో ప్రశాంతంగా, రాజకీయ విభేదాలు లేని గ్రామంగా ఉండాల్సిన జ్ఞానాపురం రౌడీల రాజ్యంగా మారింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు జ్ఞానాపురం పేరు విశాఖలో వినిపిస్తునే ఉంది. ఇదిలా ఉండగా తాజాగా గురువారం ఉదయం ముగ్గురు బ్రదర్స్ మరో ముగ్గురుని బైక్‌ల స్టెమ్‌లతో రక్తం కారినట్టు కొట్టడంతో జ్ఞానాపురం భీభత్సమైంది. క్షణాల్లో పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో బారీ ప్రమాదాన్ని నివారించగలిగారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జ్ఞానాపురం ప్రధాన రహదారిలో ఆశవానిపాలెంకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు టైర్లు మరమ్మత్తులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరు స్థానిక రాజకీయాల్లో చొరవ తీసుకుంటూ కొందరిని తమ ఆధీనంలో ఉంచుకున్నట్టు తెలుస్తుంది. జ్ఞానాపురం స్థానికతకు చెందిన మరో ముగ్గురు గురువారం టైర్లు రిపేరు చేసుకునే షాపు వద్దకు వెళ్ళినట్టు స్థానికులు చెబుతున్నారు. అంతవరకు మామూలుగా ఉన్న వీరంతా మాట, మాట పెరగడంతో టైర్ బ్రదర్స్ ఒక్కసారిగా స్థానికులైన రాజు, శంకర్, రాజేష్‌లపై మూకుమ్మడిగా దాడి చేసినట్టు తెలుస్తుంది. ఒక్కసారిగా జరిగిన హటాత్ పరిణామంతో ముగ్గురు సొమ్మసిల్లి పడిపోయినట్టు చెబుతున్నారు. ఇనుప రాడ్స్‌తో తలపై ఇష్టారాజ్యంగా కొట్టడంతో బాధితులు తమను తాము రక్షించుకునే పరిస్థితి లేకుండా పోయినట్టు స్థానికులు చెబుతున్నారు. అప్పటికే సంఘటన స్థలం వద్దకు జనాలు భారీగా మోహరించడంతో బాధితులు తప్పించుకున్నట్టు తెలుస్తుంది. స్థానికులు, పోలీసులు బాధితులను కెజిహెచ్ ఆసుపత్రికి తరలించించారు. రాజు అనే బాధితుని పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. సినిమా స్టైల్లో జరిగిన ఈ ఫైట్‌తో స్థానికంగా అలజడి లేచింది. బాధితులతో పాటు కొట్టిన వారు కూడా కెజిహెచ్‌లో చేరి వారికి కూడా ఎంఎల్‌సి చేయాలని పట్టుబట్టినట్టు తెలుస్తుంది. దీనికి కొంతమంది రాజకీయ ప్రముఖులు అండదండలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో బుర్రలు బద్దలు కొట్టిన వారు కూడా ఆసుపత్రిలో చేరి మమ్ములను కూడా వారు కొట్టారన్న సీన్ క్రియోట్ చేసేందుకు ముందస్తుగా వీరు కూడా ఆసుపత్రికి వెళ్లినట్టు సమాచారం. బాధితులపై తిరుగుబాటు చేసిన ముగ్గురు అన్నదమ్ములు గంజాయి సేవించి ఉన్నట్టు స్థానికంగా చెబుతున్నారు. జ్ఞానాపురంలో గంజాయి భారీ స్థాయిలో విక్రయాలు సాగుతున్నాయన్న దానికి ఈ వివాదమే పెద్ద ఉదాహారణగా నిలుస్తుంది. ప్రతి వీదిలో గంజాయి దర్జాగా విక్రయాలు సాగుతుండగా, సెబాస్టియన్ కాలనీ, జెఎన్‌ఎన్‌యుఆర్ం కాలనీ, బాబు కాలనీలు గంజాయికి అడ్డాగా మారిందన్న వార్తలు తాజాగా బయటకు వస్తున్నాయి. గంజాయి సేవిస్తున్న అనేకమంది యువకులు వారు చేస్తున్న క్రిమినల్ పనులపై ఎలాంటి భీతి లేకుండా చేసేస్తున్నారని మిగతా7లో

# నీటిఎద్దడి తీర్చుటకు శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

భీమిలి నియోజక వర్గం భీమిలి మండలం తాటితూరులో గురువారం జగనన్న జల జీవన్ అంచనా విలువ 90 లక్షల రూపాయల నిధులతో తాటితూరు పంచాయితీలో గల బిసి కాలనీవాసులకు వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని వారి నీటిఎద్దడి తీర్చుటకై ఇంటింటికి కొళాయిలు నిర్మాణానికి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భీమిలి మండలం వైసీపీ పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# పేదలకోసం జగన్-పెత్తందార్ల కోసం టిడిపి

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

పేదప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రమిస్తుంటే, పెత్తందార్ల బాగుకోసం తెదేపా పరితపిస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం ఆయన పలు అంశాలను వెల్లడించారు. ప్రజలే తన ధైర్యం, నమ్మకం, ఆత్మవిశ్వాసం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గర్వంగాచెప్పకుంటారని, అదే ధైర్యంతో ఆయన మిగతా7లో



## 23న అప్పన్న నిజరూప దర్శనం

- వేలాదిమంది భక్తులు నిజరూప దర్శనం కొరకు ఎదురుచూపులు

సింహాచలం, ప్రభాతవార్త

వైశాఖ శుక్ల పక్ష తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహాలక్ష్మీ నృసింహాస్వామి వారి నిజరూప దర్శనం సింహగిరిపై అంగరంగ వైభవంగా జరగనుంది. సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. సింహగిరిపై శనివారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో వైదిక కార్యక్రమాలను అర్చకులు మిగతా7లో



## వైద్యపరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు



7లో

## ప్రపంచ జ్ఞానాన్ని యువతకు అందించాలనే డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నాం

- గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





7లో

## మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా 81వ డివిజన్ మిగతా7లో





## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

గాజువాక, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు 63వ వార్డు క్రాంతినగర్‌లో విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కటింగ్ చేసి అనంతరం వృద్ధులకు, మహిళలకు పండ్లు, మిఠాయిలు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట రత్నం మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన రాబోతుందని ప్రజలంతా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ఆశపడుతున్నారని ఆయన పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండబోతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరుబాబు, రాజు, ఎస్. జ్యోతి, అన్నపూర్ణ, వరలక్ష్మీ, సుజాత, మణి, లక్ష్మీ, లక్కీ, కుమారి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేదానికి ప్రజలు సహకరించాలి



గాజువాక, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్లాస్టిక్ నిషేదానికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం పిలుపునిచ్చారు. జీవీఎంసీ 67వ వార్డు జోగవానిపాలెం సచివాలయం పరిధిలో గురువారం ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో రంగుల డబ్బాలను పెట్టి అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే యూజర్ చార్జీలు కూడా వసూల్ చేయడం జరిగిందని జెడ్సీ అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

గాజువాక, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



జీవీఎంసీ 73వ వార్డులో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వార్డు క్లస్టర్ ఇంచార్జి బలగ బాలునాయుడు, వార్డు కమి టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రాబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు వార్డు పరిధిలోని వంటిల్లు కూడలిలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ హాజరయి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి చంద్రాబాబు అని ఆయనను మించిన విజనరీ నాయకుడు దేశంలోనే మరొకరు లేరని కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బలగ బాలునాయుడు మాట్లాడుతూ వయసు కేవలం అయిన శరీరానికి మాత్రమేనని యువతరానికి మించి సరికొత్త ఆలోచనలు చంద్రబాబుకి సొంతమని 2024లో సైకో పాలన అంతమై చంద్రన్న సారథ్యంలో రామరాజ్యం రాబోతుందని తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు, మజ్జిగ పం పిణీ చేశారు. కార్యక్రమంలో గొలగాని రమణ, చెరుకూరి నాగేశ్వరరావు, ఉగ్రం, చిన్నదేవుడు, పం చ దార్ల పెం టారావు, సింగూరు అనంత్, నమ్మి సింహాద్రి, ముత్యాలమ్మ, లక్ష్మీనారాయణ, కొలగాని శ్రీని వాస్, వియ్యపు నరేష్, పంపన శ్రీను, కురాందాస్ కృష్ణ, పోలాకి మహేష్, మహిళ నాయకులు దేవి, వర లక్ష్మీ, జ్యోతి, రాంబాయి, రాణి, ప్రమీల, అధిక సంఖ్యలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రపంచ ధరిత్రి దినోత్సవ నిర్వహణపై సదస్సు



కోటవురట్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ప్రపంచ ధరిత్రి దినోత్సవ నిర్వహణపై సీపా సంస్థ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. వాతా వరణ మార్పులు, భూపరిరక్షణ అలాగే సంక్షో భంపై అవగాహన నివారణాచర్యలు తదితం అంశాలను ఈ సదస్సులో చర్చించారు. గ్రీన్ అంబాసిడర్ నెట్‌వర్కు ఆధ్వర్యంలో జరిగిఈ సదస్సులో భూసంరక్షణకొరకు అంతా భాద్యత వహించి అవగాహన కల్పిస్తూ సీపాకార్యాలయం నుండి శాంతిర్యాలీగా మండల కేంద్రం వరకూ నిర్వహించారు. అనంతరం స్థానికకోటఉరట్ల సచివాలయం ఆవరణలో పండ్లమొక్కలను నాటారు. గ్రామసర్పంచ్ అనిల్‌కుమాం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యతగా అన్నారు. సేవాసంస్థ డైరెక్టర్ శశిప్రభమాట్లా డుతూ సీపా సంస్థ ద్వారా నిరుపేదలకు బడుగు, బలహీన వర్గాలకు వైద్యంవ్యవసాయం, మహిళా అభివృద్ధి కార్యక్రమాలు, బాలలహక్కులు పరిరక్షణ, వ్యవసాయంపెకార్యక్రమాలు నిర్వహి స్తుందని తెలియచేసారు. ఈ సందర్భంగా బాలలకు వివిధపోటీలునిర్వహించి బహుమతులను ముఖ్యఅ తిది చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారి సుబ్రహ్మ ణ్యం ఎస్‌బిసిసి విశాఖపట్నం కోఆర్డినేటర్ ప్రసాద్, ఎన్‌ఆర్ఇజిఎస్, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్, రూ రల్‌డ వలప్‌మెంట్ డాక్టర్ అన్నపూర్ణ సత్‌పతి విజయనగరం, విశాఖపట్నం మైలపల్లిత్రిమూర్తులు జైభా రత్‌రా ష్ట్రప్రధానకార్యదర్శి గుడాలరమణ, సీపా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ తాత ఇక లేరు....

### విద్యార్థులకు ఆల్ ఇన్ వన్..

నక్కపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త)





తెల్లటి బట్టలు.. చేతిలో కాగితాలు.. నిరంతరం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయడం.. ఇదీ జి.జగన్నాధపురం కరణం చినకృష్ణమూర్తి దినచర్య. ప్రజాసేవే పరమావధిగా మెలిగే చినకృష్ణమూర్తి స్థానికుల మదిలో చిరస్మరణీయుడు. ఈనెల 17న కృష్ణమూర్తి స్వర్గస్థులయిన విషయం విదితమే. ఎనిమిది పదుల వయస్సులో కూడకృష్ణమూర్తి గ్రామాల్లో పలు సమస్యలను ఆయనే స్వయంగా వినతిపత్రాలు రాసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులకుసమర్పించేవారు. కృష్ణమూర్తిని పలకరిస్తే తమ గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల్లోనే ఏదో ఒక సమస్యను చెప్పేవారు. ఈ సమస్యలపై పత్రికల్లో రాయమనేవారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అధికారుల వెంటపడేవారు. కృష్ణమూర్తి సేవలకు మెచ్చిన దేశంలోనప్రముఖ బిగ్‌హెల్ప్ సంస్థ డైరెక్టరు పదవిని కట్టబెట్టింది. ఈ సంస్థ ద్వారా పేదలకు పలు సంక్షేమ పథకాల అమలుకు తనవంతుకృషి చేశారు. బిగ్‌హెల్ప్ సంస్థ ద్వారా కృష్ణమూర్తి చేసిన సేవలు విద్యార్థుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. పదేళ్లక్రితం వరకు 10వ తరగతి విద్యార్థులకు అన్నిసబ్జెక్టులకు ఆల్‌ఇన్ వన్ అనే గైడ్ ఉండేది. ఈ పుస్తకం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేది. స్థానిక విద్యార్థులకుబిగ్‌హెల్ప్ సంస్థ ద్వారా ఈ పుస్తకాలను విరివిగా పంచేవారు. విద్యార్థులకు కృష్ణమూర్తి సేవల కారణంగా జగన్నాధపురంలో ఎక్కువమంపోలీసుశాఖలో ఉద్యోగాలు కూడా పొందారు. పాఠశాలల్లో సమస్యలు, ఉపాధ్యాయులకొరతపై ఎప్పటికప్పుడు అధికారులకు ఫిర్యాదులచేస్తుండేవారు. విద్య, వైద్యానికి సంబంధించి చిన్న చిన్న సమస్యలను కూడా తీవ్రంగా పరిగణించి పరిష్కారమయ్యేవరకు వినతిపత్రాలసమర్పిస్తూ ఉండేవారు.

### అన్నదాతల కోసం...

రైతులకోసం కృష్ణమూర్తి నిరంతరం పోరాడేవారు. ముఖ్యంగా చీడిక రిజర్వాయర్ నుంచి పొలాలకు నీరందే వరకు కృష్ణమూర్తి ఎంతో కృషిచేశారని రైతులు చెబుతుంటారు. మూడు దశాబ్దాల క్రితమే చీడిక రిజర్వాయర్ నిర్మాణం జరిగి రిజర్వాయరు నుంచిపొలాలకు నీరందేది కాదు. దీంతో స్థానిక రైతులతో కలిసి రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేయవలసినదిగా ఎంఎల్ఏ, ఎంపీలను,అభ్యర్థించేవారు. ముప్పై ఏళ్లపాటు జి.జగన్నాథపురం సర్పంచ్‌గా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కీలకపాత్ర పోషించిన కృష్ణమూర్తి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీలో ఉన్నారు. ఏపార్టీలో ఉన్నప్పటికీ బేషజాలకు పోకుండా ప్రతిపక్ష పార్టీనేతలను కూడా కలిసి సమస్యలను వివరించేవారు. వైఎస్ఆర్‌సీపీలో స్థానికంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టరు వీసం రామకృష్ణతో సఖ్యతగా ఉంటూ మెరక గ్రామాల్లో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేవారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీల పాత్ర పోషించేటపుడు మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, ఇతర ప్రతినిధులతో మంచి సంబంధాలు కలిగిఉండేవారు. ప్రస్తుతం చీడిక రిజర్వాయరు ఆయకట్టు రైతుల కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కృష్ణమూర్తి ఆయా గ్రామాలకు వచ్చిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు రిజర్వాయర్ పరిస్థితిని చూపించేవారు. రైతులకు రిజర్వాయర్ ఉపయోగపడేలా చేయమని అధికారులను అభ్యర్థించేవారు. రిజర్వాయరు నిర్మాణం పూర్తయి పంటభూములకు సాగు నీరు అందుతోంది. రిజర్వాయరు నిర్మాణం పూర్తయిన తర్వాత ఆక్రమణలపై కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తం చేసేవారు. కృష్ణమూర్తి అన్నదాతలు, విద్యార్థుల మదిలో చిరస్మరణీయుడిగా నిలిచారు.

## నేడు పరవాడలో ఇండోర్ స్టేడియం ప్రారంభం

పరవాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



సుమారు 2కోట్ల రూపాయాలతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీ నువాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతు పరవాడ శివారు జెయన్‌యన్‌యుఆర్‌యం కాలనీ సమీపంలో 2కోట్ల రూపాయాలుతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మేన్ సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌లు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారని తెలిపారు. ఇకపై పరవాడ మండలంలో క్రీడా పోటీలకు ఈ ఇండోర్ స్టేడియం అందుబాలోకి రానుందని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో జెమ్-23 కోసం పరీక్ష

పరవాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార



బాలికా సాధికారిత మిషన్ 2023 కోసం సింహాద్రి ఎన్టీపిసి అధికారులు విద్యార్థునులకు పరిక్ష నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఎన్టీపిసి సింహాద్రి ఆద్వర్యంలో సమపంలో గల పాఠశాల్లో చదువుతున్న విద్యార్థునుల్లో ప్రతిభ కలిగిన వారికి వేసవి శెలవుల్లో ప్రత్యేక శిక్షణ నివ్వనున్నారు. 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళుతున్న విద్యార్థునులకు పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన విద్యార్థునులకు ఎన్టీపిసి దీపాంజలినగర్‌లో ఉన్న బాలభారతి పబ్లిక్ స్కూల్ వారి సహాయసహకారాలతో అనేక విషయాలపై సమగ్ర శిక్షణ నివ్వనున్నారు. ఈమేరకు ఎన్టీపిసి మానవవనరుల అధికారులు విద్యార్థునుల ఎంపిక కార్యక్రమం ప్రారంభించినట్లు పిఆర్ఓ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## పేటలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

పాయకరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



పాయకరావుపేటలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు మండల పార్టీఅధ్యక్షులు పెది ఒడ్డిచిట్టి బాబఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. టిడిపి కార్యాలయంలో జరిగిన ఈవేడుకలల కేక్‌కట్‌చేసి అభిమానులతో పాటుగా అందరికీ పంచారు. పట్టణ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రవద్ద రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులపెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి పెదిరెడ్డిపండు, కంకిపాటివెంకటేశ్వరరావు, బొందుకాశీవిశ్వనాధంపెన్నింటిసూరిబాబు, లెక్కలగోవిందు, జూరెడ్డిప్రసాద్, గణపర్తి రాజబాబు, చంచలపుపద్దుగారా కృష్ణప్రసాద్, సురేష్‌రెడ్డి, గోవిందరెడ్డి, కట్టాశ్రీను, ఎంపీటీసి మల్లపురెడ్డిరమాకుమారి,ఎంపీటీసి కశింకోటసత్తిబాబు, వేముల పూడిఅప్పారావు, గుల్లానాగరాజు, చిరుకూరి పేరాజు, గిరిధర్‌ముసిలి, కూర్మదాసు, శివ, బంగారి లక్ష్మణ్, బోడపాటిశ్రీను, ఈగల సూర్యనారాయణ,మంజులూరి దుర్గాప్రసాద్, గంపలరాజు హారీష్, దువ్విశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాల్తేరు సచివాలయం-2లో మా నమ్మకం నువ్వే జగనన్న

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్తేరు సచివాలయం-2లో పేటనియోజకవర్గం సోషల్‌మీడియకన్వీనర్ కొంకిపూడిరామకృష్ణ, సచివాలయం మండలకన్వీనర్ బొలిశెట్ల శ్రీనివాసరావు ఎమ్మెల్యేకాకాడకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నే మాభవిష్యత్,, మాన మ్మకంనువ్వేజగన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపీటీసి ఇసరపుసత్యనారాయణ,గోసలసత్యరామకృష్ణ, అనిశెట్టివెంకటసూరి, కొంకిపూడిశివ, వార్డుమెంబర్ పిట్లశ్రీరాములు,సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం ప్రజల అవసరాలు తీర్చేప్రయత్నం - నా అదృష్టం

మాకవరపాలెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



శెట్టిపాలెం గ్రామంలో ప్రజలకు విద్య, వైద్యానికి సహకారానికి తనవంతు కృషి నిరంతరం ఉంటుందని టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని శెట్టిపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ల నిర్వహణకు తనవంతు సహకారంగా 1 లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా తనవంతు భాధ్యతగా విద్య, వైద్య పరంగా స్థానిక ప్రజలకు సహకారం అందించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా గతంలో శెట్టిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యాకమిటీ ఎన్నికల్లో చైర్మన్‌గా గొర్లి సత్తిబాబును ఎన్నికున్నందుకు గాను సర్పంచ్‌గా తాను పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలలో విద్యావాలంటీరుకు ఒక ఏడాది గౌరవవేతనంగా ఈ నగదు ఖర్చు చేయుటకు పాఠశాల అభివృద్ధి కమిటీ నిర్ణయించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఇంతరకూ ధశలు వారిగా రూ 80,000 ఇవ్వడం జరిగిందని మిగిలిన రూ,20వేలు ఈ రోజు పాఠశాల అభివృద్ధి కమిటి అందజేసినట్లు నాయుడు తెలిపారు. ఇది కాకుండా శెట్టిపాలెంలో ఎరైనా అస్వస్తకు గురైనా ఎటువంటి ప్రమాదం లేదా ఆరోగ్యక్షీణించిన అటువంటి వారు ఆసుపత్రికి శరవేగంగా చేర్పించేందుకు అంబులెన్స్‌ను గ్రామంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్‌గా శెట్టిపాలెం ప్రజల అవసరాలు తీర్చేందు తన అవకాశం ఉన్నంత వరకూ కృషి చేస్తున న్నట్టు సర్పంచ్ నాయుడు తెలిపారు. గ్రామ ప్రజలకు తనకు ఉన్న అవకాస ం మేరకు వివిద అంశాల్లో సేవలు అందించడం తన అదృష్ట ంగా భావిస్తున్నట్లు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గొర్లి సత్తిబాబు శెట్టిపాలెం మాజీ ఉపసర్పంచ్ కామిరెడ్డి అప్పారావు గ్రామ పెద్దలు కుంచా ఈశ్వరరావు కామిరెడ్డి అచి య్యనాయుడు శెట్టిపాలెం పోలీస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింహాచలంలో పర్యటించిన జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ


### బిఆర్‌టిఎస్ పనులు వేగవంతం చేయాలని కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి

సింహాచలం, ప్రభాతవార్త



జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ 98వ వార్డులో తొలిపావంచా సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు పలు ప్రాంతాల్లో పర్యటించారు. కనీస సౌకర్యాలపై జివిఎంసి కమిషనర్‌కు 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం బిఆర్‌టిఎస్ పనులు సింహగిరి గ్రామ గిరిజనలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేరట్ పి.వి.నరసింహం సింహచలంలో ప్రజలు ఎదుర్కోంటున్న బిఆర్‌టిసి రోడ్డులు విస్తరణ పనులు తొందరగా పూర్తి చేయాలని జాప్యం చేస్తున్న కొలది జనంలో వ్యతిరేకత పెరుగుతోందని కమిషనర్‌కు వివరించారు. కొండ పైఉన్న గిరిజన గ్రామ ప్రజలు జివిఎంసికి అన్నివిధాల పనులు చేల్లిస్తూ ఉన్నప్పటికి వారికి కనీసం సౌకర్యం కల్పనలో నిర్లక్ష్యం జరుగుతుందని, 15వ ఆర్ధికరంగం నిధులులో వీళ్ల ఎస్.టి. నిధులు నుంచి కాలువలు, విద్యుత్ దీపాలు రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత ఉందని కమిషనర్‌కు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించి కమిషనర్‌కు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సాయికాంత్‌వర్మ కార్పొరేటర్ చెప్పిన రెండు అంశాల పట్ల నివేదిక తెప్పించుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపడతానన్నారు. చందనోత్సవం సందర్భంగా కొండ దిగువన పారిశుద్ధ్యం ఏర్పాట్లను కార్పొరేటర్‌తో పరశీలించారు. మల్లయ్యనాయుడు ఇతర అధికారలు వీరి వెంట ఉన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు




పెందుర్తి ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 73వ పుట్టినరోజు వేడుకలు పెందుర్తి, సింహచలం ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం చేతుల మీదుగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెందుర్తి ప్రాంతాంలో స్వర్గీయ నందమూరి తారక రామరావు విగ్రహన్నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ఆపీసులో కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు టిడిపి అధ్యక్షుడు పంచదర్లా శ్రీనివాసు, సిరిపురపు సురేష్ బంటుబిల్లి రవి, లండ రాంబాబు తదితరలు పాల్గోన్నారు.

## మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలు

### సచివాలయ సిబ్బంది చొరవపై గిరిజనుల హర్షం



కొయ్యూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలంలోని అంతాడ పంచాయితీ ఎద్దుమామిడి, టెంకలపనుకుల, పారికెల తదితర మారుమూల గ్రామాల్లో మూడు రోజుల పాటు మకాంవేసిన సచివాలయసిబ్బంది గిరిజనులకు డిజిటల్‌సేవలను అందించారు. అంతాడ పంచాయితీ సర్పంచ్ సుర్లచంద్రరావు నేతృత్వంలో జరిగిన ఈ క్యాంపులో డిజిటల్ అసిస్టెంటు కురుజుప్రసాద్, సిబ్బంది కె.నాగమణి, పి.కన్నబాబు, కె.వీర్రాజు పాల్గొని గిరిజనులకు ఆధార్‌సేవలతో పాటు రైస్‌కార్డ్సు, జాబ్‌కార్డ్సు తదితర సచివాలయంలోని సేవలన్నింటినీ అందించారు. తమమారుమూల గ్రామాల్లో మకాంవేసిమరీ క్యాంపు నిర్వహించి తమకు సేవలందించిన సచివాలయసిబ్బందితీరుపై ఈ మారుమూల గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశ్నార్థకమైన అభివృద్ధికి 'బాబు' నిజమైన జవాబు

### టిడిపి అధినేత 73వ జన్మదిన వేడుకల్లో ఎంవివి, నేతలు

కొయ్యూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



అందరికీ సంక్షేమం అందక, అభివృద్ధిలేక భవిష్యత్‌ప్రశ్నార్థకంగా మారిన రాష్ట్రానికి టిడిపిఅధినేత చంద్రబాబు నిజమైన జవాబు అంటూ టిడిపిఎస్టీసెల్‌నేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, మండలటిడిపిఅధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, తదితరనేతలు అభివర్ణించారు. చంద్రబాబు 73వ జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలో టిడిపినేతలు పోటీపోటీగా నిర్వహించారు. జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, మేడిబోయినచక్రరావు, ఖాన్,నేమానిసత్యనారాయణ నేతృత్వంలో జరిగిన వేడుకల్లో మహిళలకు చీరలుపంపిణీచేసారు. మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, బి.శివరామరాజు, కురుజుశ్రీనుబాబు, వై.వరహాలబాబు, బంటులక్ష్మణ్, వై.వరహాలబాబు, పోటుకూరిసన్యాసిరావు తదితరుల నేతృత్వంలో జరిగిన వేడుకల్లో చంద్రబాబు బర్త్‌డేకేక్‌కట్‌చేసి, అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం అప్పులభారంతో అధోగతిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల ఏకైకనాయకుడు చంద్రబాబుఅని ప్రజలు గుర్తించారని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరలా సిఎంకావడం ఖాయమన్నారు. కాగా చంద్రబాబు ఇలాంటి జన్మదినాలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు

## 'చిన్న'వయస్సు.. చాలా'పెద్ద' మనస్సు

### చిరుప్రాయమైనా మోయకతప్పదు కుటుంబభారం

### తీర్థాలలో చూపరులను ఆకట్టుకున్న ఓ బాలుడి వేషధారణ

కొయ్యూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



ఇరవయ్యేళ్లు వయస్సువచ్చినా ఇంకా జులాయిగా తిరుగుతూ, కుటుంబయ జమానులకు పెను భారంగా మారుతున్న ఎంతోమంది యువత ఉన్న ఈరోజుల్లో నిండా ఐదేళ్లవయస్సుకూడా నిండని ఓ బాలుడు కుటుంబభారాన్ని తనవంతుమోసేందుకు చేస్తున్న ప్రయత్నం చూపరులను ఆకర్షిస్తూనే మరోవైపు ఆలోచనకు గురిచేస్తోంది. చూపరులకు పైకి వినోదంగా కనిపించినా, లోలోపల ఎంతో ఆలోచనకు గురిచేస్తున్న దృశ్యం చింతపల్లి ముత్యాలమ్మతీర్థాలలో కనిపించింది. వేలసంఖ్యలో జనరద్దీగల ఈ తీర్థాలలో ఓ బాలుడు వింతవేషధారణ ప్రత్యేకంగా ఆకర్షించింది. ఆడుతూ, పాడుతూ తిరగాల్సిన ఓ బాలుడు, అందుకు భిన్నంగా ఎంతోకంత సంపాదించి తనవంతుగా కుటుంబాన్ని ఆదుకోవాలని చేస్తున్న ప్రయత్నం జులాయిగా తిరిగే యువతకు కనువిప్పుగా కనిపించింది. దీనితో పలువురు దాతలు ప్రత్యేకంగా ఆ కుర్రాడ్ని అభినందిస్తూ తోచిన ఆర్థికసాయంచేయడం కనిపించింది.

## జైలు నుంచి ఎట్టకేలకు జనారణ్యంలోనికి మావోయిస్టునేత చండాభూషణం.. కొయ్యూరుతోనే అనుబంధం

కొయ్యూరు, ఏప్రిల్20, ప్రభాతవార్త



ఏళ్లతరబడి జైలుజీవితం గడిపిన మావోయిస్టు అగ్రనేత చండాభూషణం ఎట్టకేలకు గురువారం విశాఖపట్నం సెంట్రల్‌జైలునుండి విడుదలవడం మండలంలో ప్రత్యేకచర్చనీయాంశంగా మారిం ది. దీనికి కారణం చండాభూషణం జీవితంలో ముఖ్యసంఘటనలన్నీ కొయ్యూరుమండలంతో ముడిపడిఉండటమే. హుకుంపేటమండలం, ములియాపుట్టు గ్రామానికిచెందిన చండా భూషణం కొయ్యూరు గురుకులపాఠశాల తొలిబ్యాచ్ విద్యార్థిగా జాయిన్‌అయి, పాఠశాలలో స్పోర్ట్స్‌లీడర్‌గా వ్యవహరించేవారు. భూషణం షటిల్‌బ్యాడ్‌మింటన్, రన్నింగ్‌లో దిట్ట. పలుమార్లు గురుకులపాఠశాల తరపున ఎన్నో క్రీడాపోటీల్లో పాల్గొని, ఉత్తమప్రతిభ కనబరిచాడు. అప్పట్లో రన్నింగ్‌లో రాష్ట్రస్థాయివిజేత పొట్టన్నను సైతం ఓడించినఘనత భూషణం సొంతం చేసుకున్నాడు. అటుపై 1987, 1988 సంవత్సరాల్లో నక్సలైట్ల ఉద్యమానికి బాగా ఆకర్షితుడై, రాడికల్ స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా వ్యవహరించేవాడు. ఈ సమయంలో మండలంలోని పలువర్గాలకు ఇతను బాగా చేరువయ్యాడు. 1989సం.లో జనవరిలో ఉట్నూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఆటలపోటీల్లో కొయ్యూరు గురుకుల పాఠశాల తరపున పాల్గొని, తోటి విద్యార్థులతో కలిసి జనవరి 13న ఉట్నూరు నుండి కొయ్యూరువచ్చిన భూషణం సంక్రాంతిశెలవులకు స్వగ్రామంవెళ్లకుండా నక్సలైట్లఉద్యమంలో ప్రత్యక్షంగా చేరిపోయాడు. తొలుత నాగులకొండ దళసభ్యుడుగా చేరిన భూషణం అటుపై అదేదళానికి డిప్యూటిదళకమాండర్‌గానూపనిచేసి అనతికాలంలోనే దళకమాండర్ స్థాయికి ఎదిగాడు. అటుపై నక్సలైట్లు చేపట్టిన ఎన్నో హింసాత్మక కార్యక్రమాలకు రూపకర్తస్థాయికి ఎదిగి నక్సలైట్లఉద్యమంలో ఎన్నో పదవులు చేపట్టాడు. ఇతనిపై ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఎన్నో కేసులు నమోదైనట్టు ప్రచారం ఉంది. అటుపై అనూహ్యంగా ఒరిస్సాలో పట్టుబడి గతకొద్ది సంత్సరాలుగా జైలుజీవితం అనుభవిస్తూ గురువారం విడుదలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. భూషణం ఉద్యమజీవితానికి స్వస్తిపలికి, జనారణ్యంలోనికి రావాలని కలలుగన్న ఇతనిశ్రేయోభిలాషులు, స్నేహితులు అతని విడుదలవార్త తెలుసుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లి మందలించిందని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన 9వ తరగతి విద్యార్థిని


పాడేరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త



కన్నతల్లి మందలించిందని మనస్థాపానికి గురై 9వ తరగతి విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఉధంతం పాడేరు మండలం వర్తనాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పాడేరు మండలం వర్తానాపల్లి గ్రామానికి చెందిన బాద శివలక్ష్మి(14) జి.మాడుగుల మండలం బంధవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిసు ్తంది.అయితే ఈనెల 15వ తేదీ (శనివారం) బంధవీధి పాఠశాల నుంచి శివలక్ష్మి వర్తనాపల్లి తన కన్న తల్లి ఉంటున్న నివాసానికి వచ్చింది.అయితే కుమారె శివలక్ష్మి ఇంట్లో వస్తువులన్నీ చింధ్ర,వధ్రంగా చేస్తూ ఉండటంతో తల్లీ కుమార్తె శివలక్ష్మిని తీవ్రస్థాయిలో మందలించింది.దీంతో మనస్థాపానికి గురై విద్యార్థిని శివలక్ష్మి(14) ఇంట్లో నుంచి సోమవారం రాత్రి బయటకు వచ్చింది.తల్లి కుమార్తె అలిగి అమ్మమ్మ వాళ్లంటికీ పడుకోవడానికి వెళ్లి ఉంటుందని అభిప్రాయం పడింది.అయితే మంగళవారం కుమార్తె అక్కడా కూడా లేకపోవడంతో తల్లి కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికారు.అయితే తల్లి మందలించిందని మనస్థాపానికి గురైన శివలక్ష్మి వర్తనాపల్లి శివారు గ్రామంలో ఉన్న బావిలో దూకి అదే రోజు ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో శివలక్ష్మి గత మూడు రోజులుగా అదృశ్యం అయిన విద్యార్థి వర్తనాపల్లి గ్రామ శివారు బావిలో శవమై తేలడంతో ఈ విషయాన్ని పెంపుడు తల్లి పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బావిలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేసినట్టు ఎస్ఐ లక్ష్మణరావు పేర్కొన్నారు. విద్యార్థిని తండ్రి గత నెల రోజుల క్రితం మృతి చెందాడు.దీంతో కుమార్తెతో పాటు కట్టుకున్న భర్త కూడా మృతి చెంవదటంతో ఇంట్లో,గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.


## ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరులు

పాడేరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో రంజాన్ సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డులో ఉన్న మషీదు లో ముస్లీంసోదరులకు పాడేరు అసిస్టెంట్ డైరెక్టర్ రాజారవికుమార్,పాడేరు ఎస్‌బిఐ మేనేజర్ శ్రీధర్‌బాబు,చీఫ్‌మేనేజర్ డాక్టర్ బాబ్జీ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా మషీదు వద్ద ప్రత్యేక పార్థనలు అనంతరం ముస్లీం సోదరులు అతిధులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొహ్మద్ ఆలీ,ఎస్‌కె అబ్దుల్లా,ఎస్‌కె ఇక్బాల్,ఎస్‌కె సులేమాన్,ఎస్‌కె మస్తాన్,ఎస్‌కె మొహ్మద్,ఎస్‌కె సమీమ్,ఎస్‌కె వాసీం వల్లీ,ఎస్‌కె ఖాధర్,ఎస్‌కె అన్సారీ,ఎస్‌కె రఫీఖాన్ తదితరముస్లీం సోదరులు పాల్గొన్నాం

## ఘనంగా కెవి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ 36వ వార్షికోత్సవ వేడుకలు



జగదాంబ,ఏప్రిల్ 20,ప్రభాతవార్త

సాంస్కృతిక రథసారథి డిసిహెచ్ తిరుపతిరాజు స్మారక నాటకోత్సవం-2023, కెవి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ 36వ వార్షికోత్సవ వేడుకలు, డిసిహెచ్ తిరుపతిరాజు జన్మదినవేడుకలు గురువారం సాయంత్రం దాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు,ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ సిఐడి, విశాఖ పి.రవివర్మ, ఆత్మీయ అతిథులుగా ఎస్.బంగారురాజు, చలసాని కృష్ణప్రసాద్, బొబ్బా ధవళేశ్వరరావు,పిజె.రాజు, పిటి.మాధవ్, ఎన్.మందారావు, కెవిఎన్‌డి ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిహెచ్ తిరుపతిరాజు స్మారక అవార్డును గొట్టుముక్కల అప్పలనరసింహరాజు (విజయ్‌బాబు, తేటగుంట)కు అందచేసారు. కె.వి.స్మారక అభినందన అవార్డులను విశాఖనగరానికి చెందిన దండే నాగేశ్వరరావు,సి.శ్రీనివాస్ (బిలాయ్, పైడి శ్రీధర్ (శ్రీకాకుళం) బర్రె సత్యనారాయణ (కాకినాడ)కు అందచేసారు. వ్యాఖ్యాతలుగా నటుడు వర్రెనాంచారయ్య,ఓలేటి శంకర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శర్వాణీచే స్వాగత నృత్యప్రదర్శన, డేవిడ్‌రాజ్ బృందం హాస్యవల్లరి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి విశాఖ నగర సిఐడి ఎస్పీ పి.రవివర్మ,నటుడు శివప్రసాద్ కార్యక్రమాల వివరాలను తెలియచేస్తు కెవి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ 36వ వార్షికోత్సవ వేడుకల విశేషాలను తెలియచేస్తు ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో కళాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మళ్లీ పుట్టినరోజుకు చంద్రబాబును సీఎంగా చూస్తాం

5వ పేజీ తరువాయి

అన్నారు. దక్షిణ ఇన్చార్జి గండి బాబ్జి మాట్లాడుతూ పార్లమెంటులో వున్న ఏడు నియోజకవర్గాల్లో గెలవబోతున్నని సర్వేలు చెపుతున్నాయి అని అన్నారు. ప్రజల తరుపున మరింత నిలబడి పోరాడాల్సిన అవసరం వుందని అన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఏపికి దశ దిశ చంద్రబాబునాయుడే అని చెప్పారు. ఉమ్మడి ఏపీకి హైటెక్ సిటీని అందించిన ఘనత చంద్రబాబుదేనని అని అన్నారు. బెంగళూరుకు మించిన స్థాయిలో హైదరాబాద్ ను ఐటీ రంగంలో తీర్చిదిద్దారు అని కొనియాడారు. బిల్ గ్రేట్స్ లాంటి వ్యక్తిని హైదరాబాద్ వేదికపైకి తీసుకువచ్చిన ఘనుడు చంద్రబాబు అని అన్నారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర నియోజకవర్గంఇంచార్జి చిక్కాల విజయ్‌బాబు, రాజమండ్రి నారాయణ, పైలా ముత్యాలనాయుడు, గొలగాని వీరారావు బుజ్జి, మొల్లి ముత్యాలు బైరెడ్డి పోతున రెడ్డి విల్లురి చక్రవర్తి, కాళ్ళ శంకర్ బొడ్డేపల్లి లలిత తమ్మిన విజయకుమార్ కోట నరేష్, బుడుమూరి గోవింద్, అనసూరి మదు గణగళ్ల సత్య, పోడుగు కుమార్ బండుబిల్లి సూర్యనారాయణ, అక్కిరెడ్డి జగదీష్ కోనేటి సురేష్, పలిశెట్టి అప్పన్న తాతాజీ, గణేష్ ముల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 21వ శతాబ్ధంలో పేరుమోగిపోతున్న కొత్త తరం భారత మెట్రోపాలిటన్ నగరాలు, హైదరాబాద్, బెంగళూరు

5వ పేజీ తరువాయి

ముంబై, కోల్‌కత్తా నగరాల ప్రగతికి దోహదం చేస్తే 20వ శతాబ్దాంలో పాశ్చాత్య ప్రపంచంలో మొదలైన ఇన్ఫరే ్మషన్ టెక్నాలజీ (ఐటీ) విప్లవం అంతకు ముందు ఔషధాల తయారీ రంగంలో వచ్చిన మార్పులు ఫార్మాస్యూటికల్ సెక్టర్‌లో భారతీయ నిపుణులు సాధించిన నైపుణ్యాలు బెంగళూరు, హైదరాబాద్ అనూహ్య అభివృద్ధికి ఇంధనంగా మారాయి.

**20వ శతాబ్దం ద్వితీయార్ధంలో రూపురేఖలు మారిపోయిన రెండు దక్షిణాది నగరాలు**

నాలుగు శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న హైదరాబాద్ బెంగళూరు నగరాలు రెండూ దక్షిణ భారతదేశంలో ని దక్కన్ పీఠభూమిలో ఉన్నాయి. 1956-2014 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న హైదరాబాద్ నగరంలో 1960లు, 70లు, 80ల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, భారత రోణ రంగ తయారీ కంపెనీలు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఏర్పాటయ్యాయి. లక్షలాది మందికి వీటి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఉద్యానవనాల నగరం బెంగళూరులో సరస్సుల నగరం హైదరాబాద సిటీలో ఔషధాల ఫ్యాక్టరీలు పెద్ద సంఖ్యలో వచ్చాయి. ఫ్లోరికల్చర్ (పువ్వుల వ్యాపారం) బాగా సాగిన బెంగళూరు లో టెక్నాలజీ ఐటీ కంపెనీల స్థాపన 1990ల నుంచీ వేగం పుంజుకుంది. కాని ఫార్మా రంగంలో ముఖ్యంగా బల్క్ డ్రగ్ ్స తయారీ యూనిట్లు ఏర్పాటుతో ఔషధాల తయారీ కే ంద్రంగా అప్పటికే ప్రసిద్ధికెక్కిన హైదరాబాద్ వేగంగా బెంగళూరు దారిలో 1990ల రెండో భాగంలో ఐటీ పరిశ్రమ కేంద్రంగా ఎదగడం ప్రారంభించింది. 21వ శతాబ్దం ఆరంభానికి కొద్దిగా ముందు అంతర్జాతీయ ఐటీ సమస్య వై 2 ఏ పరిష్కారానికి సంబంధించిన ప్రాజెక్టుల ఫలితంగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ రంగం హైదరాబాద్ సిటీలో అంచాలకు అందని రీతిలో 2004 నుంచి ఇప్పటి వరకూ విస్తరించింది. సాఫ్ట్‌వేర్ రంగం హైదరాబాద్ సిటీలో అంచనాలకు అందని రీతిలో 2004 నుంచి ఇప్పటివరకూ విస్తరించింది. సాఫ్ట్ వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్లో బెంగళూరు బెంగళూరుతో పోటీ పడింది. ఐటీతో పాటు బయోటెక్నాలజీ బయోసైన్సెస్ రంగాలు బెంగళూరు నగరం విపరీతంగా విస్తరించాడానికి తోడ్పడ్డాయి. ఇలా ఆధునిక టెక్నాలజీ ఆధారిత ఔషధాల రంగం ఐటీ రంగాలకు కేంద్రాలుగా మారిన క్రమంలో బెంగళూరు హైదరాబాద్ నగరాలు గ్లోబలైజేషన్‌ను అందిపుచ్చుకున్నాయి. అంతర్జాతీ ఫైనాన్స్ కాపిటల్ ప్రవాహంలా వచ్చిపడడంతో హైదరాబాద్ నగరం మిలియనీర్లు బిలియనీర్లకు నివాస కేంద్రంగా మారింది ఇక బెంగళూరు ఆధునిక ప్రగతికి కొద్దిగా ముందు పునాదులు పడడంతో ఈ కన్నడ నగరం ఇంకాస్త ముందుకెళ్లింది పైన చెప్పిన హెన్లీ అండ్‌పార్టనర్స్ స్టడీ ప్రకారం బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో సెంటీ మిలియనీర్లు వరుసగా 50మంది 40మంది ఉన్నారు. అలాగే బిలియనీర్ల ఈసిటీల్లో వరుసగా 8మంది ఐదుగురు ఉన్నారని తేలింది. ఆరంభంలోనే చెప్పుకున్న ఢిల్లీ ముంబై, చెన్నై నగరాలు దాటిపోతున్నాయి. భారత అగ్రశ్రేణి నగరంగా కాస్త ముందే అవతరించిన చెన్నైకి బెంగళూరు హైదరాబాద్ తోడ్పయ్యాయి. 24 గంటలూ పనిచేసే గ్లోబల్ సిటీస్‌గా పేరు సంపాదించాయి.

## మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

5వ పేజీ తరువాయి

ఇంచార్జి బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇంచార్జ్ మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో కోర్టుకు ఎదురుగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంబించారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు బాగుండాలన్న ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కచ్చితంగా నారా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధపు ప్రసాద్, దాడి జగన్ మారిశెట్టి శంకర్రావు శరగడం శాంతారామ్, మారిశెట్టి బాల, వేగి కృష్ణ పెంటకోట శ్రీనివాసరావు పొలమురుశెట్టి చందు, శ్యాంసుందర్ ఎల్లపు శ్రీనివాసరావు బుద్ధ జోగునాయుడు బీటీ కుమార్, పీల శ్రీనివాసరావు, మద్ది దొర జొన్నాడ సురేష్, బెల్లాన శ్రీనివాస్, ఎండకుర్తి అప్పలరాజు, వేదుల సూర్యప్రభ, లక్ష్మీదేవి పేట రాము, కర్రి గోపీ, ముకుంద కొణతాల శ్రీనివాస్, వానపల్లి కోటేశ్వరరావు వరప్రసాద్, అనకాపల్లి రాము ఎండవల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న అప్పన్న నిజరూప దర్శనం

5వ పేజీ తరువాయి

ప్రారంభిస్తారు. తెల్లవారుజామున ఒంటి గంటకు స్వామికి సుప్రభాతసేవ నిర్వహించి మేల్కొలుపుతారు. అనంతరం 1.30 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలు నిర్వహించారు. పంచ కలశ అవాహనం అనంతరం స్వామి దేహంపై నుంచి చందనాన్ని వెండి బొరిగెల సాయంతో వేరుచేస్తారు. చందనోత్సవం పూర్తిచేసి నిజరూపంలోని స్వామికి ఆరాధన నిర్వహిస్తారు. ఆదివారం తెల్లవారుజామున 2.45 నిమిషాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోకగజపతిరాజు స్వామి తొలిదర్శనం కల్పిస్తారు. 3.30 గంటల నుంచి 4 గంటల వరకు దేవదాయశాఖ నుంచి ప్రభుత్వం తరపున నుంచి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి, ఏఈఓలు, కొద్దిమంది సిబ్బందికి మాత్రమే దేవాలయంలో ఉండడానికి అవకాశం ఇచ్చారు. సుమారు కొంతమంది అర్చకులు 3 షిప్టుల్లో మంత్రోచ్చారణ చేస్తారు. ఆలయ మొత్తానికి అర్చకులతో కలిపి కొంతమంది మాత్రమే విధులలో ఉంటారు. వీరు తప్ప వేరేవారు ఎవరు ఆలయంలోకి ప్రవేశించే అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ప్రతిఏటా ఆలయ సంప్రదాయం ప్రకారం అనువంశిక ధర్మకర్తలైన పివిజి.రాజు వారుసులు తొలిపూజలు నిర్వహిస్తారు. మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టరు, న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు స్వామివారిని దర్శించుకుంటారు. చందనోత్సవం సింహాద్రి అప్పన్నకు పెద్ద పండుగ ఈ రోజు కోసం సంవత్సరం తరబడి భక్తులు ఎదురు చూసేవారు. మంత్రులు, శాసనసభ్యులు, కూడా ప్రత్యేక దర్శనం పాసుల కోసం దృష్టిసారిస్తారు అధికారులపై పాసుల కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తారు. ఎన్ఎడి జంక్షన్ నుంచి పోలీసు పహారా ఉంటుంది. సింహాచలం కొండ మీద నృసింహస్వామి నిజరూపం వీక్షించించే అదృష్టమని భక్తులకు ఆ రోజు దక్కుతుంది.

## జ్ఞానాపురంలో రౌడీలు

5వ పేజీ తరువాయి

స్థానికులు చెబుతున్నారు. ఈ కుర్రకారుకు స్థానికంగా రాజకీయ అండదండలు కూడా తోడవడంతో యువకులు పెట్రేగిపోతున్నట్లు స్థానిక పెద్దలు చెబుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేయాలని నాయకులు అలాంటి వారికి ప్రోత్సాహన్ని అందిస్తున్న కారణంతో యువకులు పెడతోవ పడుతున్నట్లు స్థానిక పెద్దలు వాపోతున్నారు. ప్రశాంత వాతావరణంగా ఉన్న మా గ్రామం నేడు క్రిమినల్ చర్యలతో వార్తల్లోకి ఎక్కడం ఎంతో భాదాకరంగా ఉందని సీనియర్ సిటిజన్‌లు అంటున్నారు. రాడ్లతో వెంటాడి, వేటాడి కొట్టే సంస్కృతి పెరగడం దురదృష్టంగా పలువురు చెబుతున్నారు. సకాలంలో పోలీసులు రాకపోతే వీరిలో కొంతమంది మృత్యువాత పడేవారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇష్టారాజ్యంగా గురువారం కొట్టుకునే సంఘటనలో బాధితుల పరిస్తితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. వారిలో ఒకరి పరిస్థితి మరింత సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా కంచరపాలెం పోలీసులు జ్ఞానాపురంలో పెరుగుతున్న రౌడీయిజం సంస్కృతిపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. అలాగే రౌడీయిజానికి సహాయ, సహకారాలు అందిస్తున్న నాయకుల తీరు తెన్నులపై కూడా నిఘా వేయాల్సిన అవసరం ఉంది.

## పేదల కోసం జగన్-పెత్తందార్ల కోసం టిడిపి

5వ పేజీ తరువాయి

యుద్ధం చేస్తున్నారన్నారు.

**పోర్టుఆధారిత పరిశ్రమలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి:**

పోర్టుఆధారిత పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలతో రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర ముఖచిత్రం పూర్తిగా మారనుందని విజయసాయిరెడ్డి అన్నారు. మూలపేట పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్ హర్బర్, గొట్టాబ్యారేజీ ఎత్తిపోతల పథకం, మహేంద్రతనయ ఆఫ్‌సోర్ ప్రోజెక్టులతో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందన్నారు.

**-ప్రజలకు అందుబాటులో సేంద్రీయ పాలు:**

ప్రజలకు సేంద్రీయ పాలు అందించే లక్ష్యంతో నేషనల్ సెంటర్‌ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ తీసుకున్న చొరవ ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి అన్నారు. సేంద్రీయ పద్దతిలో పండించిన పండ్లు,కూరగాయలు, ఆహారధాన్యాలకు రోజురోజుకూ గిరాకీ పెరుగుతోందన్నారు. అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ప్రస్తుతం సేంద్రీయపాలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సేంద్రీయ పద్దతిలో పశుసంరక్షణ చేపట్టాలని తీసుకున్న నిర్ణయంతో రైతులు, పశువుల కాపరులు లాభపడుతున్నారన్నారు. సేంద్రీయపాలలో ఒమేగా-3 ఫిటీయాసిడ్, సంయోజిత లినోలెయిక్ యాసిడ్ అధిక పరిమాణంతో ఉంటుందని నిపుణులు చెబుతున్నారన్నారు. రసాయనాలు లేని సేంద్రీయ పాలతో ప్రజల అధిక ప్రయోజనాలుపొందుతారని మిక్కిలి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

**విద్య, ఉపాధి కల్పన, మహిళా అక్షరాస్యతపై దృష్టి సారించాలి**

యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్‌రిపోర్టు ప్రకారం ఇండియా జనాభా చైనాను మించి ప్రపంచలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నవార్త ఆందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు విద్య, ఉపాధి కల్పన, మహిళల అక్షరాస్యత మొదలగు అంశాలపై పెట్టుబడి పెట్టాలని ఆయన అన్నారు.

## వార్షిక టర్నోవర్‌లో ముందంజ

ఆరిలోవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

బాలీవుడ్ సినీతార ఆలియా భట్ ను తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ నియమించినట్లు ఆ సంస్థ మీడియా విభాగం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా 10 దేశాల్లో 312 షోరూములతో మలబార్ గోల్డ్ వినియోగదారులకు అందుబాటులో ఉంటున్నారు. 4.1 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్‌తో అంతర్జాతీయంగా 6వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్‌గా స్థానం సంపాదించిందన్నారు. 17500 మంది వృత్తి నిపుణులు ఉన్నారని వీరందరికి ఉపాధి సౌకర్యం కల్పించామన్నారు. అలాగే పలు సామాజిక కార్యక్రమాలు సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రపంచ జ్ఞానాన్ని యువతకు అందించాలనే డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నాం

### గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్రపంచ జ్ఞానాన్ని యువతకి అందజేయాలన్న లక్ష్యంతో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ద్వారా గత నాలుగు ఏళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా జి.కొత్తపల్లి సచివాలయం పరిధిలోని పెదగోగాడ గ్రామంలో 1034 మంది లబ్ధిదారులకు కోట్లాది రూపాయల లబ్ధి చేకూరిందని మంత్రి చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మంత్రి జీ.కొత్తపల్లి పెదగోగాడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన గడపగడపకు తిరిగి ప్రజలను ఈ సందర్భంగా ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ తురువోలు మొదలుకొని చెట్టుపల్లి, చుక్కపల్లి గ్రామాల మీదుగా పెదగోగాడ వరకు 5కి.మీ పొడవైన సాగునీటి కాలువ నవీకరణ పనులకు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ నిధులు మంజూరు చేశారన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా 171 మందికి రూ.69,57,600 లక్షల లబ్ధి చేకూరిందని చెప్పారు. జగనన్న అమ్మఒడి ద్వారా 65 మందికి రూ.20,56,000 లక్షల జగనన్న విద్యదీవెన ద్వారా 30 మందికి రూ.6,01,463 లక్షలు, జగనన్న వసతిదీవెన ద్వారా 24 మందికి రూ.7,80,500 లక్షల లబ్ధి చేకూరిందని మంత్రి వివరించారు. వైఎస్సార్ చేయూత ద్వారా 30 మందికి రూ.6,01,463 లక్షలు, వైఎస్ఆర్ వాహన మిత్రుల ద్వారా 7 మందికి రూ.1,70,000 లక్షలు, జగన్న చేదోడు ద్వారా 7మందికి రూ.1,80,000 లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా183 మందికి రూ.26,37,349 లక్షలు, వైఎస్ఆర్ సున్నావడ్డీ (డ్వాక్రా) ద్వారా 140 మందికి రూ.1,90,813 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 191 మందికి రూ.1,93,26,000 కోట్ల లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరి భవనాన్ని మంత్రి ముత్యాల నాయుడు ప్రారంభించారు. విశాఖ డైరీ వారి ఆర్థిక సౌజన్యంతో నూతనంగా నిర్మించిన పాల ఉత్పత్తి దారుల సంస్థ నూతన భవనన్ని కూడా డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు, విశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, వికలాంగులను, దీర్ఘకాలిక వ్యాధి గ్రాస్తులను అప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వాడవాడల ఉన్న సమస్యలు గుర్తించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించి కేంద్రంలో అమలు చేస్తున్న పౌష్టికాహార పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలని డైరీ చైర్మన్ ఆనందతో కలిసి డిప్యూటీ సీఎం అందజేశారు. ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు కోసం రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. డైరీచైర్మన్ ఆర్డర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అంకితభావంతో మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎండిఓ, పలువురు మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య పరికరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను గురువారం ఎమ్మెల్యే కన్నబాబు రాజు చేతులమీదుగా ప్రారంభించారు. ఆధునిక పరికరాలు లేక రోగుల ఇబ్బందులు గమ నించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు టు మార్ఫ్ వేరియర్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీని కోరిన వెంటనే తన సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలు కొనుగోలు చేశారు. అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్, ఆర్థోపెడిక్ చెకింగ్ మిషన్, ఆటోమేటిక్ పరికరాలను 16 లక్షలతో కొనుగోలు చేయగా వాటిని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యలమంచిలి మండల పరిధిలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరిగిన పుడు ఆ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందించేందుకు యలమంచిలి ప్రభుత్వాసు పత్రికి తీసుకు వచ్చినప్పుడు ఇక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో అనకాపల్లి రిఫర్స్ చేస్తున్నారని అలాంటివి జరగకుండా ఉండేందుకు ఇక్కడే అన్ని రకాలతో కూడిన వైద్యం అందించేందుకు ఈ నూతన పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రమాదంలో గాయపడి ఎముకలు విరగడం జరగ టంతో ఇక్కడ పరికరాలు లేక అనకాపల్లి విశాఖపట్నం రిఫర్ చేయవలసి వస్తుందని ప్రయాణంలోనే మార్గమధ్యలో ప్రాణాలు కూడా పోగొట్టుకోవాల్సి వస్తుందని అందువల్ల ఈ పరికరాలు ఏర్పాటు చేసేందుకు కంపెనీ వారి సహకారం కోరడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, కంపెనీ ప్రతినిధి డా.మురళీధర్, మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎంపీపీ బొదేపు గోవిందు, పట్టణ పార్టీ అధ్యక్షులు బద్ధపు ఎర్రయ్య దొర, వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్త వైద్యాధికారి డా.సురేఖ, డా.నిహారిక డా.సుభాష్, డా.విజయకుమార్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పిహెచ్‌సీలో డాక్టర్లు అందరికీ హెచ్చరికలు జారీ చేశారు. యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిపై అధికారులు దృష్టిలో చాలా దారుణమైన స్థితిలో ఉందని ఇక్కడ కొందరు అవినీతికి పాడుపడుతున్నారని ఉపయోగాలు ఎక్కువగా ఉన్నాయని పై అధికారులు స్వయంగా తన దృష్టికి తీసుకు వచ్చారని తాను ఉపేక్షించేది లేదని ఎవరైనా తప్పు చేస్తే వెంటనే వారిని సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రధానంగా నిరుపేదలు వస్తూ ఉంటారని వారి పట్ల అంకితభావంతో పని చేయాలే తప్ప వారిని ఇబ్బందులు గురి చేయకూడదని డాక్టర్ల సమావేశంలో ఎమ్మెల్యే అన్నారు. యలమంచిలి ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లు ఉన్నారని వారి అందరూ తమ విధులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

## వాటర్ ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



నర్సీపట్నం వాసులు గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న భారీ తాగునీటి ప్రాజెక్ట్ రూ.166 కోట్ల నిధులతో చేపడుతున్న సమగ్ర మంచినీటి పథకాన్ని, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ టెండర్లు దక్కించుకోగా, ప్రభుత్వం నుంచి పరిపాలన పరమైన అనుమతులు కూడా వచ్చాయి. మునిసిపాలిటీ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప సమగ్ర తాగునీటి పథకం నిర్మించాలని భావించారు. నాతవరం మండలం తాండవ రిజర్వాయర్‌లోని డెడ్ స్టోరేజ్ నీటి ఆధారంగా నర్సీపట్నంలో ఈ పథకానికి అధికారులు రూపకల్పన చేశారు. తరువాత 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అయ్యన్నపాత్రుడు రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని తాండవ రిజర్వాయర్ నీరు కాకుండా ఏలేరు కాలువ నీటి లభ్యత ఆధారంగా తాగునీటి పథకం నిర్మించాలని డిజైన్ మార్పించారు. తాగునీటి పథకం డీపీఆర్ సిద్ధం చేసినప్పటికీ నిర్మాణానికి ముందడుగు పడలేదు. దీంతో పుర ప్రజలకు దుగ్గాడ తాగునీటి పథకం నుంచి తాగునీటి సరఫరా చేస్తున్నారు. పూర్తి స్థాయిలో నీరు అందకపోవడం, సరఫరా చేస్తున్న నీరు తాగడానికి ఉపయోగపడకపోవడంతో అధిక శాతం ప్రజలు ప్రైవేటు ఆర్వో ప్లాంట్ నీటి మీద ఆధారపడుతున్నారు. గత పదేళ్లుగా తాగునీటి పథకం ఎప్పుడు నిర్మాణం పూర్తవుతుందా? అని ఎదురు చూస్తున్నారు. నర్సీపట్నం మునిసిపాలిటీ సమగ్ర మంచినీటి సరఫరా పథకం కోసం కోటవురట్ల మండలం ఎండపల్లి ఏలేరు కాలువ నుంచి నీటిని సేకరిస్తారు. ఏలేరు కాలువ వద్ద 650 కిలో లీటర్లు సామర్థ్యం గల సంపు, పంప్ హౌస్ నిర్మిస్తారు. మునిసిపాలిటీ పరిధిలోని జోగినాథునిపాలెం కొండపై 650 కేఎల్ సామర్థ్యం గల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించి ఏలేరు కాలువ నీటిని పంపింగ్ చేస్తారు. నర్సీపట్నం పెద్ద చెరువులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 13.60 ఎంఎల్‌టీ సామర్థ్యం గల ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మించి జోగినాథునిపాలెంలోని రిజర్వాయర్ నుంచి గ్రావిటీ మీద నీటిని నర్సీపట్నం పెద్దచెరువుకి తరలిస్తారు. నర్సీపట్నం సీబీఎం కాంపౌండ్‌లో 1000 కిలో లీటర్లు, తహశీల్దార్ కార్యాలయం వద్ద 900 కిలో లీటర్లు, బలిఘట్టంలో 800 కిలో లీటర్లు, పెదబొడ్డేపల్లి మునిసిపల్ కార్యాలయం వద్ద 700 కిలోలీటర్లు సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మిస్తారు. పెద్దచెరువు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో శుద్ధి చేసిన తాగునీటిని రిజర్వాయర్లకు తరలించి అక్కడ నుంచి నర్సీపట్నం, పెదబొడ్డేపల్లి, బలిఘట్టం ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేస్తారు. నర్సీపట్నం సమగ్ర మంచినీటి సరఫరా పథకం నిర్మాణానికి ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రూ.166 కోట్లు నిధులు మంజూరు చేసింది. హైదరాబాద్‌కు చెందిన నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ టెండర్ దక్కించుకుంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇవ్వడంతో కాంట్రా క్టర్ పనులు వేగంగా చేపట్టాలని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ గురువారం అధికారులను ఆదేశించారు. ఆర్డిఓ జయరాం, పలు శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో పెద్ద చెరువు ప్రాంతంలో స్టోరేజు కావలసిన నాలుగు ఎకరాల భూమిని వేగంగా సమీకరించి ప్రాజెక్ట్ ఈ సంవత్సరంలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపాలిటీ వైసీపీ నాయకులు నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.



## అనాధ బాలలకు కేకుల పంపిణీ

ఆనందపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధురవాడలోని అనాధాశ్రమంలో బాల బాలికల మధ్య కేకును కట్ చేసి నారా చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. బాల బాలికలకు కేకులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ప్రభుత్వంలో బడుగు బలహీనులకు, పేదలకు ఎన్నో పథకాలను అమలు చేసి వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందంజలో నడిపించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని రానున్న రోజుల్లో మళ్ళీ చంద్రబాబు పాలన వస్తుందని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

ఆనందపురం ఏప్రిల్ 20, ప్రభాతవార్త



ఆనందపురం మండలం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కే.మాధవి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండల తహశీల్దార్ లోకవరపు రామారావు మాట్లాడుతూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఎండాకాలంలో వేసవి ఎద్దడిని తట్టుకొని కార్యాలయానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చడానికి మా వంతు ప్రయత్నంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ సాయి, ఆర్ఐ మణికంఠ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ

చోడవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 14వ రోజు మజ్జిగ పంపిణీలో భాగంగా ఈ రోజు మజ్జిగ దాత కీర్తిశేషులు కైతేపల్లి విశ్వేశ్వర శర్మ అర్చకులు కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం పిఠాపురం తూర్పుగోదావరి జిల్లా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రోత్సాహంతో మానవసేవయే మాధవసేవ అను శుభసంకల్పంతో భక్తులకు బాటసారులకు విద్యార్థులకు వృద్దులకు మజ్జిగ వితరణ చేశారు.

## ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధికి సహకరించండి : వెంకన్న దర్శించుకున్న టీటీడీ జేఈవో

### జేఈవో దృష్టికి పలు సమస్యలు తీసుకువెళ్లిన ప్రజా ప్రతినిధులు

నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంను అభివృద్ధి చేయవలసిందిగా నక్కపల్లి మండలం వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉపమాక గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్ సిపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, ఉప్మాక ఎంపీటీసీ కొల్లాటి పార్వతి, బుజ్జి, తాడేలు రవితేజ, అయినవిల్లి నాగేశ్వరరావుతోపాటు పలువురు గ్రామస్తులు గురువారం మధ్యాహ్నం ఉపమాక ఆలయం సందర్శనకు వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వీరబ్రహ్మంను కలిసి ఆలయ సమస్యలపై మాట్లాడారు. ప్రధానంగా స్వామివారి పుష్కరిణి మూలవిరాట్ స్వామివారి ఆలయం పునరుద్ధరణ, భక్తులకు విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు నిర్మాణములు, ఉచిత అన్నదానాలు తదితర విషయాలపై జేఈవో దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ కొద్ది రోజుల్లో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని స్వామివారి సేవలో పూర్వ పద్ధతిలో భక్తులందరినీ భాగస్వామ్యం కూడా కలగజేయడం జరుగుతుందని చెప్పారు. అందుకోసమే ఆలయాన్ని చూడ్డానికి రావడం జరిగిందని స్థానికులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జేఈఓతో మాట్లాడుతూ ఈ విషయమే ఇప్పటికే టీటీడీ ఈవో, చైర్మన్ సుబ్బారెడ్డిలను కలసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జేఈవోతో మాట్లాడిన వీసం రామకృష్ణ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఫోన్ చేసి ఆలయ అభివృద్ధి విషయమై మాట్లాడించారు. అనంతరం టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జేఈవో వీరబ్రహ్మంతో ఫోన్లో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సంబంధించి రామకృష్ణ చెప్పిన ప్రకారం పనులన్నీ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ విషయమై జేఈవో మాట్లాడుతూ సోమవారం ఆలయ అభివృద్ధికి సంబంధించి వీసం రామకృష్ణ తదితరులు చెప్పిన ప్రకారం త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మరుగు దొడ్లు నిర్మాణానికి 15లక్షలు మంజూరు చేసామని కొద్ది రోజుల్లో పనులకు. టెండర్స్ పిలుస్తున్నట్టు ప్రకటించారు. చెరువును మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని చైర్మన్ సూచించగా స్పందించిన జేఈవో పనులు చేపడతామని స్థానికులకు వివరించారు. ఇది ఎలా ఉండగా వీరంతా కలిసి జేఈఓ తో మాట్లాడుతూ దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులకు టీటీడీ అధికారిక గుర్తింపు పత్రం ఇంతవరకు ఇవ్వలేదని సత్వరమే ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో సమానంగా ఐడి కార్డు, ఆయనకు సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ కొద్దిరోజుల్లో ఆలయ ప్రధాన అర్చకునికి అధికారిక గుర్తింపు పత్రంతో పాటు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## సొసైటీ సభ్యత్వాలపై ప్రశాంతంగా విచారణ.. జెడికి సభ్యుల జాబితా



నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేటలో శ్రీసాగర మత్స్యకార సొసైటీ పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న 818లకు సంబంధించి గురువారం పూర్తిస్థాయిలో గత కొద్ది రోజులుగా సాంప్రదాయ మత్స్యకారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి పూర్తి చేసిన జాబితాను తహశీల్దార్ నీరజ నివేదిక మేరకు మత్స్యశాఖ సహాయ సంచాలకులకు గురువారం పంపించారు. ఎఫ్‌డివో విజయకుమార్ ఆధ్వర్యంలో రాజయ్యపేటలో ఉన్న మత్స్యకారుల విషయంలో అర్హత కలిగిన వారి వివరాలు మేరకు సొసైటీ పరిధిలో ఉన్న గత సభ్యులు, నూతనంగా ఉన్న సభ్యులు మత్స్యకారులేనా, రాజయ్యపేటకు చెందిన వారేనా అనేది పూర్తి స్థాయిలో విచారణ చేయగా గురువారం పంచాయితీ కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి, సర్పంచ్ పిక్కి అప్పల నర్స, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వార్డు సభ్యులు పిక్కి కామేశ్వరరావు, ఎంపిటిసి కుమారుడు, పిక్కి సత్తియ్య, మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు, పిక్కి గంగరాజు, వై.అప్పలరాజు, పి.నాగరాజు, కారే తాతాజీల సమక్షంలో మరోమారు సచివాలయంలో నూతన ఓటర్ల నమోదుపై చర్చించి ఆమోదం మేరకు అధికారులు 818 మంది మత్స్యకారులేనని గుర్తించి సభ్యుల వివరాలను జిల్లా అధికారులకు నమోదు విషయమై పంపించారు. గత కొద్ది రోజులుగా జరిగిన ఈ విచారణ ప్రశాంతంగా గురువారంతో ముగిసింది.

## రీ సర్వేపై ఆర్డీవో సమీక్ష

నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీ-సర్వే విషయమై నర్సీపట్నం ఆర్టీవో జయరాం గురువారం సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్లు నీరజ జయప్రకాష్, శ్యామ్‌లతో పాటు రీ సర్వే డిటిలు అశోక్, నారాయణరావు, సర్వేలతో ఈ సమీక్ష చేశారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ఓటరుకు ఆధార్ అనుసం ధానం చేసే కార్యక్రమం సకాలంలో పూర్తి కావాలని నిర్లక్ష్యం వద్ద యున్నారు. దీనిపై బిఎల్‌వోలతో నిత్యం అందుబాటులో ఉండి పర్యవేక్షించి పూర్తి చేయాలని, స్పందన దరఖాస్తులు ఎప్పటికప్పుడు విచారణ చేసి సమగ్రమైన సమాచారం సేకరించి పూర్తి చేయాలన్నారు. రీ సర్వే విషయంలో ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా వారికి వారి రికార్డులు ఆధారంగా పూర్తి చేసేటట్టు చూడాలని ఆదేశించారు. సర్వే మూర్తిలతో పాటు ఆర్ఐ శివ, ఎన్నికల డిటిలు తాతాచార్యులు ఉన్నారు.

## గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఆలయంలో చంద్రబాబు పేరున అర్చనలు

భీమునిపట్నం, ఏప్రిల్, 20, ప్రభాతవార్త



స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం మాజీ సి.ఎం.నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, భీమిలి మండల టిడిపి అధ్యక్షులు డి.ఎ. ఎన్.రాజు, కార్పొరేటర్స్ గంటా అప్పలకొండ, మొల్లి హేమలత, మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, దామోదర రావు, పాసి నర్సింగరావు, ఎర్రబాల అనిల్ ప్రసాద్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు పాలన కోరుతున్నారన్నారు. రాష్ట్రాన్ని భారతదేశంలో గుర్తింపు తెచ్చిన బాబుకు రాష్ట్ర ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. అనంతరం నాయకులు ర్యాలీగా వెళ్లి భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఆలయంలో చంద్రబాబు పేరున అర్చ నలు చేశారు. భీమిలి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిట్టా సురేష్, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, జి.పోల్లిరాజు, ఎం.దేవుళ్ళు, చిలక నర్సింగరావు, పాసి కుమార్, అల్లు చిన్నయ్య, గరే సదానంద పాల్గొన్నారు.

## ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా ఆంగ్లభాష ప్రదర్శన

భీమునిపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



ఆంగ్ల భాష ప్రపంచవ్యాప్తంగా సమాచారాన్ని అంది పుచ్చుకోవడానికి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్త రచయితల కళారూపాలైన ఆంగ్ల సాహిత్యాన్ని అందు బాటులోకి తీసుకు వచ్చిందని డైట్ వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీముని పట్నంలో గురువారం ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన ఆంగ్లభాష ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆంగ్ల కవి షేక్స్‌స్పియర్ జన్మదిన ఏప్రిల్ 23న ప్రతి ఏటా ప్రపంచ ఆంగ్ల దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. రెండవ, నాల్గవ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన ఆంగ్లభాష వివరణలు, వ్యాకరణ అంశాలు, భాషా క్రీడలు మొదలగు వాటిని తిలకించారు. ఆంగ్ల అధ్యాపకుడు జిజి ఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఎగ్జిబిషన్లో ఆంగ్ల భాషపై పలు ఆసక్తికర అంశాలను ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించారు. ఏప్రిల్ 25న ఆంగ్ల భాషపై పలు రంగస్థలం ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యాలయ సూపరిండెంట్ శిరీష, అధ్యాపకులు జె.మాధవి, ఎం.మహాలక్ష్మి, ఎస్.త్రినాధరావు, షేక్ అల్లావుద్దీన్, గొట్టేటి రవి పాల్గొన్నారు.

## జై భారత్ సత్యాగ్రహ దీక్ష నిరసన కార్యక్రమం విజయవంతం

**రాహుల్ గాంధీ పై కక్షపూరిత చర్యను ముక్త కంఠంతో ఖండిస్తున్నాం -బిజెపి పార్టీ వైసీపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిరంకుశ వైఖరి తిప్పి కొట్టండి: ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్ పాచి పెంట శాంతకుమారి**



పాడేరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జై భారత్ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ జంక్షన్ నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు కాంగ్రెస్ శ్రేణులు చేశారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్, అరకు వాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాచి పెంట శాంతకుమారి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణం అర్పించిన కుటుంబం మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మనవడు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ కుమారుడు 2024 సంవత్సరంలో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పై బిజెపి పార్టీ భయపడి కుంటిసాకుతో పార్లమెంటు నుండి సభ్యత్వాన్ని తొలగించి ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ముమ్మాటికి దుర్మార్గమని దీనిని నిరసిస్తూ పాడేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నినాదాలతో జై రాహుల్ గాంధీ జై జైరాహుల్ గాంధీ నినాదాలతో ర్యాలీ నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీపై అక్రమ కేసులు ఎత్తివేయాలని జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందించారు. పాడేరు అరకు నియోజకవర్గం నాయకులు వి.గోపీనాథ్, వి.సుందర్రావు, టి.కృష్ణవేణి, సిహెచ్.సాయి బాబా, కే.ఆదినారాయణ, పి. రామారావు, కే పోతురాజు, పి. కాంతి రాజు, జె.వెంకటబాబు, జి.పద్మ ఎస్.రాధాలక్ష్మి, కే.బలరాం, కుర్తాడి మధ్య రాజు, వంతల కృష్ణారావు, కూడా బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్.రాజేష్, బాలరాజు, సత్యనారాయణ, గురుమూర్తి, బాలన్నాయుడు, గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి నుంచి ఆదివాసీల గెంటి వేతకు కుట్ర


**24న పాడేరులో ప్రచార భేరి బహిరంగ సభ -ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు : సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి అప్పలనరస**



పాడేరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గిరిజన చట్టాల్ని హక్కుల్ని కాలరాస్తోందని, గిరిజన ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, ప్రశ్నించే వారిపై నిరంకుశంగా వ్యవహరిస్తోందని సిపిఎం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అప్పలనరస ధ్వజమెత్తారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక గిరిజన హక్కుల్ని చట్టాలను బలహీనపరుస్తూ అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించి ఆదివాసీలను అడవి నుంచి గెంటివేయాలని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని విమర్శించారు. ఆదివాసీలను గెంటివేసి అడవిని కార్పొరేట్ కంపెనీలు అప్పగించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 24 పాడేరులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పిలునిచ్చారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను కాలరాసే బి.జె.పి చర్యను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా సిపిఎం, సి.పి.ఐ పార్టీలు కలిసి ప్రచార భేరీ కార్యక్రమాన్ని ఏప్రిల్ 14 నుండి 30 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ పరిధిలో సీలేరులో ప్రారంభమైన పాదయాత్ర ప్రచార భేరీ కార్యక్రమాన్ని పాడేరులో ముగింపు సందర్భంగా పాడేరులో ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలపై నిర్వహిస్తున్న ప్రచార భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందరరావు, సీపీఐ మండల కార్యదర్శి కూడ రాధకృష్ణ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు, వెటర్నరీ డిస్పెన్సరీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు



పాడేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పశుసంర్ధక శాఖ అధికారి జీ.వెంకట స్వామి గురువారం పాడేరు, హుకుంపేట మండలాల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, వెటర్నరీ డిస్పెన్సరీ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్నటువంటి వాక్సినేషన్ ప్రోగ్రాం త్వరగా పూర్తిచేయాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

**పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**



పాడేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గురువారం పాడేరు మోదకొండమ్మ ఆలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అధ్వర్యంలో జరిగిన చంద్రబాబు బర్త్ డే వేడుకల్లో ఈశ్వరి కేక్ కట్ చేసి నారా చంద్రబాబునాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి శ్రేణులతో కలిపి పాడేరు గిరిజనుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడుకి ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుతూ గిడ్డి ఈశ్వరి పూజలు నిర్వహించారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ గిడ్డి ఈశ్వరి పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ చంద్ర బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడి సింహాచలం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజారి శివకుమార్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పొడి వెంకటరమణ(బుజ్జి) మండల అధ్యక్షులు కుడి రామ్ నాయుడు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గండేరు పారిజాతం, ఎస్టి సెల్ కార్యదర్శి కంబిడి శివశంకర్ కుమారి, వరలక్ష్మి, ఉషారాణి, సుబ్బులక్ష్మి, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జి.మాడుగులలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



పాడేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు వేడుకలను జి.మాడుగుల మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జి.మాడుగుల స్థానిక సాయి బాబా గుడి వద్ద ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం. వరహాలరాజు, పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు వి.కొండలరావు, మాట్లాడుతూ చంద్రబాబు దార్శనికత పరిపాలన దక్షత, విద్య, ఉద్యోగ, ఆరోగ్య, అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కె.కళ్యాణం, నాగబ్బాయ్, బీమ్ బాబు, పిన్నయ్య, టి.చిట్టిబాబు, ఎం.రామరాజు, ఎస్‌కె. రహ్మాన్, మహేష్, బెన్నలింగం, రమణ, కె.చిన్న, రమనందం, నారాయణ రాజు, దల్లై, ఈశ్వర్ రావు, గణపతి, టిఎన్‌ఎస్‌ఎఫ్ కె.నితిన్, పాండు, సింహాచలం, అప్పారావు, సోమేలి రమణ, కృష్ణ మూర్తి, కొండబాబు, మత్స్య రాజు, సెగ్గే, కొండల రావు, మత్తే, లక్ష్మయ్య, పి.రామన్న దొర, లక్ష్మణ్‌రావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**టిడిపి నేత బొర్రా నాగరాజు వదిన**

## బొర్రా వరహాలమ్మ ఆకస్మికంగా మృతి.. పలువురు సంతాపం



పాడేరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు వదిన బొర్రా వరహాలమ్మ బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. పాడేరు మండలం కిందంగి గ్రామంలో నివసిస్తున్న నాగరాజు సోదరుడు నూకరాజు భార్య వరహాలమ్మ బుధవారం రాత్రి 10 గంటల సమయంలో నిద్రిస్తూ స్వర్గస్తులయ్యారు. దీంతో ఈ సమాచారం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు గురువారం కిందంగి గ్రామానికి చేరుకుని వరహాలమ్మ పార్థివా దేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. వరహాలమ్మ పార్థివ దేహన్ని అంతిమ యాత్రగా స్థానిక స్వశాన వాటిక వరకు తీసుకు వెళ్లి కుటుంసభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిందంగి, నక్కలపుట్టు, సెరిబయలు, పాడేరు తదితర ప్రాంతాల నుంచి అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో తొమ్మిది పాఠశాలలకు వాచ్‌మెన్ పోస్టులు మంజూరు



మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలలకు వాచ్‌మెన్లను నియమించాలని నిర్ణయించింది. దానిలో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల మండలానికి 9 పోస్టులు మంజూరైనట్టు ఎంఈఓ బి.దేముడమ్మ గురువారం తెలిపారు. అవి మాడుగుల బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కేజే.పురం, ఎం.కోడూరు, గాదిరాయి, వీర నారాయణ, జి.అగ్రహారం, ఒమ్మలి, కింతలి పాఠశాలలకు మంజూరయ్యాయని చెప్పారు. నాడు నేడు ఫేస్ వన్ ఫేస్ టు కార్యక్రమాలలో ఉన్న పాఠశాలలకు మాత్రమే ఈ పోస్టులు మంజూరయ్యాయని తెలిపారు. ఎందుకు పాఠశాలలో పని చేస్తున్న ఆయా భర్తకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి మాజీ సైనిక ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారెవరో లేకపోతే పాఠశాల కమిటీ తీర్మానం మేరకు నియామకాలు జరుగుతాయని చెప్పారు. ఎంపికైన వ్యక్తికి నెలకు రూ.6వేలు పారితోషకం అందించబడునని చెప్పారు. సాయంత్రం పాఠశాల మూసివేసిన సమయం నుంచి మరుసటి ఉదయం పాఠశాల తెరిచే వరకు వాచ్‌మెన్ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు కూడా ప్రభుత్వం విడుదల చేసిందని ఆమె అన్నారు.

## కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గంగుడి గ్రామంలో అన్న సంతర్పణ



అరకులోయ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సుంకరమెట్ట పంచాయతీ గంగుడి గ్రామంలో అన్న సంతర్పణ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గంగుడి గ్రామం చేరుకుని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరిపి, అన్న అంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడు తూ నిత్యం ప్రజల కోసం ఆలోచిస్తూ ప్రజా సమస్యలకై పోరాటం చేస్తున్న తండ్రి సమానులైన నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మారుమూల ప్రాంతాల్లో జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టిడిపి తెలుగు యువత నాయకులు కిల్లో శ్యాం, మండల అధ్యక్షుడు బాబురావు, అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు, వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, చందు పాడి, మహిళ సీనియర్ నాయకురాలు సుందరమ్మ, మాజీ హాస్పిటల్ చైర్మన్ ప్రసాద్, దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి, పిట్ట గుండన్న, అప్పలరాజు, రాజశేఖర్, మల్లేష్, మాజీ డైరెక్టర్ బూర్జ లక్ష్మి, మాజీ ఎంపీ టీసీ లక్ష్మి, ఇచ్ఛావతి, అరకు అసెంబ్లీ మహిళ ప్రధాన కార్యదర్శి కళావతి, పార్లమెంట్ మహిళ కార్యదర్శి ద్రౌపతి, అసెంబ్లీ మహిళ కార్యదర్శి నూకరత్నం, తెలుగు యువత సాయిరాం, రాజు, రమేష్ రాజు, నాగేశ్వరరావు, కామేష్, రంభ విజయకుమారి, సౌజన్య, ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థులు కుమార్, సురేంద్ర, అశోక్, అరకు మాజీసర్పంచ్ వెంకటరావు, అర్జున్, శేఖర్, మోహన్ పాల్గొన్నారు.

## ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే

**అరకులో సిబిఎన్ పుట్టినరోజు వేడుకల్లో మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు**



అరకులోయ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. అరకులోయ మండలంలోని ఎండపల్లి వలస గ్రామంలో గురువారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి కుంటిపడిందని, ప్రజలు విసిగి ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు, మండల అధ్యక్షుడు బాబురావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, ప్రధాన కార్య దర్శి మహదేవ్, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాం, ఇచ్ఛావతి, రమేష్ సీనియర్ మహిళా నాయకురాలు బూర్జలక్ష్మి, బొరి బొరి లక్ష్మి, కళావతి, సుందరమ్మ, ఎంపీటీసీ బాలు, దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి, లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నరాజు యువ నాయకులు కిల్లో శ్యాం, పిట్ట గుండన్న, రమేష్, రాజు, టిఎన్‌టియు ప్రధాన కార్యదర్శి మంద్యాగురు స్వామీ, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, రెహ్మాన్, మాజీ సర్పంచ్ వెంకటరావు, మాజీ ఎంపీపీ దన్నేరావు, మహిళ నాయకురాలు నూకరత్నం, ద్రౌపతి, నీరజ, విజయ, కుమారి, సౌజన్య, టీడీపీ నాయకులు అర్జున్, నగేష్, కామేష్, అప్పలరాజు, నాగరాజు, వార్డు సభ్యులు కామరాజు త్రినాథ్ మల్లేష్, పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ ముందుగా నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబునాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ ఉన్న రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ ఆ భగవంతుడు నారా చంద్రబాబు నాయుడుకి నూరేళ్లు ఆయుస్సు ఇచ్చి ఆయురారోగ్యాలతో ఉండి ఈ రాష్ట్రానికి మరెన్నో సేవలు అందించాలని కోరుతూ మాడుగుల గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయంలో చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎక్స్ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు గొల్లవెల్లి శ్రీరామ్ మూర్తి పుప్పాల రమేష్, డిడి నాయుడు కొండబాబు, యూనిట్ ఇన్చార్జులు జెల్లి సూర్యప్రకాష్ రావు, రంజిత్ వర్మ కాసుబాబు మజ్జి బాబ్జి కళ్యాణ్ చక్రవర్తి రాజు, సింహాచలం నాయుడు, నర్సింగరాజు, వరహాల నాయుడు, దేవుడు నాయుడు, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రాము నాయుడు, నియోజకవర్గం వోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ జూరెడ్డి రాము, మాజీ సర్పంచ్ రొంగలి అప్పలనాయుడు, పైల నర్సింమూర్తి, కొమర బాబురావు, ఎక్స్ సర్పంచ్ మైచర్ల నానాజి, తమడాన ప్రసాద్, బండారు రామారావు కడిమి నాగేశ్వరరావు, జోగి నాయుడు, శివ, సన్ని, బొబ్బిలి సత్తిబాబు, దాడి రామలక్ష్మణ, పెంటయ్య, హేమంత్, లోహిత్, సుబ్రమణ్యం పంతులు, నందారపు సన్యాసిరావు, ఈశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలి



మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి, కే.భవాని ఆధ్వర్యంలో మాడుగల మండలంలో కింతలి, అవురువాడ పంచాయితీలలో కె.వల్లపురం చిన్న గొర్రెగెడ్డ, సీతబందలి, ఉపాధి కూలీలు పనులు చేస్తున్న ప్రాంతంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం బడ్జెట్లో సంవత్సరానికి రెండు లక్షల 40 వేల కోట్లు కేటాయించాలని సంవత్సరంలో ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని మస్టర్ విధానం పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల ప్రకారం రాష్ట్రంలో మిగులు భూములు బయటకు తీసి పేదలకు పంచాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలని పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు.

## వేసవిలో పశువులు జాగ్రత్తపై రైతులకు అవగాహన



మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం అప్పలరాజుపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో గల ఎల్బీ పట్టణంలో రైతులతో పశు విజ్ఞాన బడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కండివరం పశు వైద్య అధికారి డా.ఏ.సి.హెచ్.గణేష్ రెడ్డి పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వేసవికాలంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవికాలంలో పాడి పశువులకు పశుగ్రాసాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలి అనేఅంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వేడి గాలులునుండి పశువులను సంరక్షించుకోవాలని, పశువులకు తగ్గ నీటి సదుపాయం ఎక్కువ అందించాలన్నారు. గాలికుంటు వ్యాధి టీకాలను పాడి రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పశుసంవర్ధక సహాయకులు ఎం.శ్రీను, ఎస్.గంగ, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పైలా ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మూడు వేల మంది మహిళలకు చీరల పంపిణీ**

**-అన్నసమారాధన, రక్తదాన శిబిరాల నిర్వహణకు విశేష స్పందన**



మాడుగుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించడమే లక్ష్యంగా తెలుగుదేశం శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పిలుపునిచ్చారు. కే.కోటపాడు మండలం ఎ.కోడూరులో గురువారం చంద్రబాబు జన్మదిన వేడుకలను మండల టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ నేత పైలా ప్రసాదరావు ఆర్థిక సహకారంతో సుమారు మూడు వేల మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తెలుగు యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ చంద్ర బాబు దూరదృష్టితో చేపట్టిన అనేక కార్యక్రమాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నిక య్యేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నినదించారు. మాడుగుల, దేవరాపల్లి, కే.కోటపాడు, చీడికాడ మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు.

## టీడీపీ బలోపేతంపై మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు చర్చ



అరకులోయ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై గురువారం పార్టీ మండల తెలుగు యువత నాయకులు కిల్లో శ్యాం, పార్టీ అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు తదితరులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడితో చర్చించారు. మండలంలోని యండపల్లివలస గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ శాంతామణి దేవి పండుగ కు విచ్చేసిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడుని తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుని పార్టీ బలోపేతంపై చర్చించారు. అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అడుగుజాడల్లో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడికి తెలిపారు. అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పిట్ట గుండన్న, రమేష్, కిల్లో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



చింతపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మండలంలోని అన్నవరం గ్రామంలో మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చందర్రావు ఆధ్వర్యంలో పాడేరు నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆమె కొనియాడారు. రాష్ట్రం అప్పుల పాలు చేసి ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాలు గాలికి వదిలేసారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలని అది చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆమె తెలిపారు. కార్యకర్తలందరూ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి పార్టీ అధ్యక్షులు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త అవగాహనతో ముందుకు సాగి 2024 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పోరాటం చేయ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య క్లస్టర్ ఇన్‌చార్జిలు యూనిట్ ఇన్‌చార్జులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్వి నగర్ వైద్యాధికారి మహేష్**



చింతపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని, ఈ శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్వి నగర్ వైద్యాధికారి మహేష్ అన్నారు. గురువారం 104 వాహన సిబ్బంది, చింతపల్లి-3 సచివాలయం హెల్త్ సెక్రటరీ ఏఎన్ఎం కోపూరు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో రోగులకు పరీక్షలు నిర్వహించి, రోగులకు మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధుల రోగు లు, నడవలేని వృద్ధులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ ఫిజిషియన్ శిబిరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని ఎంచుకున్నారన్నారు. అటువంటి రోగులకు తామే ఇంటింటికి వెళ్లి పరీక్షించి సమయానికి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి ప్రజలు రోగులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ త్రినాథ్, ఆశా కార్యకర్తలు కంకిపాటి రాజేశ్వరి, తూబెరి నూకరత్నం, కవడం శ్రీదేవి, గెమ్మెలి బాలమ్మ, గుంట సంధ్య పాల్గొన్నారు.

## బీజేపీ, వైకాపాలకు మరోమారు అధికారం కట్టపెట్టొద్దు

**కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, సామాన్య ప్రజలకు పెనుభారంగా మారిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు -సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి**



చింతపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి, వైకాపా ప్రభుత్వాలు మరోమారు అధికారంలోకి వస్తే భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయమని అటువంటి ప్రభుత్వాలను తక్షణమే గద్దెదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడు కుందాం అనే నినాదంతో సిపిఐ పార్టీ చేపట్టిన ప్రచార బేరి పాదయాత్ర కార్యక్రమం గురువారం నాటికి సమగిరి ఎర్రవరం చేరుకుంది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పాదయాత్రలపై ప్రసంగించారు. పార్టీ పిలుపుమేరకు అల్లూరి జిల్లాలో సిపిఐ, సిపిఎం నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి అటు కొయ్యూరు ఇటు సీలేరు ప్రాంతాల నుండి ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రారంభించిన పాదయాత్ర గడచిన ఆరు రోజులుగా వివిధ గ్రామాలలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ సాగిందని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాలు ప్రజల పాలిట ప్రమాదకారులుగా పరిణమించాయన్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. వంటగ్యాస్ చమురు ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుబారం మోపారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో బిజెపి వైకాపాలను గద్దెదించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం, ఎర్ర బమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, జీకే వీధి మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, ఇరువాడ దేముడు, అరిగల అప్పలనాయుడు, సిపిఎం పార్టీ, గిరిజన సంఘం నాయకులు పాంగి ధనుంజయ్, ఎర్ర బొమ్మల ఉపసర్పంచ్ సోమరాజు, సమగిరి ఎర్రవరం గ్రామ పెద్దలు, మహిళలు, సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఒడ్డిగూడెంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



వి.ఆర్.పురం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

మండలంలోని ఒడ్డిగూడెం గ్రామంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావులు కేక్ కత్తిరించి, కార్యాకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమన్నారు. టిడిపి మండల కార్యదర్శి బురకా కన్నారావు, ఉపాధ్యక్షులు ముత్యాల రాంబాబు, తెలుగు మహిళ అధ్యక్షురాలు అకోజు భాగ్యలక్ష్మి, రాష్ట్ర ఎస్‌టి సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్‌రావు, మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ రావు, కోశాధికారి పెందుర్తి సుదర్శన్ రావు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం, యూనిట్ ఇన్‌చార్జి ముత్యాల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కొడేశల దుర్గారావు, మాజీ రైతు విభాగం కార్యదర్శి రేవు సింహాచలం, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, గ్రామ శాఖ సభ్యులు బూడిద దుర్గ, వడ్డాణపు సత్యనారాయణ, బొర్రా సూరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిషత్ కార్యక్రమం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలో గురువారం వైసిపి నాయకులు జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా వైసిపి శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రంతో కూడిన స్టిక్కర్లను గోడలు, తలుపులకు అతికించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్ని కల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సత్య నారాయణ, చిక్కాల బాలు, మాదిరెడ్డి సత్తిబాబు, మామిడి బాలాజి, మోడెం నరేష్, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సూపర్‌వైజర్ రాజేశ్వరి



గొలుగొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో సమయపాలన పాటించాలని సూపర్‌వైజర్ రాజేశ్వరి సిబ్బందికి సూచించారు. కేంద్రాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కేంద్రాల్లో అమలు చేస్తున్న మెనూ వరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు 23 కేంద్రాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామని సిబ్బంది తీరుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారు లకు నివేదికలు అందిస్తున్నామని అన్నారు. అలాగే కేంద్రాల్లో ప్రభుత్వం ద్వారా సరఫరా జరుగుతుంది పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందేలా చూడాలని సిబ్బంది ఆదేశించామన్నారు. ఇటువంటి ఫిర్యాదు అందిన తక్షణం చర్యలు తీసుకుంటామని పిల్లల కేంద్రాలకు సమయానికి తీసుకురావాలన్నారు. అలాగే ఎండ తీవ్రత దృశ్య పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. పిల్లల హాజర్‌లో ఎటువంటి తప్పుదు నమోదు చేసిన తగిన చర్యలు ఉంటాయన్నారు. కొత్త ఎల్లవరంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పిల్లల వివరాలను పరిశీలించాలన్నారు. అలాగే ప్రతిరోజు 2,3 కేంద్రాలను సమర్పిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**సాలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యా రాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఉదయం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంధ్యారాణి నివాసం వద్ద ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులు అందరూ అందరికీ పంచి పెట్టారు. అనంతరం పట్టణంలో ఉన్న కన్యకాపరమేశ్వ రీ కోవెల వద్ద చంద్రబాబు నాయుడు పేరుతో పూజలు నిర్వహించారు. తరువాత పేదలకు అన్నదానం కార్యక్రమం సంధ్యారాణి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, కౌన్సిలర్ వైకుంఠపు హర్షవర్ధన్, అల్లు అప్పయ్యమ్మ, శోభారాణి, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శారద మెటల్స్ అల్లాయిస్‌లో ఫైర్ మాక్‌డ్రిల్



**కొత్తవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలో శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ కంపెనీలో ఫైర్ సర్వీస్ వారోత్సవాలు సందర్భంగా ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌లో ఎన్ఎంఎ వెల్ఫేర్ టీమ్ కొత్తవలస ఫైర్ టీమ్ కలిసి కన్నులవిందుగా ప్రదర్శనలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి కె.విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అగ్నిమాపక నియంత్రణపై వివిధ మెలిక వివరిస్తూ అవగాహన కల్పించారు. మంటలను అదుపు చేయడంలో కృషి చేసినవారికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస అగ్ని మాపక అధికారి వై.అశోక్ కుమార్, శారదా కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ సీనియర్ జనరల్ మనేజర్ ప్రభాత్ మోహన్, సివిల్ జనరల్ మేనేజర్ విజయ్ భాస్కర్, శత్రుఘ్నసింగ్, శంకర్, సన్యాసిరావు, పద్మాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా భారీ ర్యాలీ



**కురుపాం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రం కురుపాంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న ఆశావాహులతో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మొదటగా కురుపాం గ్రామ శివారు నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తల మధ్య రావాడ రోడ్డు జంక్షన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జై తెలుగు దేశం, సైకో పోవాలి సైకులు రావాలనే నినాదాలతో హోరెత్తించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో దత్తి లక్ష్మణరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవటానికి ఇంకెన్నాళ్లు లేదని కార్యకర్తలంతా ధైర్యంతో సైనికుల్లాగ పనిచేసి పార్టీ నిర్ణయించిన తెలుగుదేశం అభ్యర్థికి కురుపాంలో ఘన విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశావాహులు పువ్వల లావణ్య, బిడ్డికి పద్మావతి, తమ్మయ్య, తాడంగి రామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి సత్యనారాయణ, చందక రామకృష్ణ, కలిశెట్టి గోవిందా అలాగే ఐదు మండలాల కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, కొమరాడ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామాల్లో త్రాగు నీటి సమస్య లేకుండా

## చూడాల్సిన బాధ్యత కార్యదర్శిలదే

### – ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ



**తెర్లాం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కార్యదర్శిలదే నని ఎంపిడిఒ శంబంగి రామకృష్ణ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని మూగజీవుల కోసం గ్రామాల్లో తొట్టెలను ఏర్పాటు చేయించాలన్నారు. ప్రధాన కూడలిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో కలెక్టర్ ఇతర ఉన్నత అధికారుల క్షేత్రస్థాయి పర్యటన ఎప్పుడు ఏ క్షణంలో ఉంటాయో తెలియదన్నారు. కాబట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సచివాలయాలు, ఉపాధిహామీ పథకం,ప్లానిటేషన్, వైద్యాలయాలు, హౌసింగ్ తదితర అంశాలపై దృష్టిసారించాలని సచివాలయాలలో రికార్డులు పూర్తి అప్‌డేట్ చేసి వుండాలని, ఫీవర్ సర్వే, సిఆర్ యాప్, ఇతర సర్వేలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న ఉపాధి పనులను పర్యవేక్షణ చేయాలని, వేతనదారుల మస్తర్లు పరిశీలన చెయాలని, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పర్యవేక్షణ బాధ్యతలు సక్రమంగా తీసుకునేలా చర్యలను చేపట్టాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కొరటాం, లోచర్ల, పణుకువలసలలో త్వరలో నిర్వహణ జరుగుతోందన్నారు. లబ్దిదారుని యొక్క సంబంధిత సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును నిత్యం వినియోగించాలని, సిబ్బంది కార్యకలాపాలపై వెళ్లినపుడు మూమెంటు రిజిస్టర్ నందు తగు వివరాలు నమోదు చెయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి రేగు రాంబాబు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబు వల్ల సాధ్యమవుతుందని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్,మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఎస్.కోటలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుంగా దేవిబొమ్మ జంక్షన్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు, పాలభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భారీ ఎత్తున కేక్ కటింగ్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వం ఆశుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఇక దేవిబొమ్మ జంక్షన్ వద్ద సుమారు 1500 వందల మందికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసుగుపోయి ఉన్నారని రానున్న ఎన్నికల్లో మల్లి టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు. చంద్రబాబు పాలనలోనే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ ఎంపీపీ రమణాజీ, టీడీపీ సీనియర్ నాయకులు మల్లేశ్వరరావు ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండపాలెంలో భూసర్వేకి శ్రీకారం



**గరివిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** జగనన్న సమగ్ర భూసర్వేలో భాగంగా కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీలో గురువారం డ్రోన్‌ల సహాయంతో సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గరివిడి తహాశీల్దార్ టి.గోవింద్, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్ వార్డు సభ్యులు కానూరి వెకంటరమణ, మజ్జి సంతోష్, ఈశ్వరరావులు పుట్‌బాల్ మైదానంలో డ్రోన్‌ల ద్వారా సర్వే చేపట్టారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో చేపట్టిన కార్యక్రమం ప్రజలు, రైతులకు ఉపయుక్తంగా నిలుస్తుందని తహాశీల్దార్ టి.గోవింద్ పేర్కొన్నారు. పి.కుమార్, ఇతర పంచాయతీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు హెచ్చరించారు. గురువారం 38వ సచివాలయంలో 10, 32,33, 34, 35, 36,37,38 సచివాలయాల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు బాధ్యతల నిర్వహణలో సక్రమంగా పని చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన పునరుద్ఘటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాల మంజూరులో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. పౌరసేవలు అందించడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని కార్యదర్శులను ఆయన హెచ్చరించారు. రికార్డుల నిర్వహణలోను, సిటిజన్ చార్టర్ అమలులోను ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావుతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతీకి ఏరువాక కేంద్రం



**మక్కువ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మక్కువ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరువాక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం విజయ నగరం ఏరువాక కేంద్రం వారు గురువారం నాడు స్థానిక గ్రామపంచాయతీ సర్పంచులకు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త కె లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అందుబాటులో ఏరువాక కేంద్రాలు ఉంటాయని తెలిపారు. రైతు సందేహాలు నివృత్తి కొరకు కిసాన్ సారధి అనే వెబ్ లాండ్ లో రిజిస్టర్ కావాలని రైతులకు సలహాలు సూచనలు నేరుగా వారి మొబైల్ పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ షణ్ముఖరాజు గ్రామ సర్పంచులు అభ్యుదయ రైతులు రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



**గజపతినగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని సీతారాంపురం గ్రామ సమీపంలో కుక్కలు జరిపిన దాడిలో గురువారం ఒక జింక మృతి చెందింది అటవీ శాఖ అధికారుల వివరాలు ప్రకారం, గ్రామ సమీపంలో కుక్కల సమూహానికి చుక్కల జింక కనబడటంతో దానిని వెంబడించాయి. ఈ క్రమంలో సమీపంలో గల కంచెను జింక ఢీకొనడం ఆ వెంటనే కుక్కలు దాడి చేయడంతో జింక మృతి చెందింది .ఈ మేరకు సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. జింక మృతదేహాన్ని పరిశీలించారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



**గజపతినగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గత ఆరు రోజులుగా వివిధ రూపాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించిన స్థానిక అగ్ని మాపక కేంద్రం సిబ్బంది గురువారం ముగింపు కార్యక్రమం ఘనంగా చేపట్టారు. అగ్నిమాపక అధికారి ఎం.ఎస్.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో స్టేషన్ ప్రాంగణంలో వ్యాపారస్తులు, కళ్యాణ మండపం, ఆసుపత్రుల నిర్వాహకులు, పాఠశాలల యాజమాన్యాలకు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై అవగాహన సదస్సు చేపట్టారు. అగ్నిమాపక పరికరాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ పరికరాల ఉపయోగాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ప్రాధాన్యత తెలపాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** చిరుధాన్యాల ప్రాధాన్యత తెలియ జేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి డా.కె.ఎస్. జవహర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాల ప్రాధాన్యత తెలియజేయుటకు కలెక్టరు కార్యాలయంతో పాటు వివిధ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం, వివిధ కార్యక్రమాల్లో ప్రధానంగా వినియోగించడం చేయాలని తద్వారా ప్రజల్లోకి సమాచారం వెళుతుందన్నారు. మే 31 నాటికి గృహాల నిర్మాణంలో సాధ్యమైనంత ఎక్కువ ప్రగతి సాధించాలని ఆయన అన్నారు. గృహ నిర్మాణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేయడంలో పార్వతీపురం మన్యం జిల్లా మంచి ప్రగతి చూపిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే శంబంగి జన్మదిన వేడుకలు



**బొబ్బిలి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకులకు నియోజక వర్గస్థాయి అన్ని కార్యాలయాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కోలాహలం మధ్య ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేయడానికి జనం తెగబడ్డారు.బొబ్బిలి ఆర్‌డిఓ శేషశైలజ ప్రత్యేకంగా తహాశీల్దార్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం అనంతరం గిరిజన గ్రామాలకు చెందిన 18మంది గిరిజనులకు భూమి పట్టాలు పంపిణీ చేశారు. తహాశీల్దార్ కార్యాలయం ఉద్యోగులంతా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.బొబ్బిలి డిఎస్పీ మోహనరావు, సిఐ నాగేశ్వరరావు, డాక్టర్లు గేదల శశిభూషనరావు,గుల్ల రామనరేష్,స్థానిక ఆర్టీసీ కూడలిలో చర్చిసెంటర్, బజారు కూడలిలో రెడ్డి దామోదరరావు ఆధ్వర్యంలో మూడువేల మజ్జికప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, వైస్‌చైర్మన్ మురళీకృష్ణారావు, గోలిగాని రమాదేవి, చోడి గంజి రమేష్‌నాయుడు, కింతలిశ్రీనివాసరావు, శంబంగి వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపిదే విజయం



**దత్తిరాజేరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎవరు అధైర్య పడవద్దని టిడిపి కార్యకర్తలకు మండల పార్టీ నాయకులు. పెద్దింటి మోహన్ అన్నారు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మానాపురంలో తెలుగుదేశం నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఒక ఉత్తమమైన రాజకీయ.నాయకుడుగా పేరు సంపాదించుకున్నాడు పరిపాలన విధానంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాకుండా భారతదేశానికి ఆదర్శంగా నిలిచారు ప్రస్తుతం రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల్లో కూరికుపోయిందిన్నారు ఏ ఒక్క పెండింగ్ పనులు పూర్తి కాలేదన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని నీతి నిజాయితీగా పనిచేసిన నాయకుడు చంద్రబాబు అని భవిష్యత్తులో పిల్లలకు యువతకు భరోసా ఇచ్చే నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 21 ఏప్రిల్ 2023

### ఖాదర్ బాబా దర్బార్..

## ఇఫ్తార్ విందులో అశోక్ గజపతి



**విజయనగరం, ఏప్రిల్ 20 (ప్రభాత వార్త) :** పవిత్ర రంజాన్ మాస ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో నిర్విరామంగా నిర్వహిస్తున్న ఇఫ్తియార్ లంగర్ 28వ రోజు గురువారం కూడా ఘనంగా జరిగింది. కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు ఖాదర్ బాబా దర్బార్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సూఫీ సద్గురు సెహన్షా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ ఔలియా బాబా వారి తనయులు, దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డీ.ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) దర్బార్ సంప్రదాయం ప్రకారం అశోక్ గజపతిరాజుకి సాదర స్వాగతం పలికారు. దర్బార్‌లోని ఖాదర్ బాబా ధ్యాన మందిరాన్ని అశోక్ గజపతి దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అశోక్ గజపతి తన చేతుల మీదుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దుల నరసింగరావు, ప్రసాదుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు అశోక్ గజపతి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కుల, మత, వర్గ విభేదాలకు అతీతంగా ఖాదర్ దర్గా, దర్బార్ శాంతి సామరస్యతలకు చిరునామాగా నిలుస్తోందన్నారు. ధర్మకర్త ఖలీల్ బాబు సేవలను కొనియాడారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.

## నిత్య కృషీవలుడు చంద్రబాబు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నిత్య కృషీవలుడు, నవ్యాంధ్ర నిర్మాత, తెలుగుదేశం అధినేత, నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని, రాష్ట్రాభివృద్ధికి దిశా నిర్దేశం చేయాలని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అభిలషించారు. ఈమేరకు చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు విజయనగరంలోని ఆమె కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సైలాడ త్రినాథ్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి దాట్ల రవిరాజు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ దేవేంద్రనాథ్(భాను), మాజీ కౌన్సిలర్ రొంగలి రామారావు, కెంగువ శ్రీను, మీసాల సూరిబాబు, సుంకరి శ్రీను,రాజు, పొన్నగంటి శంకర్ రావు, శివ,చందక సూరప్పుడు, గుప్తా, చందక రాజు, మాడుగుల భాను ప్రకాష్, చిప్పాడ మణికంఠస్వామి, బమ్మిడి లక్ష్మణ్, గౌరీ, శ్రీను, రమేష్, పైడిరాజు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు : ఎస్ఐ



**గుర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండలంలో కొండగంద్రేడు గ్రామంలో శుక్రవారం పేకాట శిబిరంపై నిర్వహించిన దాడిలో ముగ్గురును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ హరిబాబు నాయుడు తెలిపారు.సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి నిర్వహించామన్నారు. ఈదాడిలో ముగ్గురు పట్టుబడినట్లు, వారి వద్ద 6700 రూపాయిలు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తదుపరి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో తమ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా వస్త్రాలు పంపిణీ



**గజపతినగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా చేపట్టారు. తొలిత కరణం శివరామకృష్ణ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పేదలకు వస్త్రాలు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక చిన్నంనాయుడు, లంక సత్యనారాయణ, కర్రీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో.. :** తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఏ.నాయుడు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కె.ఎ.నాయుడు కేక్ కట్ చేసి అధినేత చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బండారు బాలాజీ, రాష్ట్ర నాయకులు పివివి గోపాల రాజు, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు, వేమల చైతన్య బాబు, వైకుంఠం ప్రదీప్ కుమార్ రూమ్కాన అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సేవలు రాష్ట్రానికి అవసరం

### మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్



**జామి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు రాష్ట్రాల ప్రజలకి దేశానికి ఎంతో అవసరమని డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ అన్నారు చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు వేడుకలు జామి మండలం అట్టాడ బి.ఎస్.ఆర్. ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకి అందచేశారు అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుగు ప్రజల ముందుకు తెచ్చిన గొప్ప నాయకుడని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గొప్ప పరిశ్రమలు,నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజలకి అందచేసారని అన్నారు, 73 సంవత్సరాల వయసులో కూడా తెలుగు జాతి అభ్యున్నతికోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు, చంద్రబాబు నాయుడు ఆరోగ్యం మరింత బాగుకోసం కోసం వృద్ధులు ఆశీర్వదించాలని కోరారు,పేద ప్రజలకు అందుబాటులో నిరంతరం భోజనం ఉండాలనే అన్నా కేంటీన్లు ఏర్పాటు చేశారని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలు చంద్రబాబు నాయుడు కి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలిదిండి పాణిరాజు,పల్లి భాస్కరరావు, కాయితాల సత్యనారాయణ, పడాలచిన్నారావు, కొర్నన అధిబాబు,పిన్నింటి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

Change my name from PANCHADI CHITTAMMA (old Name) to PANCHADI SAROJINI (New Name) hence forth I am being called as PANCHADI SAROJINI (New name) W/o PANCHADI VENKATA RAMANA for all purpose.

# 500 మంది మహిళలకు చీరలు పంపిణీ



**కొత్తవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలో శృంగవరపుకోట నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆమె సుమారు 5 00 చీరలు పంపిణీ చేసారు. అనంతరం ఆమె ఆదేశాలు మేరకు కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ్యాంధ్రా నాయకుడు, విజనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగా కొత్తవలస మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు, కొత్తవలస మండలంలోని వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు, కార్యకర్తలకు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, భారీగా బాణాసంచాలు కాలుస్తూ పండుగలా నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టీడీపీ విశాఖ పార్లమెంట్ కార్యానిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

## ఏఎన్ఎం విశాలాక్షి



**వంగర, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పాల్గొన్న వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ ద్వారా మందులు సరఫరా చేయడం జరిగింది. ఎండ తీవ్రత ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వీటితోపాటుగా నీళ్లు, మజ్జిగ, పళ్ళ రసాలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని ఏఎన్ఎం సాసుబిల్లి విశాలాక్షి తెలిపారు. ఇందులో ఆశ వర్కర్లు సత్యవతి, మరియమ్మ గ్రామ వాలంటీర్లు ఫీల్డ్ అసిస్టెంట్ బొత్స అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా ముగింపు అగ్నిమాపక వారోత్సవాలు



**సాలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న అగ్ని మాపక కేంద్రం వద్ద గురువారం ఉదయం ఎస్ఎఫ్ఓ పి.పైడిరాజు అధ్యక్షతన ముగింపు అగ్నిమాపక వారోత్సవాలు ఫైర్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. దీనికి డాక్టర్ పిల్లి దిలీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు అగ్ని ప్రమాదాలు విపత్తుల నుండి ఆస్తులను, ప్రజలను రక్షిస్తున్న అగ్నిమాపక సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. ఎస్ఎఫ్ఓ పైడిరాజు మాట్లాడుతూ ఫైర్ సిబ్బంది ఫైర్ వెహికల్ సహాయంతో అగ్నిప్రమాదాలలో ఎలా మంటలను అదుపుచేస్తారో వివరిస్తూ అలాగే పెట్రోల్‌బంక్ , సినిమా థియేటర్లో,షాపింగ్ మాల్స్ లో, కళ్యాణ మండపాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఫైర్ సిబ్బంది సింహాచలం,సీతారాం, ప్రకాష్, లారీ అసోషియన్ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి పీఎంజెవై హెల్త్‌కార్డులు చేయించాలి



**సంతకవిటి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలో సీతారాంపురం సచివాలయంలో గురువారం ఎంపీడీవో రఘునాథ చారి సచివాలయం స్టాఫ్ అందరికీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పీఎంజెవై హెల్త్‌కార్డులు చేయాలన్నారు. నాడు-నేడు వర్క్స్ ను పరిశీలించడం జరిగిందన్నారు. హౌస్ డే ప్రోగ్రాం చేయించడం జరిగింది. స్పందన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నవారు గ్రీవెన్స్ కిలో సమస్యలు పరిష్కరింపబడతాయన్నారు. కొత్తగా ప్రధాని మోడీ పెట్టిన పథకం ఎవరైతే అర్హులున్నారో వాళ్ళందరికీ అందేటట్లు చూడాలన్నారు. ముదురు గ్రామంలో సచివాలయం సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ వాలంటీర్లు అందరికీ నియమిక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు.

# గులిచోడి సాగు విధానం అద్భుతం



**పాచిపెంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** చోడి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే గులిచోడి సాగు విధానం ఒక అద్భుతమని వ్యవసాయ అధికారి కె. తిరుపతిరావు అన్నారు. మండలంలో గురువారం కేసలి గ్రామంలో రైతు మీసాల మోహనరావు ప్రకృతి సేద్య పద్ధతులలో సాగు చేస్తున్న గులి చోడి పంటను ఆయన పరిశీలించారు. గ్రామ రైతులందరూ ముందుగా ఈ పద్ధతిని చూసి అవహేళన చేశారని కానీ ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్న పంటను చూసి తమందరం ఇదే పద్ధతిని అనుసరిస్తామని అంటున్నామని తెలిపారు. సాంప్రదాయ చోడి పంట సాగు విధానం కంటే ఈ పద్ధతి ద్వారా రెట్టింపు దిగుబడులే వచ్చే అవకాశం కనిపిస్తుందని పంట చాలా ఆరోగ్యంగా ఉందని తెలిపారు. రైతు మీసాల మోహన్‌రావు మాట్లాడుతూ తాను ఫిబ్రవరి 11న అడుగున్నర దూరంలో ఒక్కొక్క మొన మాత్రమే నాటాలని 20 రోజులకు, 40 రోజులకు రెండుసార్లు గొప్పు తవ్వించి ఎకరానికి 200 లీటర్ల చొప్పున ద్రవ జీవ అమృతం వేయించానని మధ్యలో ఒకసారి నీమాస్త్రం, పేడ మూత్రం ఇంగువ ద్రావణం పిచికారి చేశానని ఎలాంటి చెడుపేడలు ఆశించలేదని రైతు తెలిపారు.ఎలాంటి ఎరువులు గాని పురుగు మందులు గాని వెయలేదని కేవలం ప్రకృతి సేద్య పద్ధతుల ద్వారా మాత్రమే పండించానని చిరుధాన్యాల సాగుకు ప్రకృతి సేద్య పద్ధతులు ఖర్చును తగ్గించి దిగుబడిని పెంచుతాయని నమ్ముతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**మెంటాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మెంటాడలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుక ఎంతో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుక సందర్భముగా ముందుగా కేక్ కట్ చేసి అనంతరం దుర్గాదేవి గుడిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చలుమూరి వెంకటరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తన పదవి కాలమంతా ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం శ్రమించిన ప్రజా నాయకుడన్నారు. రాబోవు తరాల భవిష్యత్తుకు బాటలు వేయగలిగిన నాయకుడని కేవలం రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం ఇష్టపడిన విజన్ కలిగిన నాయకుడని కొనియాడుతూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త ప్రతి అభిమాని సైనికులు వలె పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు గురు నాయుడు, సాలూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎంపీటీసీ రెడ్డి ఎర్నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండ్రంకి సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ చొక్కాకు సన్యాసి నాయుడు జి.టి. పేట హైస్కూల్ చైర్మన్ వెన్నెల స్వామి నాయుడు కొరిపిల్లి అప్పలరాజు తాడ్డి తిరుపతి తెలుగు రైతు పోరిపిరెడ్డి శ్రీనివాసరావు, యువసేన అధ్యక్షులు గెద్ద కాశీ విశ్వనాథ్, కుంచి వెంకటరమణ, దగ్రుఅనిల్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరం


## టీడీపీ యువనేత గొంప



**శృంగవరపుకోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతైనా అవసరం ఉందని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నియోజకవర్గంలోని ఐదు మండలాలు నుంచి భారీ ఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు కలిసి నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్.కోటలో ఆర్కే ఫంక్షన్ హాల్లో టీడీపీపార్టీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో యువనేత గొంపక్రిష్ణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు పాలనకోసం ఎదురుచూస్తున్నారని రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని ధనార్జనే ధ్యేయంగా నాయకులు పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాని అన్ని రంగాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగంతో యువత భవిష్యత్ కోల్పోయిందని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా నిర్వహించిన బైక్ ర్యాలీలో నియోజకవర్గంలో సుమారు రెండు వేలమందితో బైక్ ర్యాలీనిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాలు నుంచి భారీఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదిరోజుల వరకు సస్పెన్షన్ ఎత్తివేసే ప్రసక్తే లేదు!

## కమీషనర్ శ్రీరాములునాయుడు స్పష్టీకరణ



**విజయనగరం, కార్పొరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల సస్పెండ్ అయిన ఆరుగురు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల సస్పెన్షన్‌ను ప్రస్తుతం ఎత్తివేసే ప్రసక్తే లేదని నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీరాములునాయుడు స్పష్టం చేశారు. సస్పెండైన కార్యదర్శులు గురువారం కమీషనర్ శ్రీరాములునాయుడు కలిశారు. తమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్నామని, ఎఫ్ఆర్ఎస్ నమోదులో జాప్యం జరగడం వల్ల విధులకు హాజరు కాలేనట్లు భావిస్తున్నారని, నిజానికి రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్నామని వారు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఇక నుంచి రెగ్యులర్‌గా బాధ్యతలను నిర్వహించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్‌ను కూడా నమోదు చేసుకుంటామని వారు తెలియజేశారు. దీనిపై స్పందించి కమీషనర్ శ్రీరాములునాయుడు మీ ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ నివేదిక ఇచ్చినట్లయితే సస్పెన్షన్ ఎత్తివేతను పరిశీలిస్తామన్నారు. అయితే ఈ ప్రక్రియ పదిరోజుల తరువాత మాత్రమే చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# సబ్ డివిజన్‌లో ప్రత్యేక డ్రైవ్.. 243 కేసులు నమోదు

## – డిఎస్‌పి కృష్ణారావు వెల్లడి



**వీరఘట్టం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో జరుగుతున్న టువంటి ప్రత్యేక డ్రైవ్‌లో గత 6 రోజులుగా పాలకొండ సబ్‌డివిజన్ పరిధిలో 243 కేసులు నమోదు చేసినట్లు డిఎస్‌పి జి.వి.కృష్ణారావు గురువారం విలేకర్లకు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్నటువంటి వారిని మరియు త్రాగి వాహనాలు నడుపుతున్న వారిని అదుపు చేయడానికి చేస్తున్నటువంటి ఈ ప్రేత్యక డ్రైవ్‌లో మొత్తం 231 ఓపెన్ డ్రింకింగ్ కేసులు మరియు 12 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని డిఎస్‌పి కృష్ణారావు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగిన వారిపై త్రాగి వాహనాలు నడిపే వారిపై మైనర్ డ్రైవింగ్ చేసిన వారిపై, పత్రాలు సరిగా లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు.

# రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లు



**రాజాం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన సందర్భంగా రాజాం పట్టణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారుగా మూడు మండలాలకు చెందిన 76 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొని ప్రాణదాతలు అయ్యారు. కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజాం టిడిపి ఇన్చార్జి కొండు మురళీమోహన్‌ని గెలిపించి చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇస్తామని తెలియజేశారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే

# రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి



**రామభద్రపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల, పార్టీ అధ్యక్షులు విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం జరిగాయి. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వంద జన్మదినం వేడుకలు జరుపుకోవాలని కోరారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. ముఖ్యంగా యువతకు ఈ ప్రభుత్వం చాలా అన్యాయం చేసిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందాలంటే సైకో ముఖ్యమంత్రిని గద్దె దింపాలని కోరారు. అలాగే 40 సంవత్సరాలుగాతెలుగుదేశం పార్టీ కి సేవలందిస్తున్న కార్యకర్తలు మామిడి వలస కు చెందిన చిన్ననాయుడు, గొల్లవీధికి చెందిన సెనగల నారాయణస్వామి, ఎల్లప్పరావును ఘనంగా సత్కరించారు. అలాగే మండల కేంద్రంలో పెద్దపెల్లి వీధికి చెందిన పెద్దపల్లి శ్రీను, కురాకుల వెదకు చెందిన గణపతి లు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ పండుగ వేసి చేరారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఎంపీటీసీ వసంతల తిరుపతిరావు, తెలుగు యువత అధ్యక్షులు ముళ్ళ రాంబాబు, అధికార ప్రతినిధి బె వ ర చిన్నారావు, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బి సీతారాము, నరసాపురం సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ కనిమెరక వెంకటి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్ర బాబునాయుడు జన్మదిన వేడుకలు

**గుర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం జాతీయపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడ గ్రామ నాయకులు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్ గుజ్జంగివలస గ్రామములో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు చనమల్ల మహేశ్వరావులు ప్రారంభించారు. నియోజక వర్గ ఐటీడిపి అధ్యక్షుడు నాగుల పల్లి నారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి కార్యక్రమం చేయడం చాలా మంచి కార్యక్రమంఅని దాసరి శివప్రసాద్ ను అభినందించారు. ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు ఎన్నో చేసి ప్రజలలో మంచి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. అలాగే కెల్ల జంక్షన్ వద్ద కెల్ల గ్రామ టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. గూడెం గ్రామంలో టిడిపి కార్యకర్తలు టిఎన్ టియుసి ఉపాధ్యక్షుడు రౌతు రమణ, విశాఖ డైరీ అద్యక్షుడు డి.రమణ, రెడ్డి సూర్య నారాయణ, తోట పైడి నాయుడు ఉపాధి కూలీలకు డ్రింకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు 2024లో రాష్ట్రానికి చంద్రబాబు సిఎం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు జరుపుకున్నారు.

# అశోక్ బంగ్లాలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**విజయనగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టీడీపీ పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సేవ కార్యక్రమంలో భాగంగా డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకునే నిమిత్తం రూ.62,000 పార్టీ నాయకుల ద్వారా పాఠశాల యాజమాన్యానికి ఇచ్చారు. కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

**జొన్నవలసలో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా జొన్నవలస గ్రామంలో పార్టీ నాయకులు రాజేష్ ఆధ్వర్యంలో 470 మంది ఉపాధి హామీ కూలీలకు లస్సి, బిస్కెట్ ప్యాకెట్‌లను పంపిణి చేశారు.

# కాంగ్రెస్ చలో విజయవాడ పోస్టర్స్ ఆవిష్కరణ



**విజయనగరం టౌన్, ఏప్రిల్20 (ప్రభాత వార్త) :** ఈనెల 24న జిల్లా కాంగ్రెస్ పార్టీ చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేసారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీకి మద్దత్తుగా పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో చేపట్టనున్న విజయవాడ మహాసభకు సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ మార్చి 23న సూరత్ హైకోర్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు విషయంలో ఆయనకు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అదేవిధంగా పై కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం కోసం రెండు నెలల సమయం ఉన్నప్పటికీ బిజెపి దుర్మార్గమైన బుద్ధితో పార్లమెంట్ అనర్హత వేటువేయడంపై దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 24న ఎఐసిసి, పిసిసి అధ్యక్షులు ఆదేశాల మేరకు జంకానగర్, గాంధీ నగర్ మీదగా పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించబడుతున్న మహాసభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

# అశోక్ గజపతిరాజు సెల్ఫీ ఛాలంజ్



**విజయనగరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దృష్ట్యా చెల్లూరు గొట్లం బైపాస్ రహదారిని గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో సుమారు రూ. 450 కోట్లతో 17.2 కిలో మీటర్ల దూరం రహదారి నిర్మాణం చేయడం జరిగిందని, దీనివల్ల ప్రజలకు ఎంతో సౌకర్యం కలిగిందని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య చాలావరకు పరిష్కారమైనట్లు భావిస్తున్నాని అశోక్ గజపతి రాజు అన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. కానీ 4 సంవత్సరాలు దాటుతున్నా ఈ ప్రభుత్వం ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేసిన్నట్టు కనిపించడం లేదన్నారు. ఈ విషయం అందరికి తెలుసన్నారు. ఇటువంటి పరిస్థితుల నుంచి ప్రజలు విముక్తి కలిగిస్తారని నమ్ముతూ ఆరోజు కోసం మేమంతా ఎదురుచూస్తున్నామని అశోక్‌గజపతి రాజు అన్నారు. అలాగే విజయనగరం మున్సిపాలిటీకి చెందిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్‌ను ద్వారపూడి గ్రామంలో కొండపై గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దానిద్వారా సంవత్సరానికి సుమారు 15 లక్షల యూనిట్‌లు ఉత్పత్తి అయ్యేదన్నారు. ఇది ప్రజలకు ఎంతో మేలుచేసే అంశమన్నారు. అటువంటి ప్రజా సౌకర్యాలను ఇలా ధ్వంసం చేయడం బాధాకరమని అశోక్ గజపతి రాజు ఆవేదన వ్యక్తం చేసారు.

# పేదలకు భారం బిజెపి ప్రభుత్వం



**జియ్యమ్మవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు, పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు కల్పిస్తుందని సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు విమర్శించారు. నరేంద్ర మోడీని గద్దెదించుదాం దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన దేశ రక్షణ ప్రచారభేరి యాత్ర గురువారం కురుపాం సంతలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు కొల్లి గంగు నాయుడు, ఎం .శ్రీనివాసరావు, జి. సూరయ్య గిరిజనులు వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# నెలాఖరులోగా ఆస్తిపన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేటు

## – అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావు



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్ను, ఖాళీ స్థలాలప పన్నును ఈ నెలాఖరులోగా చెల్లించి ఐదుశాతం రిబేటు పొందాలని అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి. ప్రసాదరావు కోరారు. రెండు అర్థసంవత్సరాల పన్నును ఒకేసారి చెల్లించిన వారికి మాత్రమే ఐదుశాతం రిబేటు వర్తిస్తుందని చెప్పారు. గురువారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఐదుశాతం రిబేటును ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ మాసాంతరం తరువాత మే,జూన్ నెలల్లో పన్ను చెల్లిస్తే ఎంతమేరకు పన్ను ఉంటే ఆ మేరకు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. జులై నుంచి వడ్డీతో సహ ఆస్తిపన్ను చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అందువల్ల ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రిబేట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇందుకోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పన్ను చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు. సచివాలయాల్లో కూడా పన్ను చెల్లించవచ్చని ఆయన తెలిపారు.

# ఎప్పుడు ఎన్నికలు వచ్చిన చంద్రబాబే సీఎం

## – శత్రుచర్ల విజయరామరాజు జోస్యం



**కురుపాం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చిన తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అవటం ఖాయమని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. గురువారం చినమేరంగిలో శత్రుచర్ల నివాసంలో ఘనంగా నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.మొదటగా విజయరామరాజు,కురుపాం నియోజకవర్గ తేదేపా ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరిలు కేక్ కట్ చేసి కార్యకర్తల నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తే.దే.పా ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి మాట్లాడుతూ అధినేత జన్మదినాన్ని అశయ సాధన కోసం కార్యకర్తలు కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. యం.యల్.సి విజయరామరాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మరలా ఎన్నికలు ఎప్పుడు వచ్చినామరలా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని చెప్పారు. అందుకోసం ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం చేయడం కోసం సైనికులవలే కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు. అలాగే కురుపాం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు కురుపాం నియోజక వర్గ ఇంచార్జ్ తోయక జగదేశ్వరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కురుపాం మండలం కన్వీనర్ కళిసెట్టి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, తెలుగు మహిళ వెంపటపు భారతి, కళావతి, జానకీ, కలిశెట్టి శ్రీను, ఆకుల రమేష్, చంటి, సాయి, నరేష్, దాసు, బోటు గౌరి, పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌కి చెందిన ఫార్మసేయుటికల్ సైన్సెస్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవాశిబిరాన్ని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సేవా స్ఫూర్తిని మెరుగుపరచడానికి ఈ శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. దత్తత తీసుకున్న రెల్లివీధి సమీప ప్రాంతంలో 7 రోజుల పాటు శ్రద్ధతో సేవా కార్యక్రమాలు చేయాలి అని పిలుపునిచ్చారు. (ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ) ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.యస్ హరనాథ్ మాట్లాడుతూ దేశంలోనే ఎన్ఎస్ఎస్ ద్వారా యువత చాలా సేవా కార్యక్రమాలు చేస్తుంది. ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా ఎన్ఎస్ఎస్ నుంచి ఎన్నో జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొన్నారు అని తెలియజేశారు.) ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధికారి డా.పి శైలజ మాట్లాడుతూ 7 రోజుల 7 కార్యక్రమాలు నిర్వహించడానికి తగినవిధంగా విరించారు. ఇంకా ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ ప్రత్యేక సేవా శిబిరంలో మొదటి రోజుగా మొక్కలు నాటే కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ జి గిరిజా శంకర్, ప్రొ. వి గిరిజాశాస్త్రి, డా. కె ఈశ్వర్‌కుమార్, డా. ఎ క్రిష్ణమంజరి పవార్, డా.ఎమ్ మురళీకృష్ణకుమార్, డా. కె సంతోష్ ఆరుణ్‌కుమార్, డా ఎమ్ సంజయ్ సమంత్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాక్షస పాలన పోవాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలి

జగదాంబ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ఈ రాక్షస పాలన పోవాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సిఎంగా రావాల్సిందేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 11వ వార్డులో వార్డు ఇన్‌చార్జి మేకా సత్యకిరణ్, వార్డు అధ్యక్షుడు పివి వసంతరావు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను సీతమ్మధార ఆంజనేయస్వామి ఆలయం ఆర్చి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 70 మంది చంద్రబాబునాయుడు అభిమానులు రక్తదానంచేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వసంతరావు, సత్యకిరణ్‌లు కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల ఆర్‌విరమణ, జె.హేమ, శ్రీలక్ష్మి, ఆవల శ్రీనివాస్, వెల్లంకి కృష్ణ, నాయుడు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చెరువులపై.. చర్యలేవి

### నోటీసులకే పరిమితమైన అధికారుల చర్యలు



పాయకరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

నిబంధనలకు విరుద్ధంగా పాయకరావు పేటలో ఇష్టానుసారంగా త్రవ్వేసిన చేపలు, రొయ్యల చెరువుల విషయంలో అధికారుల చర్యలు కంటితుడుపుగానే ఉంటున్నాయి. పర్మిషన్ లేకుండా తవ్విన చెరువులను తక్షణమే నిలిపివేయాల్సిన ఫిషరీస్, రెవెన్యూ అధికారులు చెరువుల త్రవ్వకం పూర్తయి అందులో సాగుమొదలయ్యేంత వరకు ఆచెరువులకు రక్షణకవచాల్లా ఉంటున్నారే తప్ప ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. లంచాలు దిగమింగిన ఫిషరీస్ అధికారులు చెరువులు తవ్విన రైతులకు అండగా ఉంటున్నారని అనేక ప్రాంతాలలో ఫిషరీస్ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల నుంచి అక్కడక్కడ అందుతున్న ఫిర్యాదుల ఆధారంగా చేసుకుని అప్పుడప్పుడు నోటీసులు ఇస్తున్నారే తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇప్పటివరకూ పాయకరావుపేటలో అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వందలాది ఎకరాల్లో చెరువులు త్రవ్వారు. వీటిపై ఎన్ని చెరువులపై అధికారులు చర్యలు తీసుకున్నారో చెప్పాలని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆక్వాచెరువుల తవ్వకాలపై పదేపదే కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ చెరువుల వల్ల తమపంటపొలాలు బీడు భూములుగా మారిపోతున్నాయని దిగాలు చెందుతున్నారు. జబీవల నామవరం రెవెన్యూపరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా జీరో అనేరైతు సుమారు 5 ఎకరాల్లో చేపలచెరువులు త్రవ్వినట్లు ప్రభాతవార్త కధనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై స్పందించిన ఎమ్మార్వో చెరువులు త్రవ్వకుండా ఆదేశాలు జారీచేసారు. అదేవిధంగా ఫిషరీస్ ఏడిని సంప్రదించగా నామవరంలో చెరువులకు తమపర్మిషన్ లేదని నోటీసులు జారీ చేశామని ప్రభాతవార్తకు చెప్పారు. నోటీసులు జారీచేసి సుమారు 10 రోజులు గడుస్తున్నా వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చెరువు యజమాని వార్త దినపత్రికలో వచ్చిన కథనాలతో పంచాయితీ రెవెన్యూ ఫిషరీస్ అధికారుల చుట్టూ పర్మిషన్‌కోసం తిరుగుతున్నట్లు సమాచారం. నామవరం సర్పంచ్ శివ మాట్లాడుతూ పత్రికల్లో వార్తాకథనాలు వచ్చిన తర్వాత చెరువుల పర్మిషన్‌కోసం చెరువులు త్రవ్విన వ్యక్తి తమవద్దకు వచ్చారని చెరువులు తవ్విన తరువాత పర్మిషన్‌కు రావడంతో పర్మిషన్ ఇవ్వలేదని సర్పంచ్ శివ చెప్పారు. ఫిషరీస్ ఏడి విజయకృష్ణను ప్రభాతవార్త పలుసార్లు ఫోన్, వాట్సప్ ద్వారా ప్రయత్నించగా ఆయన కనీస స్పందనలేదు. నోటీసులు ఇచ్చినా స్పందించని ఆక్వా చెరువు తవ్వకందారులకు కొరడా ఝుళిపించే అధికారం అధికారులకు ఉన్నప్పటికీ అధికారులు అవినీతి మోచేతినీళ్ళు తాగడం వల్ల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గం పరిధిలోగల ఆరిలోవ పలు ప్రాంతాల్లో ఘనంగా జరిపారు. 10వ వార్డులో.. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిపారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు.



12వ వార్డులో.. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో 73వ చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ దశ దిశ మారాలంటే 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సన్యాసిరావు తెలిపారు. అనంతరం పాదచారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, ఏడువాడ సన్యాసిరావు, గాది సత్యం తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో .. వార్డు అధ్యక్షులు పాతికోటి ధర్మారావు ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆరిలోవ పలు ప్రాంతాల్లో ఘనంగా జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు తురకపు బాలస్వామి, పడిసేల శ్రీను, ఒకెట్టి గురుమూర్తి, పట్టా సూకరాజు, సంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్'

ఆరిలోవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



జీవిఎంసీ 9వ వార్డు పరిధిలోగల సంజయ్‌గాంధీకాలనీ, భగవాన్‌దాస్ కాలనీలో గురువారం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల ఆదేశాలు మేరకు వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి దానుప్రాస్తి ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అడిగితెలుసుకున్నారు. లబ్దిదారులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ప్రజలకు అడిగి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో 1, 34 సచివాలయం పరిధిలో కన్వీనర్ మారిశెట్టి నాగేశ్వరరావు వాలంటీర్స్ మరియు గృహ సారధులతో కలిసి సీర అనంత్, కుమార్ మాస్టర్, త్రినాధ్, ఎస్. లక్ష్మీ, బంగారు నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు అధారిటీ, జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థ సంయుక్తంగా సిబిఆర్ఎన్‌పై శిక్షణా కార్యక్రమం ముగింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



విశాఖ పోర్టు అధారిటీ జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థ సంయుక్తంగా సిబిఆర్ఎన్‌పై నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. పోర్టు మానవ వనరుల అభివృద్ధి విభాగం కేంద్రంలో (టిఎం కార్యాలయం) జరిగిన కార్యక్రమానికి చైర్మన్ టికె రామచంద్రన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యా ఈనెల 18న ప్రారంభించారు. గురువారం విపత్కర పరిస్థితులపై ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్‌తో శిక్షణా కార్యక్రమం ముగిసింది. శిక్షణలో భాగంగా పోర్టులలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ముఖ్యంగా కెమికల్ బయోలజికల్ రేడియోలాజికల్ న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) దాడులు జరిగిన సమయంలో వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఎన్డిఎం ఎ ,డిఆర్డివో, బార్క్ వంటి సంస్థల నుంచి వచ్చిన నిపుణులు పోర్టు అధికారులకు, వైద్యులు, సీఐఎస్ఎఫ్, సిపిపి, బివోటి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ మాట్లాడుతూ ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సరైన ప్రణాళిక శిక్షణ అవసరమని అన్నారు. శిక్షణలో భాగంగా ఆపరేషన్‌లో ప్రాంతంలో మాక్ డ్రిల్‌ను నిర్వహించారు ఎన్డిఆర్ఎఫ్ ఫైర్ విభాగం పోర్టు ఇతర స్టేక్ హోల్డర్స్ ఈ మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు. ఇందులో అత్యవసర సమయంలో వ్యవహరించాల్సిన విధానం ఫైర్ కంట్రోల్ సిస్టమ్ సెర్చ్ మరియు రెస్క్యూ ఆపేరేషన్ వంటివి నిర్వహించారు.



## చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహణ



విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ 75వ వార్డు ముసలినాయుడు పాలెం గ్రామంలో నివసిస్తున్న ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్నారు. ఈ శివలక్ష్మీ (29) భర్త రెండేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు, దుర్గా మిత్రణందన్ (9) తర్వికసాయి (6) వీరు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పల్లా శ్రీనివాసరావు వారికి మనోధైర్యం చెప్పి పిల్లల ప్రాధమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు అవసరమయ్యే ఖర్చులను మొత్తం భరించి వారిని దత్తత తీసుకున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఉదయం పార్లమెంట్ అధ్యఓఉలు బుద్ద నాగజగదీశ్వరరావు,ప్రధానకార్యదర్శి లాలం కాశీనాయుడుపట్టణ శాఖఅధ్యక్షులుడాక్టర్ కెకెవిఎ నారాయణరావు ఆధ్వర్యంలో భారీస్థాయిలో చంద్రబాబు జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీస్త్రీలకు, హాస్పిటల్‌సిబ్బంది నర్సులకు శానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి బుద్దనాగజగదీష్‌చేతుల మీదుగా రోటిప్ల, పండ్లు పంపిణి చేసారు. అనంతరం శ్రీనూకాంబికా అమ్మవారు దేవాలయంలో చంద్రబాబునాయుడు పేరుతో ప్రత్యేక పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. చంద్రబాబుకు శుభంకలగాలని 2024లో ముఖ్యమంత్రిగా అమ్మవారు ఆశీర్వదించాలని,ఆరోగ్యంగా ఉండే విధంగా దీవించి రాష్ట్ర ప్రజలకు జగన్‌రెడ్డి నరహంతకపాలన పోయి ప్రజా సంక్షేమాన్ని ప్రజల భవిష్యత్ నా బాధ్యతగా గుర్తించిన చంద్రబాబునాయుడుకు అమ్మవారుచల్లగా చూడాలని తల్లిదీవించాలని నాగజగదీష్ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. 11 గంటలకు పార్లమెంట్ కార్యాలయంలో కెక్ కటింగ్‌చేసి 73 సంవత్సరాలు వేడుకలను నినాదాలతో చప్పట్లు చరుస్తూ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి నారాలోకేస్ నాయకత్వం వర్ధిల్లాఇ నినాదాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, మాదంశెట్టి నీలాబాబు, బొడ్డేడ జోగినాయుడు, ధనాల కాస్లి చౌదరి, అక్కిరెడ్డి రమణబాబు,నందిని చినబాబు, పల్లెల నాగేశ్వరరావు, రొంగలి సూరిబాబు,రేఖ రమణమూర్తి, మల్లగణేష్, కుప్పిలి జగన్‌కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, అండిబోయిన శేషు, విల్లూరి రమణబాబు, కర్రి మల్లేశ్వరరావు, పొలిమేర నాయుడు, దూలం ప్రసాద్, కోట్నిరాంబాబు, కాండ్రేగుల ముకుందమల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ గ్రామాన వాడవాడలా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా అనకాపల్లి పట్టనంలో వివిధచోట్ల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో జరిగిన వేడుకలలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపిఇన్‌చార్జి పీలాగోవింద సత్య నారాయణ ఆల్గొని పార్టీశ్రేణులతో కలిసి కేక్‌కట్‌చేసి చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీస్త్రీకు, రోగులకు, పండ్లురొట్టెలను పంపిణిచేశారు. అనంతరం శ్రీసత్యసాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు కోర్టుఎదురుగా రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళసురేంద్ర ఆధ్వర్యంలో, విజయరామరాజుపేటలో టిడిపి విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షుడు నాదముని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని (మజ్జిగను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబు, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస ఎంకె జోగినాయుడు, బొద్దపూప్రసాద్, ఆళ్ళ రామచంద్రరావు, సాలపు మోహన్, ఆకుల నానాజీ, ఎంపిటిసి విజయ్, షేక్‌బాబర్, మారిశెట్ట శంకరరావు, తలారి కాశీనాయుడు, చందక నరసింగరావు, కోట్నిఈశ్వరరావు, వేడికృష్ణ, బాలాజీ, సావుస, కరణం కోటి, రమణ, భానుచంద్ర అఖిల్,గ్రామ టిడిపి నాయకులుకార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ కూలింగ్ డేస్‌ను ప్రకటించిన ఫ్లిప్కార్ట్

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఫ్లిప్కార్ట్ ప్రతిష్టాత్మక కార్యక్రమం సూపర్ కూలింగక్ష్ డేస్‌ను 21ఏప్రిల్ నుంచి 26వరకు నిర్వహించబోతున్నట్లు వెల్లడించింది. సూపర్ కూలింగ్ డేస్ అనేది అనుకూలీకరించిన ఆఫరింగ్ దీని ద్వారా వినయోగదారులు సెల్లర్లు బ్రాండ్లు నుంచి ఎంచుకునేందుకు సహాయపడుతుంది. ఇంధన సామర్థ్యం కలిగిన ఏసీలు, ఎమిర్ కూలర్ల బీడీఎల్సీ మోటర్స్ స్మార్ట్ ఫోన్లు రిఫ్రిజిరేటర్లు వంటి గత కొద్ది సంవత్సరాలుగా ఆదరణ పోందుతున్నాయి. విద్యుత్ బిల్లు తగ్గించుకోవడానికి, తగిన మార్గాలనూ వీటి సెలెక్ట్ టెక్ట్స్ ద్వారా వినియోగదారులు అత్యంత ఆకర్షణీయమైన రీతిలో ఎక్స్ఛేంజ్ బోనస్లు ఉచిత ఆన్ఇన్స్టాలేషన్స్ ఉచిత ఆన్ఇన్స్టాలేషన్స్, బ్యాంక్ ఫ్రీయిడ్ ఆఫర్లలను కండీషనర్లు, రిఫిజిటర్లు ఎయిర్ కూలర్ల ఫ్యాన్లపై పొందవచ్చు అని ప్రతినిధి చెప్పారు.

## 55వ వార్డులో ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



జగదాంబ, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని 55వ వార్డులో తిక్కవానిపాలెం, ఎల్లబిల్లివీధి, రెడ్డితాటిచెట్ల పాలెం, ధర్మానగర్‌లలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో కేక్‌కటింగ్, చలివేంద్రం ప్రారంభించారు. పేదలకు బియ్యం, చీరలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాలలో గంట్యాడ వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, ఎం.అప్పలనాయుడు, కొయిలాడ వెంకటేష్,కె.కోటి,బి.శ్రీకాంత్,జె.ప్రకాష్, గిరి, ఎం.దేవి,డి.వర,పి.యమున, వి.అప్పలనర్సమ్మ, ఎస్.వరమ్మ తదితరులు పాల్గొన్నారు.


## గడప గడపలో అమర్నాథ్‌కు జన నీరాజనం

అనకాపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు జన నీరాజనం లభించింది. బుధవారం అనకాపల్లి మండలం కొప్పాక కెఎన్ఆర్ పేటలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ దృష్టికి కొంతమంది వ్యక్తిగత సమస్యలు తీసుకొచ్చారు. పేదలందరికి ఇళ్ళపట్టాల పథకంలో భాగంగా కొప్పాకకు చెందిన 15 మందికి కాలేజీ కొత్తూరు అవతల ఇళ్ళస్థలాలు కేటాయించారు. ఆ ప్రాంతం తమ గ్రామానికి దూరంగా ఉండదని, అందువల్ల తాము అక్కడికి వెళ్ళలేము. అని గొలగాంలో తమకు ఇళ్ళస్థలాలు ఇప్పించమని కోరారు. వెంటనే మంత్రి అధికారులను పిలిచి ఇందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది టిట్కో కోసం డిడీలు కట్టినా ఇల్లు మంజూరు కాకపోవడంతో వారు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సచివాలయం సిబ్బంది నుంచి ఆయన ఇళ్ళ జాబితాలు తీసుకొని పరిశీలించారు. అర్హతుండి డిడిలు కట్టిన వారికి ఇళ్ళను మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందిని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. ఇదిలా ఉండగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేని కె.వెంకటరమణ తన సమస్యలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా వెంటనే అతనికిప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని మరింతగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు, గ్రామ పట్టణాల అభివృద్ధికితమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వాలుచేయలేని అభివృద్ధి జగనమోహన్‌రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు తమ ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా కొప్పాక సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్లు, కాలువలు, కల్వర్టుల పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.

## మార్టూరు, రేబాక గ్రామాల్లో గ్రామసభల నిర్వహణ



విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

బాబు జగజీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు భూములను భూసేకరణపై ఇటీవల ప్రకటించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో వచ్చిన తప్పులు సవరణలు చేయుటకొరకు సంబంధిత రైతుల వ్యక్తుల నుంచి అభ్యంతరమలను స్వీకరించుటకు గాను అనకాలపల్లి మండలంలోని మార్టూరు, రేబాక గ్రామలలో గ్రామ సభలను సంబంధిత రైతులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ.సే) వారి అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించడమైదని ఈ గ్రామసభలో రైతులు గ్రామ రెవిన్యు అధికారులు, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు ఇంజనీరింగ్ సిబ్బంది అదేవిధంగా సుజల స్రవంతి ప్రాజెక్ట్ సిబ్బందితో పాటు కె రమా మణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారు జె డి లివింగ్ స్టన్, సెప్షల్ డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యుఇన్స్పెక్టర్ కొండబాబు, భాస్కరరావు, సత్తిబాబు, ఎస్‌కె ముంతాజ్ బేగం సర్వేయర్లు దిలీప్, మాషిన్ హక్ అసిస్టెంట్ ఇంజనీర్ పైపిల్‌మెక్, విశాఖపట్నం ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో డిప్యూటీ కలెక్టర్ రమామణి మాట్లాడుతూ రైతులు తమ అభ్యంతరం లను లిఖిత పూర్వకంముగా ఇవ్వాలని అదేవిధంగా తమ ఫీల్డ్ సిబ్బందికి రైతులందరు సహకరించాలని కోరారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



అగనంపూడి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

అగనంపూడి టోల్గేట్ సెంటర్ తెలుగుదేశం పార్టీ పైలాన్ దగ్గర తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు సిబిఎన్ మిత్రమండలి గాజువాక నియోజకవర్గం ఆధ్వర్యంలో పాండ్రంగి జయరాజు నాయుడు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్టతెలుగుదేశంపార్టీనాయకులు టి.హర్షవర్ధనప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరై స్వర్గీయ ఎన్టిరామారావు విగ్రహానికి పూలమాల వేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని ఆలోచనతో ఉన్నారని, రాష్ట్రంలో జగన్‌రెడ్డి పరిపాలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసర వస్తువుల ధరలు అధికమయ్యాయని దోపిడీలు, భూకబ్జాలు అధికమయ్యాయని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎప్పుడుచంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తుందా అని ఎదురుచూస్తున్నారని, ఒక పక్క జాతీయ తెలుగుదేశం పార్టీప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ర్యాంలో పాదయాత్ర చేస్తూవివిధ ప్రాంతాలను సందర్శిస్తు అక్కడ ప్రజలు మనోభావాలు, వారి కష్టాలు, నస్టాలు ఈ ప్రభుత్వాల్లో పడుతున్న ఇబ్బందులు, ప్రజల దగ్గరికి వెళ్ళితెల్సుకుంటున్నారు. నేనున్నాను మీకు, ఎటుంటి ఇబ్బందిలేదు, రానున్నది మనచంద్రన్న ప్రభుత్వం, మీరెవరు అధైర్యపడవద్దు అని లోకేష్ బాబు హామీ ఇస్తున్నారు. అందువల్ల మనమందరం పార్టీకోసం కష్టపడి మన చంద్రన్న ప్రభుత్వాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిద్దాం తదనంతరం హర్షవర్ధన్ ప్రసాద్ చేతుల మీదుగా పేదవారికి 200 మందికి చీరలు పంపిణీ చేశారు. అగనంపూడి స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ సంబంధించిన తెలుగు మహిళలు కోలాటం ఆట, పాటలతో చంద్రబాబునాయుడు జన్మదినకేక్ కట్‌చేసి స్వీట్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్‌జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి పాండ్రంగి జయరాజు నాయుడు, నేల్లుశ్రీనివాసరావు, దేవుపల్లిసీతారం, కర్రీ ఈశ్వర రావు, మామిడి నర్సింగరావు, అందిబోయిన గురుమూర్తి, బొట్టురమణ, పసుపులేటి శ్రీనివాసరావు, ఈటి శ్రీనివాసరావు, నాయుడు, వెంకటేష్, బంధం అప్పలరాజు, జాజులక్ష్మి, విజయలక్ష్మి,బేగం, రెండు వందల మంది కోలాటం సభ్యులు, అధికసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## షేర్ ద లోడ్ పై ఏరియల్ తాజా చిత్రం

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ డిటర్జెంట్ బ్రాండ్ ఏరియల్ 2015సంవత్సరం నుంచి కూడా అర్థవంతమైన సంభాషణలను జరుపుతూనే మగవారికి భారం పంచుకోవాల్సిందిగా కోరుతూ షేర్ ద లోడ్ అంటు ప్రచారమూ చేస్తుందనీ పీ అండ్ జీ ఇండియా ఆపరేటింగ్ ఆఫీసర్ శరత్ వర్మ తెలిపారు. ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంతోపాటుగా ఇంటి పనులు సమానంగా పంచుకోవాలంటూ ఇటీవలనే సీ ద సైన్స్ షేర్ ద లోడ్ అంటూ ప్రచార చిత్రాలను వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. దాదాపు 81శాతం మంది మహిళలు ఇంటి పనుల భారం తమ బంధంపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారన్నారు. అంతేకాకుండా తమ బంధం దూరం కావడానికీ అది ఒక కారణంగా వెల్లడిస్తున్నారనీ అధ్యాయనాలు వెల్లడించే దాని ప్రకారం ఇంటి పనులు కలిసి చేస్తే బంధం బలపడుతుందని 95శాతం జంటలు భావిస్తున్నాయి అని అన్నారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GIDUTHURI SITHA RATNAM W/o Giduturi Sitaramudu R/o 4-26, Velampeta, Nidamarru, Eluru, AP changing my name from Giduthuri Sitha Ratnam to Giduturi Sitaratnam W/o Giduturi Sitaramudu hence forth being called as GIDUTURI SITARATNAM for all purposes. (Ro.No.2813)

★ I, GIDUTHURI SEETHA RAMUDU S/o Giduturi Suryana rayana R/o 4-26, Velampeta, Nida marru, Eluru changing my name from Giduthuri Seetha Ramudu to Giduturi Sitaramudu S/o Giduturi Suryana rayana henceforth being called as GIDUTURI SITARAMUDU for all purposes. (Ro.No.2852)

★ I, KARI SRILAKSHMI W/o Bodepudi Narasimha Rao R/o FNO 301, Sree Balaji Towers, Prasanthi Nagar, Vizag, changing my name from Kari Srilakshmi to Bodepudi Sree Lakshmi W/o Bodepudi Narasimha Rao henceforth being called as BODEPUDI SREE LAKSHMI for all purposes. (Ro.No.2887)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బస్టాండు ఎదుట చలివేంద్రం ఏర్పాటు



గొలుగొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్టాండ్ ఎదుట చెట్టు నీడ లో చలివేంద్రం గురువారం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ లోచల సుజాత చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రయాణీకులకు, పాదచారులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్డి రఘురాం కార్యదర్శులు శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన మూల దీపేష్

### విద్యార్థి దశ నుంచే సహాయక గుణం కలిగిన దీపేష్‌కు పలువురు అభినందనలు



మాధవధార, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే సహాయక గుణం కలిగి, ఆపదలో ఆదుకునే గుణం కలిగి ఉండడంలో నగరంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు కుమారుడు విభిన్న సామర్థ్యం కలిగిన, వికలాంగత్వం చెందిన మూల దీపేష్ మొదటి వరుసలో ఉంటారని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. స్థానిక తేన్నేటి నగర్ ప్రాంతంలో అంపోలు హరీష్ చంద్ర అనే విద్యార్థి దీర్ఘ కాలిక ఆస్టియోయిడ్ ఆస్టియోమా ట్యూమర్ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకొని తండ్రి మూల వెంకట్రావుతో కలిసి తన ఇంటికి వెళ్లి వైద్యం నిమ్మిత్తం రూ.10 వేలు తను దాచుకున్న నిధులను అందజేసి అందరిని ఆకట్టుకొని సహాయం చేసేందుకు వయసుతో పని లేదని నిరూపించారు. ఈ సందర్భంగా తమకు ఎంతో సహాయం చేసిన దీపేష్ కు హరీష్ తల్లిదండ్రులు మాధవరావు, లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ క్యూరింగ్ మందుల కొనుగోలు కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు రూ.25 వేలను మూల దీపేష్ విరాళంగా ఇచ్చి పలువురు నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మూల దీపేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూల దీపేష్ తండ్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు, స్థానికులు సీపాన రాము తదితరులు పాల్గొన్నారు.

## 51వ వార్డులో చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు



### కేక్ కట్ చేసిన సీనియర్ నాయకులు సనపల కీర్తి

మాధవధార, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్రపంచ జ్ఞాని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలను 51వ వార్డ్ టీడీపీ కార్యాలయం లో సనపల కీర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం కార్యకర్తలు, అభిమానులు కార్యాలయంలో కేక్‌ని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సనపల కీర్తి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని ఎంతోమందికి దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు లభించాయని 2024లో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌కు మరల సీఎం అవుతాడని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాన్, పేడాడ మధుసూదన్ రావు, మాధవ్, మహిళా నాయకురాలు పేడ లలిత, బొడ్డేపల్లి లలిత, దవల కుమారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

మాధవధార, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు 51వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 51వ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సనపల కీర్తి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి 51వ సీనియర్ నాయకులు జాన్ అధ్యక్షత వహించారు. 51వ వార్డ్ సీనియర్ నాయకులు మూల అప్పారావు, మహిళా కార్యకర్తలు బొడ్డేపల్లి లలిత, దవల కుమారి, పి.లలిత, అనేక మంది తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని, కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచుకుని, బాణాసంచా కాల్చి, చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ భగవాన్ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



మాధవధార, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి భవానీ గార్డెన్స్ శ్రీ భగవాన్ సత్య సాయి సేవ సమితి మాధవధార, కంచరపాలెం, భజన మండలి కన్వీనర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ లోపల, వెలుపల భాగం క్లీనింగ్ సేవా కార్యక్ర మాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు కలిపి పాల్గొన్నారు. వీరితో పాటు హాస్పిటల్ సిబ్బంది కూడా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రమించిన వారికి సముచిత స్థానం: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి



చింతపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

వైకాపాలో శ్రమించిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుం దని పాడేరు శాసనసభ్యురాలు కే.భాగ్యలక్ష్మి అరకు పార్లమెంట్ సభ్యురాలు జి.మాధవి అన్నారు. ట్రైకర్ డైరెక్టర్లుగా నియమితులైన కొయ్యూరు మండలానికి చెందిన సుమర్ల సత్యవతి, చింతపల్లి మండలానికి చెందిన సుర్ల లోవరాజులు గురువారం చింతపల్లిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుం దన్నారు. అందుకు నిదర్శనమే సుమర్ల సత్యవతి, సుర్ల లోవరాజులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ నేత ఎంపీ విజయ సాయిరెడ్డి ఏపీ షెడ్యూల్ ట్రైబ్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకర్)లో డైరెక్టర్లుగా సుర్ల లోవ రాజు, సువర్ల సరస్వతిలను నియమించడమే నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గాని నియమితులైన సత్యవతి, లోవరాజులు మాట్లాడుతూ మా కష్టాన్ని గుర్తిస్తూ ఈ అవకాశం కల్పించి నందుకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి లతో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డిలకు రుణపడి ఉంటామన్నారు.

## వైసిపి పాలన రాకుండా చేసేందుకు కార్యకర్తలు నడుం బిగించాలి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్



చింతపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి సుందరంగా తీర్చిదిద్దబడుతున్న అటు వంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దుష్టశక్తుల చేతిలో నలిగి పోతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముట్టడం వీర వెంకట వరప్రసాద్ అన్నారు. లంబసింగి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య అధ్యక్షతలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముట్టడం వీర వెంకట వరప్రసాద్, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుప్పరి చిట్టిబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని కేసులు పెట్టి, ప్రశ్నించిన వ్యక్తులపై హత్య నేరాలు చేస్తూ, గృహనిర్బంధాలు పెట్టి వేధింపులకు గురి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఉండన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వస్తేనే, అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అనేక కంపెనీలు తీసుకువచ్చి, పునర్నిర్మాణం చేయడతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎన్ఎస్ఎఫ్ పాడేరు నియోజకవర్గం అధ్యక్షుడు అనిశెట్టి చిరంజీవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కిముడి శ్రీరాములు, తాజంగి, లంబసింగి గ్రామ కమిటీ సభ్యులు సూకూరు మల్లేశ్వరరావు, పాత్రొరు రామ్మూర్తి, ఆ పార్టీ కార్యకర్తలు కిముడు శ్యాంసుందర్, బోనంగి వెన్నెలింగేశ్వరరావు, నలబాంగి కాంతారావు, బోనంగి సోమలింగం, గొర్లె వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మధురవాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో కాబోయే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కానూరి అచ్యుతరావు ఉపాధ్యక్షులు పోతిన సోంపాత్రుడు పార్లమెంట్ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ టిఎన్‌టియుసి నాయుడు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ బిసి సెల్ పోతిన బుజ్జి సీనియర్ నాయకులు పిల్లా రాము బందయ్య భాస్కర్ రమేష్ పోతిన నాయుడు శంకర్ రాము జెపి రాజు గణపతి కిశోర్ లక్ష్మి రోజా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



కోటవురట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానకి శీను ఆధ్వర్యంలో తన ఇంటి దగ్గర కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పాలు రొట్టెలు పళ్ళుపంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, జనార్ధన్, బోదపాటి సత్యంబాబు, వేగి శ్రీనివాస్, సుంకర, బాబ్జి, తిరుమలరావు, ఎంపీటీసీ బాబు, ఏసు, బాబ్జి, కోటి, లోవరాజు రామకృష్ణ నీలిగుంట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదినం

### ఆసుపత్రిలో పండ్లు రొట్టెలు పంపిణీ, కేక్ కటింగ్, వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన పప్పల, ప్రగడ



యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు నియోజకవర్గం ఇన్ చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు రొట్టెలు గ్లూకోజ్ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో గల శుభం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చలపతిరావు, నాగేశ్వరావులు మాట్లాడుతూ జన్మదిన సంబరాలను ప్రతి గ్రామంలోనూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా చూడాలని ఎక్కువ ప్రజాభిమానం గల జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు సుమారు 300 మందికి నూతన వస్త్రాలు ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారీ రమనబాబు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, టిడిపి నాయకులు కొలుకులురి విజయబాబు, కాంద్ర కోట చిరంజీవి, గన్నాబత్తుల శేషు, అన్నం వెంకట్రావు, సర్పంచ్ సన్యాసినాయుడు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఇతంశెట్టి రాజు, జేరిపోతుల అప్పారావు, నాగేశ్వరరావు, కోటారు సాంబ, ఆడారి ఆదిమూర్థి,మండల మహిళా దళ్ళమ్మ, మునగపాక, రాంబిల్లి, అచ్చుతాపురం, యలమంచిలి మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకి మన ప్రభుత్వంలో కార్యక్రమం



యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు ఎర్రవరం పరిధిలో సూర్యనారాయణమూర్తి గుడి వద్ద గడపగడపకి మన ప్రభుత్వంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ యలమంచిలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రామాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు గడపగడపకు తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించారు. సంక్షేమ పథకాలుకు అర్హులైన ప్రతి కుటుం బానికి ఇప్పటివరకు ఎంతవరకు అందుకున్నారో వాటి వివరాలను పూర్తిగా వారికి వివరించారు ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతికి తావు లేదని ఏ పథకమైన నేరుగా లబ్ధిదారులకే చేరుతుందని అటువంటి ప్రభు త్వం ఈ ప్రభుత్వాన్ని తెలిపారు. మున్సిపాలిటీ గుంటూరు వారి వీధి రోడ్లో సుమారు రూ.50లక్షలతో నిర్మించిన రోడ్డు డ్రైనేజీ కాలువలకు ప్రారంభోత్సవం చేశారు. సుమారు 51 లక్షలతో అభివృద్ధి కార్యక్ర మాలు జరిగాయని ఇంకా ముందు ముందుకు మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఎంపీపీ బోదుపు గోవిందు మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు యలమంచిలి పట్టణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, కో-ఆప్షన్‌నెంబర్ దూది నరసింహమూర్తి, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ రమాకుమారి



యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండుతున్న ఎండలకు ప్రజల మంచినీటి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు అవసరమని మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ దిమిలి రోడ్‌లో తులసి కిరాణా షాప్ వద్ద ప్రారంభించిన మజ్జిగ చలివేంద్రాన్ని రెండవ రోజు కూడా మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రామకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన ఎండల కారణంగా వడగాల్పులు పెరగడంతో ప్రజలకు అవసరమైన మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించి ప్రజలను సేద తీర్చేందుకు ఇలాంటి చదివేంద్రాలు ఉపయోగపడతాయి అన్నారు. ఒకరితోటే కాకుండా అందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా రెండవ రోజు కార్యక్రమంలో పాల్గొన్న న్యూకాంబిక గ్రూప్స్ మేనేజింగ్ పార్ట్నర్స్ శేషును అభినందించారు. తులసి కిరణా షాప్ ప్రొపెరేటరీ పెనుగంటి బాబు, ఎల్లప అయోధ్యనాగరాజు, ఎల్లపు రాంనాథ్, సతీష్ బాసర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం



యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామం సచివాలయంలో కర్రీ కొండలరావు మృతి చెందారు. అతను కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం ద్వారా పదివేల రూపాయలు యలమం చిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము చేతుల మీదగా పదివేల రూపాయలు మృతుడు భార్యకి అందజేశారు. సచివాలయం కన్వీనర్ దిమిలి రమణబాబు పంచాయితీ కార్యదర్శి వెల్ఫేర్ ఆఫీసురు పెదపూడి ఏసుదాసు నూకయ్య వాలంటరీ పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు



యలమంచిలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న యలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. గురువారం షేక్ బాబ్జి కన్నా సాహెబ్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



నర్సీపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకల సందర్భంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ వద్ద గురువారం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేసే పోరాట యోధుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. చంద్రబాబునాయుడు నేటి తరాలు గురించే కాకుండా భవిష్యత్తు తరాలు గురించి కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్, నాయకులు జంపెన నాగేంద్రరాజు, ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రుత్తల కృష్ణ, పైల గోవిందరావు, లాలం మురళీ, నేతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ఎస్ఓ ఒలింపియాడ్‌లో నర్సీపట్నం శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం



నర్సీపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్లో నర్సీపట్నం శ్రీచైతన్యపాఠశాల విద్యార్థులు లెవెల్-1లో అర్హత సాధించిన 306 మంది విద్యార్థులలో 249 మంది లెవెల్-2లో అర్హత సాధించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులలో 7వ తరగతి విద్యార్థిని చేకూరి ఝాన్సీ అక్షయశ్రీ లెనోవా టాబ్, 9వ తరగతి విద్యార్థిని బి.సాయి శ్రీ వర్షిణి టాబ్, 6వ తరగతి విద్యార్థిని జి.శరణ్య ఫాస్ట్ రాక్ రిస్ట్ వాచ్, 8వ తరగతి విద్యార్థి డి.సాయి సాద్విక్ హెడ్సెట్, 5వ తరగతి విద్యార్థిని జె.నందిని ఫింగర్ మోట్, 4వ తరగతి విద్యార్థి జాన్ ఎల్యన్ హెడ్ సెట్, 3వ తరగతి విద్యార్థిని జి.తస్విక్‌శ్రీ ఆరాధ్య, స్మార్ట్ వాచ్, 30 మందికి కన్సలేషన్ ప్రైజ్, 89 మంది గోల్డ్ మెడల్స్, 160 మంది మెరిట్ సర్టిఫికెట్స్ పొందారని పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ పరీక్షల నిర్వాహణ, పోటి పరీక్షలకు మంచి పునాది వంటిదని విద్యార్థులు తరువాత ఎదుర్కొనే పోటీ పరీక్షలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తూ పోటీతత్వం పెరిగి, భయాన్ని దూరం చేస్తాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏజిఎం ఎంవి.సురేష్ విద్యార్థులను అభినందించారు. గాజువాక రీజనల్ ఇన్‌చార్జ్ మాక్రెడ్డి రమణ, కో-ఆర్డినేటర్ లెంక రాజేష్, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎన్.వి.రమణ, డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నాగ మైథిలీ, సత్యప్రభ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా డిఎల్ పురంలో కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్న జిల్లా బీసీ సెల్, టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావులతో పాటు గింజాల శ్రీను, ఏడిద సత్యనారాయణ, ఎంపీటీసీ కొండ్ర కాసులు ఉన్న దృశ్యం..(నక్కపల్లి - ప్రభాతవార్త)

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



చోడవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి చేసిన పనులను పార్టీ శ్రేణులకు గుర్తుచేస్తూ రాబోయే రోజుల్లో మరింత కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని దిశా నిర్దేశం చేశారు పార్టీ శ్రేణులు ఉత్సాహం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, చోడవరం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణవేణి, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీనివాస్, గోకివాడ కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, వార్డు మెంబర్లు పట్నాల సంతోష్, టి.శ్రీనివాస్, ఎంపీటీసీ కొట్టాపు చిన్న, ద్వారపు రెడ్డి శ్రీనివాస్, బాలి బోయిన దేవుళ్ళు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంధ అమావాస్య పండుగతో కళకళ్లాడిన పల్లెలు

### అమ్మవారిని దర్శించుకున్న భక్తులు









నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గంథం అమావాస్య వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో వున్న నూకాంబికా, మరిడిమాంబ అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ఉద్దండపురంలో వున్న అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిలను దర్శించుకున్నారు. ఈ అమావాస్య సందర్భంగా దర్శించుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే బాబూరావుకు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, రాష్ట్ర కాపు కార్పొరే "షన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనం పూడి మణిరాజు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి లతోపాటు వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి తదితరులు ఆలయాన్ని దర్శించుకున్నారు. నక్కపల్లి మండలం ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం గ్రామంలో వున్న మరిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద భక్తులతో కళకళలాడింది. చుట్టుపక్క ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం అమ్మవారి స్మరణతో మారుమరోగింది భక్తులు మొక్కుబళ్ళు చెల్లించుకున్నారు. ముందుగా శాసన సభ్యులు ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబు రావు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు శీరం నర్సింహమూర్తి, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు తదితరులు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాబురావు కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. అయ్యన్నపాలెం గ్రామంలో కూడా ఘనంగా అమ్మవారి జాతర జరిగింది.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



కోటవురట్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఎండిఓ చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఈ సమీక్షను ఎంపీడీఓ చంద్రశేఖర్ నిర్వహించి గ్రామాల వారీగా పరిశీలించారు. ఈ ఉపాధి హామీ పథకం పని తీరులో ఏమైనా అవకతవకలు జరిగి ఉన్న, కొత్తగా పని పుస్తకాలు కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికీ పుస్తకాలు ఇచ్చి వారికి పని కల్పించటం వంటి విషయాలుపైన చర్చించటం జరిగింది. ప్రతీ బుధవారం జరిగే ఈ కార్యక్రమంను ప్రజల వినియోగించుకోవాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ, ఈసి, ఫీల్డ్ అసిస్టెంట్ అలాగే ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో చంద్రన్న పుట్టినరోజు వేడుకలు





నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పెద్ద ఎత్తున పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు నిర్వహించారు. గురువారం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి, పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో వేంపాడు, డిఎల్ పురం, ఉపమాక, ఎంఆర్ పేట, గొడిచెర్ల తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు మజ్జిగ పంపిణీ రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేంపాడులో పార్టీ ఉపాధ్యక్షులు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఎంపీటీసీ కుంచే మధు, పల్లా రాంబాబులు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్‌లు అందజేశారు. గొడిచెర్లలో వైయిబోయిన రమణ, నల్లల దొరబాబు, అల్లుచంటి, దార్ల కృష్ణ, ననేపల్లి రాఘవులు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, కొరిమి సూర్యగణేష్, డిఎల్‌పురంలో జిల్లా బీసిసెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, శ్రీను, కొంద్రకాసులు, గరికిన సింహాద్రి, ఏడిద సత్యనారాయణలతో పాటు చినకాసులు, గింజాల తాతయ్యలు, పల్లా నాగరాజు, కర్రి ఆంజనేయులు, ఉద్దండపురం రమణ, గాంధీ దారబాల నర్సింహమూర్తి, కళ్లేపల్లి వెంకటపతిరాజు, కమిడి వెంకటరమణ, కమిడి బాబూరావు, కళ్లేపల్లి రాముచరాజు, దేనుకొండ సూర్యనారాయణరాజు, కొల్లి వెంకన్న, దావీదు, కె.చిన్న అప్పన్న, పెంకే లోవరాజు, కర్రి దుర్గా ప్రసాదు, కె.శివ, తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు జిందాబాద్ అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఉపమాకలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు



నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని ఉపమాకలో టిడిపి పార్టీ శ్రేణులు గురువారం కేక్‌లు కట్ చేసి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార అధ్యక్షులు గోసల చినతాతారావు, టీడీపీ మండల నాయకులు, కర్రి వెంకట సత్య నారాయణ, ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబు, మీగడ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మీసాల ఉమా మహేశ్వరరావు (బాబులు), కోసూరి శ్రీను, జి.సత్తిబాబు, పచ్చిపులుసు నాగేశ్వర రావు (పాము), కొప్పిశెట్టి జగదీష్, వాసు, విష్ణు, గొర్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## డిఎల్ పురంలో మా నమ్మకం నువ్వే జగనన్న



నక్కపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలోని డిఎల్ పురంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావుల నాయకత్వంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు సర్పంచ్ కిల్లాడ కృష్ణ నేతృత్వంలో వెళ్లి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ, వారిచే ఆమోదం తెలిపి ఫోన్‌కు కాల్ చేసి వారి వివరాలు నమోదు చేయించడం జరుగుతుంది. జగనన్న స్టిక్కర్లు అందించి వారికి పథ కాలను వివరిస్తూ ముందుకు సాగు తున్నారు. ఈ కార్యక్రమంలో కురందాసు గోవిందు, లొడగల సత్యనారాయణ అల్లు, తమ్మారావు, వార్డు వాలంటీర్లు ఉన్నారు.



## మాజీ సైనికుల సమస్యల పరిష్కార కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



విశాఖపట్నం స్టేషన్ హెచ్.క్యూలో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకి చెందిన మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, స్పర్ష్ సమస్యలు ఉన్నవారు సుమారు 300 మంది గురువారం ఉదయం 10గం.లు నుండి సా.4గం. వరకు ఈ సదావకాశాన్ని వినియోగించు కొన్నారు. ఈ కార్య నిర్వాహణలో జెడ్.ఎస్.డబ్ల్యు ఆఫీసర్స్ సత్యానందం, ఉత్తరాంధ్ర నామినేటేడ్ చైర్మన్ ఎమ్.టి.ఎన్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రటరీ జె.ఎల్. రెడ్డి, సహాయ కార్యదర్శులు ఎన్.గోవిందరాజులు, కె.ఈశ్వర్రావు, చిప్పాడ ఎస్.ఎస్.టి ప్రెసిడెంట్ ఎస్.సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్ వెంపాడ రమణ, అలానే ఉత్తరాంధ్ర అఖిలపక్ష సైనిక ప్రతినిధులు పాల్గొన్నారనీ, ఏప్రిల్ 21న కూడా పై సదావకాశాన్ని వినియోగించుకోవాలనీ, ఉత్తరాంధ్ర వీర సైనికులు యొక్క నామినేటేడ్ ప్రెసిడెంట్ చిల్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పద్మనాభంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



పద్మనాభం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర లక్ష్మివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయంతి వేడుకలను పద్మనాభ మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మండల పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అందరికీ పంచి రీవిజినరీ ఉన్న నాయకుడని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి గాడి తప్పిన రాష్ట్రాన్ని సరిదిద్దాలంటే మరల చంద్రబాబు నాయుడుని గెలిపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జెడ్పిటిసి కేదాము పద్మనాభ ఎంపీటీసీ కే.లక్ష్మి కె ఎర్రి నాయుడు మాజీ ఎంపిటిసి ఆవాల గంగరాజు గేద్ద ప్రసాద్ మాజీ సర్పంచ్ ఆర్ఏఎన్ మూర్తి మాజీ సర్పంచ్ రామ్ సింగ్ సన్యాసి రావు, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ కార్మిక సంఘాల సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



విశాఖపట్నం జె.సి.ఎల్. ఆఫీసులో గురువారం చిట్టివలస జ్యూట్ మిల్ కార్మిక సంఘాల సమావేశం భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు కార్మికులకు రావాల్సిన బకాయిలు కోసం చర్చించడం జరిగింది. అలాగే పి.ఎఫ్.ఎంక్వైరీ ఆఫీసర్ పి.వి.లక్ష్మి పాల్గొన్నారు. సుమారు 4.గంటలు సేపు చర్చలు జరిగాయి. యాజమాన్యం గైర్హజర్ అయ్యారు. అందుకని ఈ సమావేశం 27.వ తేదీకి జేసీఎల్ వాయిదా వేశారు. తదుపరి సమావేశానికి ఎట్టి పరిస్థితుల్లో జ్యూట్ యజమాని బజోరియ హాజరు కావాలని కార్మిక సంఘాలు కోరారు. చిల్ల వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, మునకాల ఆది నారాయణ, దల్లి అప్పలరెడ్డి, చిల్ల గణేష్ రెడ్డి, పడాల రమణ, అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, మద్దిల దేవుళ్ళు,నరవ రామారావు, కోయ్యి గురువులు, తదితర ఆఫీస్ బెరార్లు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

ఆనందపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండలంలోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో అనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రోట్లు పంపిణీ చేశారు. ముందుగా ఆనందపురం కూడలిలో కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. భీమునిపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. నాయకులు మీసాల సత్యనారాయణ, బొద్ధపు శ్రీను ఎర్ర బంగార నాయుడు (బన్నీ) దొంతల కనకరాజు, బంటుబిల్లి అప్పలస్వామి, పడాల అప్పలనాయుడు లోడగల వెంకట్రావు పాల్గొన్నారు.




ప్రాంతీయ పార్టీల కార్యకలాపాలను బలోపేతం చేయడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్‌లో పాస్‌పోర్టు కార్యాలయాలు, సంబంధిత అన్ని విషయాలను సమీక్షించాలని, వలస, శ్రామిక శక్తి కోసం ఉపాధి అవకాశాలు, ఎన్ఆర్ఐ సమస్యలు, ఉన్నత స్థాయి సమస్యలు, నైపుణ్యం, పాస్‌పోర్టు సంబంధిత సేవల బలోపేతానికి సమగ్ర సమీక్ష తదితర అంశాలను బలోపేతం చేయడానికి ప్రతినిధి బృందం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డా.ఔసఫ్ సయీద్, టి.ఆర్మాంగ్ చాంగ్సన్ (మాధవధార, విశాఖపట్నం)

# ప్రపంచానికి బుద్ధుని బోధనలే మార్గదర్శకం

## బౌద్ధసదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** శతాబ్దాలుగా భారత దేశం బుద్ధుడి బోధనలను పాటిస్తోందని ప్రధానిమోడీ తెలిపారు. గ్లోబల్ బుద్ధిస్ట్ సదస్సు సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ భారత్ అమృత్‌కాల్‌లో అభివృద్ధిచెందిన దేశంగా మారేందుకు అడుగులువేస్తున్నదన్నారు. భారత్ తన సంక్షేమం కోసమే కాకుండా యావత్‌ప్రపంచ సంక్షేమం కోసం ఇపుడు పనిచేస్తోందని పేర్కొన్నారు. గెలుపు ఓటములు పోరాటాలు యుద్ధాల సాక్షాత్కారలను త్యజిస్తేనే ఆనందంగా జీవించగలమన్న మోడీ వీటిని అధిగమించే మార్గం బుద్ధభగవానుడు బోధించాడని చెప్పారు. శతృత్వాన్ని శతృత్వంతో నాశనం చేయలేం కానీ ప్రేమతో జయించగలమన్నారు. అసలైన ఆనందం శాంతితో కలిసి ప్రశాంతంగా జీవించడంలోనే ఉందన్నారు. బుద్ధుడి బోధనలను అనుసరిస్తే ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ప్రధాని అన్నారు. భారత్‌ప్రపంచాన్ని గౌతమబుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదన్నారు. ప్రపంచం యుద్ధం అశాంతితో ఇబ్బందిపడుతున్నదన్నమోడీ శతాబ్దాలక్రితమే బుద్ధుడు ఈ సమస్యకుపరిష్కారంచూపించాడన్నారు. బుద్ధుడు చూపించిన మార్గంలో నడిస్తే భవిష్యత్తు ఉంటుందని సుస్థిరత చేకూరుతుందన్నారు. బౌద్ధ సదస్సు సందర్భంగా బుద్ధ ఎగ్జిబిషన్‌ను ప్రధానిమోడీ సందర్శించారు. బుద్ధుడి బోధనలను శతాబ్దాలుగా ఎంతోమందిని ప్రభావితంచేసాయన్నారు.

దేశప్రజలు తమ ప్రయోజనాలతోపాటుప్రపంచ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం అన్నారు. గురువారం ప్రారంభం అయిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సును భారత సాంస్కృతికశాఖ, ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 30దేశాలకు చెందిన సాధువులు హాజరయ్యారు. బుద్ధిజంపై అపారమైన విజ్ఞానం ఉన్న అమెరికా నిపుణులు ప్రొఫెసర్ రాబర్ట్‌థురమన్ కీలక ప్రసంగం చేయనున్నారు. భారత దేశంలోప్రాచీన బౌద్ధ వారసత్వాన్ని వెలికితీసేందుకు థురమన్‌చేసిన కృషికిగాను 2020లో ఆయనకు పద్మశ్రీ అవార్డులభించింది.

## అన్నా డిఎంకె కార్యదర్శిగా పళనిస్వామికి ఇసి గుర్తింపు



**చెన్నై, ఏప్రిల్ 20:** తమిళనాడులోని ఎఐఎడిఎంకె పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఎడప్పాడి కె పళనిస్వామిని గుర్తించినటున లకేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పార్టీ నియమావళి, ఎన్నికలసంఘం నిబంధనలను అనుసరించి పార్టీ కార్యవర్గం, కీలక వ్యక్తుల మార్పులపై ఎన్నికల సంఘం ఎఐఎడిఎంకెపరంగా పళనిస్వామినే గుర్తిస్తున్నట్లుప్రకటించింది. ఇసి కార్యదర్శి జయదేబ్ లాహిరినుంచి పళనిస్వామికి ఈమేరకు వర్తమానం పంపించారు. పళనిస్వామి గతనెల 28 వ తేదీ తిరిగి ఏప్రిల్ 13వ తేదీ కూడా కమిషన్‌కు తనను ఎన్నుకున్న వివరాలను పంపించారు. పార్టీ బైలాల ప్రకారం ఎన్నిక జరిగిందని, మద్రాసు హైకోర్టు గతనెల 28వ తేదీ ఇచ్చిన తరీఉ్ప ఆధారంగాను, ఢిల్లీ హైకోర్టు ఈనెల 12వ తేదీ ఇచ్చిన తీర్పు, సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పులను అనుసరించి తనను ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు పళనిస్వామిఎన్నికలసంఘానికి నివేదించారు.

అలాగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎఐఎడిఎంకె అభ్యర్థులకు రెండాకుల గుర్తును కేటాయించాలని కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ అధికారికి ఈసీ ఉత్తర్వుల జారీచేసింది. ఈక్రమంలో ఓ పన్నీర్‌సెల్వం వర్గంనుంచి పోటీకి దిగిన అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా మాత్రమే పోటీచేయాల్సి ఉంటుంది

## యెమెన్‌లో ఆర్థికసాయం కోసం ఎగబడ్డ జనం తొక్కిసలాటలో 85 మంది మృతి



**సనా, ఏప్రిల్ 20:** పశ్చిమాసియా దేశం యెమెన్‌లో ఘోర విషాదం జరిగింది. ఆ దేశ రాజధాని సనాలోని ఓల్డ్‌సిటీలో తొక్కిసలాట జరిగి 85మంది చనిపోగా, 322మంది గాయపడ్డారు. ఓ సంస్థ నుంచి ఆర్థిక సాయం అందుకోవడం కోసం వందలాదిగా తరలివచ్చిన జనం..ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాటకు దారితీసింది. సరైన జాగ్రత్తలు తీసుకోనందువల్లే తొక్కిసలాట జరిగిందని భావించిన అధికారులు..ఇద్దరు నిర్వాహకుల్ని అరెస్ట్ చేశారు. రంజాన్ నెల చివరి రోజుల సందర్భంగా ఓ దాతృత్వ సంస్థ ఆర్థిక సాయం చేయడానికి నిర్ణయించింది. సహాయం అవసరమైన పేద కుటుంబాలను ఓ పాఠశాల భవనానికి ఆహ్వానించింది. ఒక్కొక్కరికి 5000 యెమెన్ రియాల్స్(సుమారు 9 డాలర్లు) చొప్పున సాయం చేయాలన్నది నిర్వాహకుల ప్రణాళికగా స్థానిక మీడియా పేర్కొంది.

## అదృశ్యమైన భారతీయ పర్వతారోహకుడి ఆచూకీ లభ్యం



**ఖాట్మండ్, ఏప్రిల్ 20:** నేపాల్‌లోని అన్నపూర్ణ పర్వతారోహణకు వెళ్లి అదృశ్యమైన భారతీయ పర్వతారోహకుడు అనురాగ్ మాలు ఆచూకీ లభ్యమైంది. కనిపించకుండా పోయిన మూడు రోజుల అనంతరం ప్రాణాలతో కనుగొన్నారు. అనురాగ్ మాలును సజీవంగా గుర్తించామని అతని సోదరుడు సుధీర్ తెలిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని, మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. కాగా రాజస్థాన్‌లోని కిషన్‌గఢ్‌కు చెందిన 34యేళ్ల అనురాగ్ మాల్ గత వారం కొంత మంది పర్వతారోహకులతో కలిసి నేపాల్‌లోని అన్నపూర్ణ పర్వతం అధిరోహించడానికి వెళ్లాడు. అయితే ఏప్రిల్ 170 క్యాంప్ నుంచి దిగుతుండగా 600 మీటర్ల ఎత్తులో నుంచి కిందపడిపోయాడు. అప్పటి నుంచి అతని కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సెవెన్ సమ్మిట్ ట్రెక్స్ చైర్మన్ మింగ్మా షెర్పా తెలిపారు. ఈ క్రమంలో తాజాగా అతన్ని సజీవంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచవ్యాప్తంగా 8 వేల మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న 14 శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఉన్నారు. కాగా అనురాగ్ రెక్స్ కరమ్ వీర్ చక్ర అవార్డును పొందటమే కాకుండా భారత్ నుంచి 2041 అంటార్కిటిక్ యూత్ అంబాసిడర్‌గా ఎంపికయ్యాడు. ఇక అన్నపూర్ణ ప్రపంచంలోని పదవ ఎత్తైన పర్వతం. ఇది సముద్ర మట్టానికి 8,091 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ పర్వతం ప్రమాదానికి ప్రసిద్ధి చెందింది.

## ప్రపంచదేశాల్లో 68.60 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు 68.44 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచదేశాల్లో గురువారం నాటికి 68.60 కోట్లమందికి వైరస్‌సోకి 68.44 లక్షలమందిచనిపోయారు. మరో 39,564 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.86 కోట్లకుపైగా ఉంటే మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.యూరోప్ దేశాల్లో మొత్తం 24.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6420 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.72 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్ల మందిక ఇకరోనాసోకి వారిలో 16.26 లక్షలమందిచనిపోయారు.మరో 6725 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా ఉంటే మరో 26.77లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,636 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

## అతిక్‌సోదరుల హత్య క్రైమ్ సీన్ చూపించిన హంతకులు!

**ప్రయాగరాజ్, ఏప్రిల్ 20**: గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేత మాజీఎంపి ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడిని హత్యచేసిన హంతకులను అరెస్టుచేసిన పోలీసులు ప్రస్తుతం వారితో సీన్‌రిక్రియేషన్ చేయించారు. ఇందుకు సంబంధించి ముగ్గురు హంతకులను హత్యజరిని ప్రాంతానికి తీసుకువచ్చి వారితో సీన్ ఎలా జరిగిందీ చేసి విడియో చిత్రించారు. ఆతిక్‌సోదరులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సందర్భంలో రిపోర్టర్లుగా వచ్చిన ముగ్గురు కిల్లర్లు పాయింట్ బ్లాంక్‌రేంజిలో కాల్చి చంపారు. యుపి పోలీస్ ప్రత్యేక దర్యాప్తుబృందం సిట్ ఇందుకు సంబంధించి క్రైమ్‌సీన్ పునర్నిర్మాణంకోసం ఇద్దరు వ్యక్తులను రప్పించింది. పోలీసులు ముగ్గురు హంతకులను అదే స్పాట్‌కు తీసుకువెళ్లారు. ఏ ఆసుపత్రికి అయితే తీసుకువెళ్లారో అక్కడికే సరిగ్గా అదే ప్రాంతానికే తీసుకునివెళ్లారు.

## బ్రాందీ షాపులు సొమ్ముతో తాడేపల్లి ప్యాలెస్ నింపుతున్న సీఎం

### టిడిపి పోలెట్ బ్యూరో సభ్యులు చింకాయల అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



రెండు వేల నోట్లు కనిపించకపోవడానికి బ్రాందీ షాపుల్లో ఫోన్ ఫే వాడకపోవడానికి వెనుక ముఖ్యమంత్రి మోసం ప్రజలు గమనించాలని టిడిపి పోలెట్ బ్యూరో సభ్యులు చింకాయల అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు మాకవరపాలెం మండలం పి.పి.అగ్రహారంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు అధ్యక్షతన పి.పి.అగ్రహారం నాయకులు బొంతు రాజుబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర పాలనపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుపడ్డారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుంటూ ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో నింపుతున్నారని హెద్దేవా చేసారు. రాష్ట్ర నిధులతో పాటు కేంద్రం నుంచి మంజూరైన నిధులు సైతం పక్కదారి పట్టించి అవినీతి అంతులేకుండా పోయిందన్నారు.



సామాన్యులు టీ తాగితే కనుక ఫోన్ ఫే ద్వారా చెల్లింపులు జరుగుతుంటే ప్రతీ రోజు కోట్లాదిరూపాయిలు వ్యాపారం సాగే బ్రాందీ షాపుల్లో ఎందు నగుదు రహిత వ్యాపారం చేయలేదో విద్యావంతులు గమనించాలన్నారు. రూ. 15 విలువ చేసే బ్రాంధీ బోటల్ రూ. 150 జగన్ బ్రాండ్‌లు అమ్ముతున్న విషయం ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో అంతక ముందు మండలపార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత జగన్‌పాలనకు మధ్య ఉన్న తేడాను వివరించారు. కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి వబ్బలిరెడ్డి గోవింద టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు టిడిపి నాయకులు కళిగట్ల బాబురావు పాసెపు సురేష్ శింగంపల్లి రమణ చిటికిల బుచ్చిరాంప్రసాద్ కేతిరెడ్డి చిరంజీవి రుత్తల శేషుకుమార్ దుబాసి వెంకటగిరి అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు అదే వేధికపై కేట్ కట్‌చేసి అయ్యన్నపాత్రుడు నాయకులు కార్యకర్తలు తినిపించారు.

## క్యాన్సర్లకు ఖచ్చితమైన చికిత్సలుగా ప్రోటాన్ బీమ్ థెరపీ

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఆపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ దక్షిణాసియా మధ్యప్రాచ్యంలో మొదటి ఏకైక ప్రోటాన్ థెరిఫీ కేంద్రం భారతదేశం మొదటి జెసిఐ గుర్తింపు పొందిన క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ కోసం అత్యంత విజయవంతమైన ఫోకస్డ్ థెరఫీ, ప్రోటాన్ బీమ్ థెరిఫీ గురించి వివరణాత్మక వెల్లడించింది. ఈ సదస్సులో చెన్నైలోని ఆపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనివాస్ చిలుకూరి ప్రోటాన్ క్యాన్సర్ థెరిఫీ గురించి చెప్పారు.చిన్న కణాలను అద్భుతమైన క్యాన్సర్ కణ కిల్లర్లుగా ఉపయోగిస్తుందనీ ప్రోటాన్లు శక్తి అందిస్తాయి. కాని ఫోటాన్ చికిత్స తో పోలిస్తే ఆరోగ్యకరమైన కణజాలానిన దెబ్బతీయవనీ అందువల్ల అనేక సాధారణ ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా అధిక మోతాదులో రేడియోషన్. కణితిని లక్ష్యంగా చేసుకోవచ్చు మొదడు తల మెడ, ఊపిరితిత్తులు జీర్ణశయాంతర వ్యవస్థ కణితలతో సహా అనేక రకాల కణితులకు చికిత్స చేయడం ప్రోటాన్ థెరపీ ప్రభావవంతంగా ఉంటుందని వివరించారు.

## ఈ ప్రపంచ పుస్తక దినం నాడు అమోజాన్ ద్వారా గిఫ్ట్ ఏ బుక్ కాంపైన్

విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్రపంచ పుస్తక దినం ఏప్రిల్ 23న జరుపుతున్న నేపథ్యంలో అమోజాన్ ద్వారా గిఫ్ట్ ఏ బుక్ కాంపైన్‌తో చదివే ఆనందాన్ని వ్యాప్తి చేయండి.బహుమతిగా పుస్తకాలను పున; పరిచయం చేసిన అమోజాన్. ఇన్ ప్రతి ఒక్కరు అంతం లేని బహుమతికి అర్హులని పునరుద్ఘాటించింది. ఇస్తూనే ఉండవలసిన బహుమతి. భారతదేశంలో పుస్తకాలు చదివి వాటిని బహుమతలుగా ఇచ్చే సంస్కృతిని ప్రేరేపించిచాలని ఉద్దేశ్యంతో కాంపైన్ ఇస్తునే ఉండవలసిన బహుమతి ప్రాధాన్యత పై దృష్టి కేంద్రీకరించింది. ఆఫర్స్,డీల్ స్ను ప్రత్యేకంగా రూపొందించిన గిఫ్ట్ ఏ బుక్ స్టోర్ ఫ్రంట్ లో గుర్తించవచ్చు మేక్ ఇండియా రీడ్ కి తమ కొనసాగిస్తున్న ప్రయత్నంలో భాగంగా ఈ చొరవ ఆరంభించబడింది. రాజర్షి గూయిన్ డైరెక్టర్ మీదయి అమేజాన్ ఇండియా కాంపైన్ గురించి తమ ఉత్సుకతను వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు. మేము పబ్లిషర్స్ విక్రేతలు, రచయితలతో పని చేస్తున్నాము మా కాంపైన్ గిఫ్ట్ బుక్ క పఠన ప్రేమను వ్యాప్తి చేయడానిక ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఒక చిన్న అడుగు తమ కోసం తాము ప్రేమించినవారి కోసం పుస్తకం ఎంచుకోవడానికి వివిథ శైలులు భాషలలో లక్షలాది టైటిల్స్ బ్రౌజ్ చేయడానికి కస్టమర్స్ ఆమ వెబ్ సైట్, యాప్‌ను సందర్శించవచ్చు.

## కర్ణాటక అత్యంత సంపన్న అభ్యర్థిపై ఐటి దాడులు

### గదినిండా దుస్తులు, చెక్కులు, గృహ సామగ్రి లభ్యం

**బెంగళూరు, ఏప్రిల్ 20:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అత్యంత సంపన్నుడయిన అభ్యర్థి ఇంటిపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించారు. దాడుల్లో ఒక గదినిండా చీరెలు, స్యూట్లు, చెక్కులు నిండి ఉన్నట్లు గుర్తించారు. గదిలో వేలకొద్దీ చీరెలు, స్యూట్లు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటన్నింటినీ గుర్తించారు. కాంగ్రెస్‌నుంచి ఇటీవలే సస్పెండ్ అయిన నాయకుడు యూసుఫ్ షరీఫ్ అలియాస్ కెజిఎఫ్ బాబు ఇంట్లు కార్యాలయాలు అన్నింటిపైనా దదాడులు సోదాలునిర్వహించారు. కవరప్ప లేఔట్‌లో ఉన్న రుక్సానా పేలస్ పేరిట ఉన్న బాబునివాసంఆనికి ఉదయం 5.30 గంటలనుంచే ఈ సోదాలు ప్రారంభించారు. బాబు ఆదాయపు పన్ను ఎగవేసినట్లు అధికారులు అనుమానించి వీటిపై సోదాలు నిర్వహించారు. కెజిఎఫ్ స్వస్థలం అయిన బాబు రైల్వే స్క్రాప్ అమ్మకాలతో భారీ ఎత్తున సొమ్ములు కూడబెట్టు కున్నారు. 13.43 కోట్ల పన్నులు చెల్లించాలన్న ఐటిశాఖ నోటీసులపై బాబు అప్పీలు చేసారు. 1105 రూపాయల చొప్పున వేలాది చెక్కులకు కూడా గుర్తించి వాటిని స్వాధీనంచేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసేందుకు బాబు ప్రయత్నించి విఫలం అయ్యారు. చిక్‌పేట్‌ఖుంచి ఆయన భార్య షాజియా తరన్నుమ్ ఇపుడు స్వతంత్ర అభ్యర్థిగాపోటీలో ఉన్నారు. ఎన్నికల ఉచితాలకోసం పంపిణీచేసేందుకు వీటిని సిద్ధంచేసినట్లు ఆదాయపు పన్నుశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. బెంగళూరు ప్రాంతీయ ఐటి కమిషనర్ అమ్లన్ ఆదిత్య బిస్వాస్, బిబిఎంపి స్పెషల్‌కమిషనర్ హరీష్‌కుమార్ డిప్యూటి కమిషనర్ పోలీస్ ఆర్‌శ్రీనివాసగౌడ దాడుల సమయంలో అక్కడే ఉన్నారు. ఓటర్లను ప్రసన్నంచేసుకునేందుకే వీటన్నింటినీ నిల్వచేసారని అనుమానిస్తున్నారు. ఇప్పటికీ వాటిని లెక్కిస్తున్నట్లు ఐటి అధికారులు పేర్కొంటున్నారు. గదినిండా కూడా చీరెలు, ప్యాంట్లు, షర్టులతో నిండి ఉన్నాయని, వాటిలో కొన్ని చెక్కులు కూడా ఉన్నాయని అన్నీ కూడా 1105 రూపాయల వంతున ఉన్నట్లు వెల్లడించారు. ఈ దాడులతో లభించిన సొమ్మును స్వాధీనంచేసుకుని పోలీసులకు అప్పగించిన ఐటిశాఖ బాబు వ్యవహారాలపై ప్రత్యేక దర్యాప్తుచేస్తోంది. వీటన్నింటినీ కూడా తాను సామాజిక సేవలకు వినియోగిస్తానని, నగదు పంపిణీ, చెక్కులు, కిచెన్ పనిముట్లు వంటి వాటిని చిక్‌పేట్ నివాసులకు పంపిణీ చేస్తామని, మురికి వాడల్లో ఉన్న వారికి విశాలమైన ఫ్లాట్లను కూడా ఇస్తామని ఆయన అన్నారు. కెజిఎఫ్ బాబు సతీమణి తన అఫిడవిట్‌లో తాను గృహిణి అని తనకు ఆదాయవనరులు అంటూ ప్రత్యేకంగా లేవని, చరాస్తులు సుమారు 40.59 లక్షలు మాత్రమే ఉన్నట్లు అఫిడవిట్ దాఖలుచేసారు. మరోవైపు బాబు గత ఏడాదిలోనే 46 కోట్ల రాబడులు సాధించారు.




ఆయన తన స్థిరాస్తులు 1538 కోట్లుగాను, 83 కోట్లు చరాస్తులుగాను ఉన్నాయని వివరించారు.

చరాస్థుల్లో రోల్‌సరాయిస్‌కారు రెండుకోట్లతో 2017లో కొనుగోలుచేసామని, తనకు అప్పులు కూడా 63 కోట్లవరకూ ఉన్నట్లు వివరించారు. గత ఏడాది బాబు ఆతని సతీమణిని మనీలాండరింగ్‌కేసుకింద ఇడి అధికారులు ప్రశ్నించారు. 2021 డిసెంబరులోనే బాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ టికెట్‌పై ఆయన ఎమ్మెల్సీగా పోటీచేసినా గెలవలేకపోయారు. ఆసమయంలో కెజిఎఫ్ బాబు తన ఆస్తులు 1743 కోట్లుగాప్రకటించారు.

## అమృత్‌పాల్ సింగ్ భార్య కిరణ్‌దీప్‌ను అరెస్ట్ చేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు

**అమృత్‌సర్, ఏప్రిల్ 20:** ఖలిస్థానీ సానుభూతిపరుడు, వారిస్ పంజాబ్ డె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ భార్య కిరణ్‌దీప్‌కౌర్(28) విదేశాలకు వెళ్లకుండా ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. బ్రిటన్ విమానం ఎక్కేందుకుగాను గురువారం ఆమె అమృత్‌సర్‌లోని శ్రీగురురామ్‌దాస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం మధ్యాహ్నం 1..30కి లండన్‌కు విమానం బయలుదేరాల్సి ఉండగా..ఆ సమయానికి కాస్త ముందుగానే కిరణ్‌దీప్ అక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆమెను గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. లండన్‌కు ఎందుకు వెళ్తున్నారని ఆమెను ప్రశ్నిస్తున్నారు. కిరణ్‌కౌర్ బ్రిటీష్ పౌరురాలు. ఆమెపై పంజాబ్‌లోగానీ, దేశంలోగానీ ఎలాంటి కేసులు లేవు. అయితే, ఆమె యుకెలో ఉంటూ బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్‌లో క్రియాశీలక సభ్యురాలిగా పని చేస్తున్నారు. అయితే, ఆమె భర్త అమృత్‌పాల్ మార్చి 18న పోలీసులకు చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. వేషాలు మారుస్తూ తిరుగుతున్నాడు. దాంతో, కిరణ్‌కౌర్‌తోపాటు అతని సన్నిహితులపై పంజాబ్ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే కిరణ్‌కౌర్‌ను ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు అమృత్‌పాల్‌కు విదేశీ నిధులు సమకూరుస్తున్నట్లు కిరణ్‌దీప్‌కౌర్‌పై ఆరోపణలున్నాయి. కిరణ్‌దీప్ లండన్ వెళ్లేందుకు ప్రయత్నించడంతో..అమృత్‌పాల్ కూడా లండన్ వెళ్లేందుకు ఏదైనా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడా..? అన్న దిశగా నిఘావర్గాలు ఆరా తీస్తున్నాయి.

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కరోనా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** దేశంలో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. దేశంలో పాజిటివ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కరోనా బారినపడ్డారు. గురువారం ఆయనకు కొవిడ్ పరీక్ష నిర్వహించగా, టెస్టుల్లో పాజి టివ్‌గా తేలింది. దీంతో రాజ్‌నాథ్‌సింగ్ హోం క్వారెం టైన్‌లో ఉన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ గురువారం వైమానిక దళం కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి ఉంది. కాగా కొవిడ్ టెస్టులో పాజిటివ్‌గా తేలడంతో ఆయన ఆ ఈవెంట్‌కు దూరం అయినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. స్వల్పంగా కరోనా లక్షణాలతో రాజ్‌నాథ్ బాధపడుతున్నారని, డాక్టర్ల బృందం ఆయన్ను పరీక్షించిందని, వారి సూచన మేరకు రెస్టు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## పవర్‌స్టార్ సూపర్ స్టైలిష్ పిక్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ కెరీర్‌లో మునుపెన్నడూ లేని విధంగా వరుస ఇనిమాలు చేస్తూ బిజీగాఉన్నారు. ఆయన హీరోగా యంగ్ టాలెంటెడ్ దర్శకుడు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీ చిత్రం వీటిలో ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. పవన్‌కల్యాణ్ వీరాభిమానిసుజిత్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆటోమేటిక్‌గా అంచనాలు పెరిగాయి.. ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ ముంబైలో శరవేగంగా జరగుతోంది.. పవన్‌కల్యాణ్ సూపర్ స్టైలిష్‌గా సెట్స్‌లోఉన్నటువంటి పిక్ ఒకటి మేకర్స్ తాజాగా విడుదల చేశారు.. తన స్వాగ్, డైనమిక్ ఎనర్జీని తీసుకొస్తున్న ఫొటో అంటూచెప్పుకొచ్చారు మేకర్స్.. ఓజీసెట్స్ నుంచి రిలీజైన ఈ ఫొటో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రిలీజైన కొద్ది సేపటికే వైరల్‌గా మారుతోంది.. సినిమాసెట్స్ మీదకు వెళ్లినప్పటినుంచి మేకర్స్ సరికొత్త అప్‌డేట్స్‌ను ఇస్తూనే ఉన్నారు.. ఈ వరుస అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డివివి ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై డివివి దానయ్య నిర్మిస్తు న్నారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు.

## 'సైంధవ్' నుంచి ఆసక్తికరమైన అప్‌డేట్




స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ తాజాగా విడుదలకాబోతున్న సల్మాన్‌ఖాన్ మూవీ కిసీ కా భాయ్ కిసీ కి జాన్..లో కన్పించబోతునానరు. ఆ తర్వాత నటుడు హిట్ ఫ్రాంచైజీ ఫేమ్ శైలేష్‌కొలను దర్శకత్వం లోసైంధవ్ అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించను న్నారు.. సైంధవ్ చిత్రంలో శ్రద్ధా శ్రీనాధ్ హీరోయిన్‌గా ఎంపికైందనే విషయంతెలిసిందే.. ఇపుడు ఈచిత్రానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్‌ను శుక్రవారం ప్రకటించనున్నట్టు మేకర్స్ తెలిపారు. రేణు అనే కీలకపాత్ర పోస్టర్‌ను శుక్రవారం యూనిట్ విడుదల చేయనుంది.. సైంధవ్ మిషన్‌లో రేణు కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. ఈ రేణు పాత్రలో ఏ నటి నటిస్తోం ది..అనేది శుక్రవారం తెలియ నుంది.. ప్రస్తుతం ఈచిత్రం రెండు షెడ్యూల్ జరుపుకుం టోంది.. నిహారిక ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి సైంధవ్‌ను నిర్మిస్తు న్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈడిసెంబర్22న విడుదల కానుంది.




## 'బుట్టబొమ్మ' ముచ్చట్లు



స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే.. తెలుగులో ఆమె కెరీర్ ఓ రేంజ్‌లోసాగుతోంది..అల్లు అర్జున్‌తోస్టార్ట్ చేసి టాలీవుడ్ స్టార్ హీరోలందిరకీతోనటించింది. ప్రస్తుతం సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో కలిసి ఓచిత్రంచేస్తోంది.. మహేష్ ఒక అద్భుతమైన నటుడిని చెబుతుంది.. మహేష్28లోసినిమాలో లుక్స్ చాలా కొత్తగా ఉంటాయని పేర్కొంది... ఇక ఎన్టీఆర్ గురించి ఆమె ఇంట్రెస్టింట్ కామెంట్ చేసింది.. ఎన్టీఆర్‌కు తెలుగు బాగా వస్తుందని, బాగా మాట్లాడుతారని, ఎంత పెద్ద డైలాగ్ అయినా సరే ఇలా చూసి అలాచెప్పేస్తారని చెప్పింది.. ఎన్టీఆర్‌తో సెట్‌లోఉంటే హుషారుగా ఉంటుందని పేర్కొంది.. ఇక బనీతోసినిమా చేయటం చాలా సరదాగాఉంటుందని పేర్కొంది..

## ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా.... టూ సోల్స్..



కథలో కొత్తదనం ఉండాలే కానీ ఆసినిమా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు.. ఎలాంటి భారీ కాస్టింగ్ లేకుండానే కథనాన్ని ప్రేక్షకుడికి అర్థమయ్యేలామలిచి ఎంతో మంది కొత్త దర్శకులు సక్సెస్ అయ్యారు. అదేబాటలో ఇపుడు యువ దర్శకుడు శ్రావణ్ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. టు సోల్స్.అనే డిఫరెంట్ టైటిల్‌తో తన దర్శకత్వంలో రూపొం దిన కొత్త సినిమాను విడుదలచేయబో తున్నారు.. పరమకృష్ణ పిక్చర్స్ అండ్ క్రియేషన్స్ బ్యానర్‌పై విజయలక్ష్మి వేలూరి నిర్మించిన ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్‌పనులు పూర్తి చేసుకుంది.. రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఏప్రిల్ 21న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈమేరకు ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. వెండి తెరపై ఓ డిఫరెంట్ లవ్‌స్టోరీని చూడొచ్చని మేకర్స్ అంటున్నారు. త్రినాధ్ వర్మ, భావన సాగిహీరోహీరోయిన్లుగా నటించారు.. రవితేజ మహదాన్యం, మౌమిక రెడ్డి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.. మనకు ఎదరయ్యే ఏ పరిచయం కూడ యాధృచ్ఛికం కాదు అనే కథా నేపథ్యంలోగతంలో ఎన్నడూ చూడని ఆసక్తికర ఎలిమెంట్స్ జోడించి ఈ సినిమాను రూపొందించారని టీజర్, ట్రైలర్ స్పష్టం చేశాయి.. రెండు ఆత్మల మధ్య జరిగే ప్రయాణాన్ని సగటు ప్రేక్షకుడికి ఇంట్రెస్టింగ్ అన్పించేలా తెరకెక్కించారని తెలుస్తోంది..

## 'సామజవరగమన' ఫస్ట్ సింగిల్

శ్రీ విష్ణుహీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలోరూపందుతున్న ఫ్యామలీ ఎంటర్ టైనర్ సామజవరగమన... అనిల్‌సుంకర సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీ విష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల ైన సినిమా ఫస్ట్ గ్లింప్స్‌కు మం చి స్పందన వచ్చిది. సినిమా అవుట్ అండ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనరగా ఉండ బోతోందని భరోసా ఇచ్చింది.. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ వాట్‌టు డూ.. పాటను విడుదల చేశారు..



గోపీసుందర్ సంగీతం అందించారు.. శ్రీమణి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. జస్సీ గిఫ్ట్ ఈ పాటను ఆలపించారు.. ఈ పాటలో శ్రీవిష్ణు చేసిన మాస్ మూమెంట్స్ అలరించాయి.. దర్శకుడు అబ్బరాజుస్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. మే 18న ఈచిత్రం వేసవి కానుకగా రాబోతోంది.

## 'ఉగ్రం' ట్రైలర్‌పై క్లారిటీ

టాలీవుడు టాలెంటెడ్ నటుడు అల్లరి నరేష్ హీరోగా చేస్తున్న తాజా చిత్రం ఉగ్రం.. మిర్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. దర్శకుడు విజయ్ కనకమేడల తెరకెక్కిస్తున్నారు. సాలిడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. అల్‌రెడీ అల్లరి నరేష్, విజయ్ కాంబోలో వచ్చిన నాంది మంచి హిట్ కావటంతో ఈసినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పైగా టీజర్, పటలు కూడ ప్రామిసింగ్‌గా ఉండేసరికి ఇపుడు ట్రైలర్‌పై ఆసక్తి నెలకొంది.. ట్రైలర్ విడుదల తేదీపై మేకర్స్ ఇంట్రెస్టింగ్ వీడియోను విడుదల చేశారు. అల్లరి నరేష్ కెరీర్‌లో ఐకానిక్‌రోల్స్‌లో ఒకటైన





గాలిశ్రీను ఉగ్రంలోపోలీసు అయిన నరేష్ పాత్రను పరిచయం అయ్యి మాట్లాడితే ఎలా ఉంటుందో అన్నట్టుగా డిజైన్ చేసిన క్లిప్ వింటేజ్ అల్లరి నరేష్ కామెడీని చూపించింది..దీంతో ఈసినిమా ట్రైలర్‌ని ఈ ఏప్రిల్21న సాయంత్రం విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు..

## అల్లు అర్జున్ పుష్ప పార్ట్3 ఫిక్స్?




ఐకాన్‌స్టార్ అలు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శక త్వంలోప్రస్తుతం తెరకెక్కు తున్న పాన్‌ఇండియన్ మాస్ యాక్షన మూవీ పుష్ప 2 (ది రూల్).. ఇటీవల రిలీజ్ అయిన పుష్ప2 ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంది.. మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈమూవీ వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం కన్పిస్తోంది... అయితే విషయం ఏంటంటే.. తాజాగా టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ మూవీకి సీక్వెల్‌గా పుష్ప3 కూడ పక్కాగా రానున న్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ విషయంపై ఇండస్ట్రీ వర్గాలతోపాటు మీడియామాధ్యమాల్లో కూడ టాక్ వచ్చినప్పటికీ లేటెస్ట్ న్యూస్ ప్రకారం పుష్ప 3 కూడ మేకర్స్ లాక్ చేసినట్టు తెలిసింది. సుకుమార్ మూడవ పార్ట్‌ను మరింత అద్భుతంగా సిద్ధం చేయనున్నట్టు చెబుతున్నారు. దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ

స్టార్ భామ కాజల్ అగర్వాల్ తాజాగా కోస్టీచిత్రంతో ప్రేక్షకుల మందుకు వచ్చారు. తమిళంలో ఘోస్టీగా వచ్చిన ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది... అయితే ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమ వుతోంది.. ఏప్రిల్ 23న జీ తెలుగులో ప్రసారం కానుం ది.. కళ్యాణ్ దర్శకత్వం వహించారు. సీడ పిక్చర్స్ నిర్మించింది.. ఈచిత్రంలో యోగిబాబు, రెడిన్ కింగ్స్లీ, రాధిక శరత్‌కుమార్, ఊర్వశీ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. సామ్ సిఎస్ సంగీతం అందించారు.




## అన్నీ మంచి శకునములే నుంచి గలగల ఏరులా పాట విడుదల

స్వప్న సినిమా ప్రొడక్షన్ హౌస్ కథల ఎంపికలో ఎంత జాగ్రత్త తీసుకుంటుందో సంగీతం విషయంలో కూడఅంతే జాగ్రత్త తీసుకుంటుంది . స వ్వప్న సినిమా వారి గత సినిమాలన్నీ మ్యూజికల్ హిట్ ్స.. ఇపుడు నందిని రెడ్డి దర్శకత వ్వంలో సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన చిత్రం అన్నీ మంచి శకునములే.. సినిమా కూడ థియేటర్లలోకి రాకముందే మ్యూజికల్ హిట్ అవుతోంది.. సినిమాలోని మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు



థర్డ్ సింగిల్ గల గల ఏరులా పాటని విడుదల చేశారు. ఈ డ్రీమీ నెంబర్ ప్లజంట్‌గా ప్రారంభ మైంది.. మిక్కీ జె మేయర్ తనదైన శైలిలో శ్రోతలని మెస్మరైజ్ చేసే నెంబర్‌ను కంపోజ్ చేశారు.. విభిన్న వాయిద్యాలతో పాటనుచాలా రిచ్‌గా ఆర్కెస్ట్రేషన్ చేశారు. రెహ్మాన్ లిరిక్స్ రాశారు.. నకుల్ అభ్యంకర్, రమ్య భట్ అభ్యంకర్ గానం మరింత ఆకర్షణ తీసుకొచ్చింది.. ఇటలీలోని కొన్నిఅంద మైన లోకేషన్లలో ఈ పాట చాలా ప్లజెంట్‌గా చిత్రీకరించారు.. సంతోష్ శోభన్, మాళవిక నాయకర్ ఉత్సాహంగా కన్పించారు. వారి కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. అన్నీ మంచి శకునములే చిత్రంలో రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, సౌకార్ జానకి, వాసుకి పలువురు ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. దావూద్ స్క్రీన్‌ప్లే అందించగా, లక్ష్మీభూపాల డైలాగ్ రైటర్, దివ్య వాజయ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది..

## ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా కత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన తాజా చిత్రం దసరా... భారీఅంచనాలతో రిలీజ్‌కు వచ్చిన ఈసినిమా నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. ఇక ఈసినిమా ఇప్పటికే పలు చోట్ల థియేట్రికల్ రన్‌ను విజయవంతంగా కొనసాగిస్తుండగా, గత కొన్ని రోజుల క్రితం అయితే ఈసినిమా ఓటిటి డెబ్యూపై




ఇంట్రెస్టింగ్ బజ్ వచ్చింది. దీంతో ఈసినిమా మేలో రావచ్చని టాక్ రాగా ఇపుడు అయితేఈ సినిమా అధికారిక డేట్ అయితే వచ్చేసింది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్‌తో ఈసినిమా ఈ ఏప్రిల్ 27 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈసినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్తే..ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు..



## ఆశా జనకంగా రబీ పంట

గార, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండలంలో రైతులు వేసిన రబీ పంట ఆశా జనకంగా ఉంది. రైతులు వేసే ఈ ంండవ పంట పెట్టుబడి ఎక్కువైనప్పటికి దిగుబడి బాగుండడంతో ఆనందిస్తున్నారు. షుగర్లెస్ విత్తనాలు వాడడంతో ఎకరాకు సుమారు 30 బస్తాలు దాటి దిగుబడి వస్తుంది. ధర కూడా ఎక్కువగా ఉండడంతో రైతులు ఆనందిస్తున్నారు. ప్రస్తుతం పొట్టజొన్న కూడా బాగానే ఉండడంతో రైతులు ఆనందంతో ఈ పంటలను కోస్తున్నారు.

## 1108 జీవో రద్దు చేయాలని సీఎంకు వినతి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి తంపరలో ఏర్పాటు చేసిన ఈస్ట్కోస్ట్ పవర్ప్లాంట్ నిర్మాణానికి జారీ చేసిన 1108 జీఓ రద్దు చేయాలని పవర్ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ మాజీ అధ్యక్షుడు, ఆకాశలకువరం సర్పంచ్ సుగ్గు రామిరెడ్డి కోరారు. ఈ మేరకు మూలపేట పోర్టు శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి నౌపడలో ఆయన బుధవారం వినతిపత్రంఅందించి వివరించారు. అలాగే అప్పట్లో థర్మల్ పవర్ప్లాంట్కు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. పవర్ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకించినందుకు ఇప్పటికీ తన పేరును రౌడీషీటర్గా పోలీసు రికార్డులో చేర్చారని ఇప్పటికీ తొలగించలేదని ఆయన సిఎం దృష్టికి తెచ్చారు. అలాగే ఆకాశలకువరం పంచాయతీకి సంబంధించి సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు. దీనిపై ముఖ్యమ ంత్రి జగన్మోహన్రెడ్డి స్పందించి జిల్లా కలెక్టర్కి పరిశీలించాలని ఆదేశించారు

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు సంతబొమ్మాళిలో తెదేపా నేతలుఘనంగా నిర వ్రహించారు. పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలునిర్వహించి కేక్ కట్చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే దండుగోపాలపురంలో ఇటీవల అక్రమ కేసులలో ఇరికించిన తెదేపా సీనియర్ నాయకులు ఆరంగి వసంతరావు, బెండి అరుణ్కుమార్లను తెదేపా నాయకులువెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల తెదేపా నాయకులు జీరు భీమారావు, కర్రి విష్ణుమూర్తి, రెడ్డి అప్పన్న,కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, లమ్మత రవికమార్, చక్రవర్తి, చల్లజగ్గారావు, అల్లు రమేష్కుమార్, శిమ్మ గోవిందరావు, దూపాన కృష్ణారావు,సూరాడ భీమారావు, పప్పు కృష్ణారావు, కూచెట్టి భాను ప్రకాష్, యువనేతలు, తెలుగు యువత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ్మినేని ఖబడ్దార్, తప్పుడు కేసులు బనాయిస్తే ఊరుకోను

ఆమదాలవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త




తనపై తప్పుడు కేసులు తమ్మినేని బనాయిస్తే ఊరుకోనని జిల్లా టీడీపీపార్లమెంటరీ అధ్యక్షులు, ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆమదాలవలసలో శారదకళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన టీడీపీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతూ తమ్మినేనిపై విరుచుకుపడ్డారు. తనపై వ్యక్తిగతంగా తనపై తప్పుడు కేసులుబనాయించడానికి ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రయత్నిస్తున్నారని అలాఅయితే తాను ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే స్పీకర్ డిగ్రీసర్టిఫికేట్ తప్పుడు సమాచారంతో డిగ్రీలు పొందారని, రాష్ట్రానికి స్పీకర్గా ఉన్నవ్యక్తి తప్పుడు పనులు చేస్తూ తనపై తప్పుడు ఆరోపణలు చేయడం అవివేకమనిఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయపరంగా పోరాడితే తాను న్యాయంగానేఉంటానని, లేకుంటే ఇబ్బందులు పడతారని లేనిపోని ఆరోపణలు చేస్తూ తప్పుడు కసులు బనాయించడానికి ప్రభుత్వం తనపై చూస్తుందని అలాగైతే ఎంత దాకాఅయినా వెళ్తానని తమ్మినేనిపై విరుచుకుపడ్డారు. ఇటీవల కాలంలో పొందూరులోజరిగిన సంఘటన తనపై రుద్దుతూ తనపై హత్యానేరాలు మోపడం అవివేకమనితమ్మినేని కుటుంబ సభ్యులుచేస్తున్న ఆరాచకాలను ప్రజల ముందు ఉంచుతానని,ప్రజలే తేలుస్తారని నా పరంగా ఎటువంటి తప్పుడు పనులకు పూనుకోలేదన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన టీడీపీ నాయకులతో పాటు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ ,బి.వి.రమణమూర్తి, బి.గోవిందరావు, ఎ.రాంబాబు, జగన్నాధంనాయుడు,ఎ.రాము, శంకర్ప్రసాద్, బి.సత్యం, ఎం.సుజాత, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదినశుభాకాంక్షలు ఆయనకు తెలిపారు

## పదవులు కాదు ముఖ్యం ప్రజాసంక్షేమమే లక్ష్యం

బూర్జ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



పదువులు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన నాడే రాజకీయనాయకునికి మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ పీరుకటవిశ్వప్రసాదరావు అన్నారు. గురువారం రాజుపేట గ్రామంలో ఉన్న తననివాసగృహంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగాభ్రష్టు పట్టాయని, నాయకులు విలువలను కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని, నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు.దీంతో ప్రజలు దుర్భరమైనటువంటి జీవితాన్ని అనుభవిస్తున్నారని విచారిస్తేకానీ తిండి లేక ఉండటానికి ఇల్లు లేక తాగడానికి గుక్కెడు గంజినీళ్లు కూడాదొరక్క ఆకలితో అలమటించే పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా కొంత మందికి అందించే సంక్షేమ పథకాలు పల్లెటూరిలకు ఉపయోగం లేదని ప్రజలకు శాశ్వతమైన పథకాలను అందించిఅభివృద్ధి చేసి చూపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పాలనలో ప్రజలుసుభిక్షంగా లేరని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీంతో సమస్యలతోసతమతమవుతున్న ప్రజలు తన వద్ద వారి బాధలు, గాధలను విన్నవించారన్నారు. మళ్లీ మీరు రాజకీయాల్లోకి వస్తే కానీ మా బతుకులుబాగుపడవని జనం ఆయన వద్ద మొరపెట్టుకున్నారన్నారు.దీంతో వారికి న్యాయంచేయాలనే ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీని వీడి మాకుటుంబసభ్యంతా ఐక్యంగా జిల్లాలో ఉన్న మా అభిమానులతో కలిసి మళ్లీ ప్రత్యక్షరాజకీయాల్లోకి రానున్నామని ఆయన పేర్కొన్నారు. మా నాన్న పీరుకట్లవెంకటప్పలనాయుడు, చిన్నాన్న పీరుకట్ల సూర్యనారాయుడు గతంలో పాలకొండనుంచి పెదిశెంగా మా కుటుంబ రాజకీయంలోకి అడుగు పెట్టిందని నేతేతరవరకు సుధీర్ఘ రాజకీయాలు నెరపుతున్నామని ప్రజలకు అందుబాటులో ఉండి పల్లెలఅభివృద్ధి చేస్తూ వారి మన్ననలు పొందడమే ధ్యేయంగా పని చేశామన్నారు.అప్పట్లో మేము అందించిన సేవలను ప్రజలు గుర్తించి మళ్లీ మా కుటుంబరాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నారని ఆయన అన్నారు. తాను ఒకసారి తన సతీమణివిజయలక్ష్మి రెండుసార్లు ఎంపీపీగా, కోఆరేటివ్ సొసైటీ అధ్యక్షురాలిగా, డీసీసీబీడైరెక్టర్గా, చిన్నాన్న, చిన్నమ్మ పీరుకట్ల సూర్యనారాయణ, సీతారామలక్ష్మమ్మజెడ్పీటీసీగా తన సోదరుడు ప్రభాకర్రావు తోటపాటు సర్పంచ్గా,వైస్ ఎంపీపీగా పని చేసేవారన్నారు. మా కుటుంబం కాంగ్రెస్లో ఉన్నప్పుడుఒకగిరిడ్డ కాలువ అభివృద్ధికి ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అలాగే ప్రతి ఏడాది పిల్ల కాలువలను పూడికలు తీయించి రైతులకు పొలాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. అలాగే జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కోల్డ్ఎంసేలు, మనబడిలో విద్యుత్ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదే విధంగా బూర్జ మండలంస్నిజిల్లాలో ఉత్తమ మండలంగా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకు రావడానికి మళ్లీరాజకీయాల్లోకి త్వరలోనే మా కుటుంబం వస్తుందని, ఏ పార్టీ అనేది ఇంకానిర్ణయించుకోలేదని ఆయన తెలిపారు. అలాగే మేము మా చిన్నాన్న ఒకేకుటుంబంగా ఉండి అపోహలు లేవని అన్నదమ్మలమేనన్నారు.




## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పలాస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా పలాస పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించి పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాశీబుగ్గ రామాలయం సముదాయంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో గౌతు శిరీషతో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు


పాతపట్నం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



వంశధార ప్రాజెక్ట్ రైట్ మెయిన్ కెనాల్వద్ద 176.35 కోట్ల రూపాయలతోనిర్మించనున్న హిరమండలం ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రివైఎస్జగన్మోహన్రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి మూలపేట హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని గౌరవప్రదంగా కలిసి హార్దిక స్వాగతంపుమాలలతో పలికారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రితోకలిసి పాల్గొన్నారు. అడిగిన వెంటనే హిరమండలం ఎత్తిపోతల పథకానికి నిధులుమంజూరు చేసిన సందర్భంగా జగన్మోహన్రెడ్డికి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన డైరెక్టర్

జలుమూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలంలోని రాణా కూడలిలో చలివేంద్రంను తూర్పుకాపు డైరెక్టర్ బుకేలాపు రంజిత్కుమార్ ప్రారంభించారు. ఇతను నేచర్ సేవ్ సొసైటీ సంఘమునకుఅధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రతదృష్ట్యా ప్రయాణీకులు, పాదచారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తున్నట్లుతెలిపారు. ప్రతి సంవత్సరం ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొయిలాపు శంతారావు, ఎన్ని శ్రీధర్, చల్లవానిపేట కోఆపరేటివ్ డైరెక్టర్ సత్యం, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వేలంపాట మూడు లక్షలు

జలుమూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



శ్రీముఖలింగం గ్రామ పంచాయతీ రోజువారి మార్కెట్ వేలంపాటను గురువారంఇఓపిఆర్డి ఉమామహేశ్వరరావు తెలిపారు. డిఎల్పిఓ ఆదేశాలుమేరకు వేలంపాట మొద టిగా ఒక లక్ష 30వేలుకు ప్రారంభించగా ఉమాచం ద్రపండా 3లక్షల 18వేల 500లకు వేలం పాటుకోవడం జరిగినట్లు ఇఓపిఆర్డి తెలిపారు. ఈ కార్యక్రమంను సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ అధ్యక్షతన ఎంపిటిసి హరిప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

మెళియాపుట్టి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రంజాన్ మాసంలో భాగంగా మెళియాపుట్టి మండలంలోని పట్టుపురంలోఉమ్మెశో మసీదులో పాతపట్నం నియోజకవర్గ నాయకులు గేదెల చైతన్య ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయనతో పాటు జనసేన నాయకులు దుక్కబాలరాజు, పిట్ట హరికృష్ణ, సయ్యద్ లాలూ, సంపతిరావు, మాధవరావు, చింతల ప్రశాంత్, పడాల కార్తీక్ పత్రి మణికంఠ, గణేష్, సవర రామ్మూర్తి, సందీప్తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన రాష్ట్రష మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ముస్లీంలకు పరమ పవిత్రమైనది రంజాన్ మాసం. ఈ నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన నియోజకవర్గంలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల జామియా మసీదులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముస్లీంలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రి వారితో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి విందును ఆరంగించారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం వేషధారణలో కనిపించారు. ముస్లింలను సన్మానించి, వారికి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.మంత్రితో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్చైర్మన్, కౌన్సిలర్లు, పలాస ఎంపీపీ ప్రతినిధి, వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ చైర్మన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోరుకొండ సైనిక్ పాఠశాలకు సోమనాధపురం విద్యార్థి ఎంపిక

కోటబొమ్మాళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలం కురుడుపంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన దండాసి జస్వీర్ చంద్ కోరుకొండ సైనిక్ పాఠశాలకు ఎంపికయ్యాడు. విద్యార్థి 3, 4, 5 తరగతులు ఎంపీపీఎస్ సోమనాధపురంలో విద్యను అభ్యసించాడు. విద్యార్థితండ్రి చంద్రమోహనరావు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. మొదటికౌన్సిలింగ్లో భువనేశ్వర్లోని సైనిక్ పాఠశాలకు ఎంపికైనప్పటికి 2వకౌన్సిలింగ్లో కోరుకొండ సైనిక్ పాఠశాలలో సీటు రావడంతో ఈ నెల 24నపాఠశాలలో చేరనున్నట్లు విద్యార్థి తండ్రి తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్లమండలంలోని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## నాయకమ్మగూడ రేషన్డిపో పరిశీలన

సీతంపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

సీతంపేట మండలం పొల్ల పంచాయతీలోని నాయకమ్మగూడ రేషన్డిపోను ఐటిడిఎ పిఓ కల్పనకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగాడిపోలోని సరుకులను పరిశీలించారు. కందపప్పు నిల్వలు ఎక్కువగా ఉన్నాయని, అమ్మకాలు జరపట్లేదని ప్రశ్నించారు. అదే విధంగా స్టాక్ రికార్డులు సక్రమంగాలేకపోవడం చూసి డీలర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ సరుకుల జాబితా,ధరల పట్టిక ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్, ఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్టూరు వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

కొత్తూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామ పంచాయతీలైన మెట్టూరు బిట్ 1 మరియు బిట్ 2లో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆయన నిర్వాసిత గ్రామాల్లోనిపురవీధుల్లో తిరగడంతో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారుప్రధానంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనన్న బలమైనసంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కలమట ప్రజలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు పొత్రకొండ మోహనరావు, మండలతెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటేశ్వరరావు, నీలకంఠాపురం సర్పంచ్ప్రతినిధి కొప్పల రామకృష్ణ, కుద్దిగాం సర్పంచ్ నెల్లి అచ్యుతరావులతో పాటు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ

కొత్తూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ పంచాయతీలో స్థానికసర్పంచ్ పెదకోట సాధుబాబు ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభనిర్వహించారు. ఈ మేరకు సమావేశంలో 2022-23 ఏడాదికి సంబంధించిపంచాయతీకి నిధులు ఎంతెంత జమ అయ్యాయి. అలాగే ఎంతెంత ఖర్చుజరిగిందన్న సమాచారాన్ని గ్రామసభకు హాజరైన సభ్యులకు సవివరంగా చదివి వివరించినట్లు సర్పంచ్ సాధుబాబు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. దీంతో పాటుపారాపురం రిజర్వాయర్ మిగులు భూముల సాగుకుగాను లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ను ప్రభుత్వం మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామసభతీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ పెద్దకోట సాధుబాబుపంచాయతీ కార్యదర్శి విద్య మరియు సంక్షేమ సహాయకులు, మహిళా పోలీస్,వాలంటీర్లు పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతంపేట ఐటీడీఏ పీఓను మర్యాదపూర్వకంగా కలిసిన లోతుగెడ్డ

కొత్తూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సీతంపేట పీఓగా కల్పనాకుమారి బాధ్యతలు చేపట్టిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకుకొత్తూరు మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీ ఎస్.సావిత్రి లోతుగెడ్డ తులసీవరప్ర సాదరావు తన అనుచరులతో పీఓ కల్పనాకుమారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువ కప్పి ఘన సత్కారం చేసి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా వీరిరువురూ అడ్డంకి పంచాయతీలోని అబలాసింగిరోడ్డు మరియు గొట్టిపల్లి నుంచి కోతంగూడ రోడ్డు గురించి వివరించి రహదారి సౌకర్యం లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. చాలా మందిగిరిజన మహిళలు గర్భిణీలుగా ఉన్నప్పుడు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందనితెలిపారు. ఒకసారి వీలైతే వచ్చి చూడవల్సిందిగా ఆమెను కోరారు. విషయాన్నితెలుసుకున్న ఐటీడీఏ పిఓ సానుకూలంగా స్పందించి వచ్చి చూస్తానని చెప్పినట్లుతెలిసింది. అలాగే వేగంగా రోడ్డులు అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారనితెలిపారు. పీఓను కలిసిన వారిలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగడ్డె తులసివరప్రసాదరావు కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్కుమార్, కొయిలాపు సంజీవరావు, సవర రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

గార, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల దేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులుఎల్.రాధాకృష్ణరెడ్డి, జల్లు రాజీవ్ ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చంద్రబాబు విజయంఖాయమని ప్రస్తుతం జగన్పై ప్రజలకు నమ్మకం లేదని అన్నారు. కార్యక్రమంలోమాజీ ఎంపీపీ గుండ భాస్కరరావు, అంబటి చక్రధరరావు, పొట్నూరు వైకుంఠరావు, కృష్ణమూర్తి, తమళ్ల అబ్బాయినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుంది

ఆమదాలవలస, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు రోజువారీ మెనూ పద్ధతిలో, జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రతిరోజు మధ్యాహ్నం అందిస్తున్న భోజనంలో పిల్లల ఎరుగుదలకు, బుద్ధి వికాసానికి మరియు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగాఉండేందుకు ఉపయోగపడుతున్నట్లు మండల విద్యా సంక్షేమాధికారి, ఎపిఎంఫైడి కూర్మారావు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో గల 1వ వార్డుతిమ్మాపురం పాఠశాలను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారాఅక్షయపాత్ర వారు అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి ఉపాధ్యాయులుమరియు పిల్లలతో మాట్లాడారు. కొంత మంది పిల్లలు స్కూల్లో తినడం లేదనిగుర్తించి పిల్లలు చెప్పిన కారణాలు తెలుసుకున్నారు. పిల్లలు ఆరోగ్యంగాపెరుగుదలకు సంబంధించి అవసరమైన దినుసులు ఉండేటట్లు పెడుతున్న పౌష్టికాహారాన్ని పిల్లలందరూ తినేటట్లు పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకుసమావేశం పెట్టి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.నాడునేడు పథకం ద్వారా పిల్లలకు చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు నిత్యం నీటి సరఫరాతో ఆడపిల్లలకు, మగ పిల్లలకు వేరువేరుగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జగనన్న విద్యాకానుకపేరుతో పిల్లలకు యూనిఫామ్ బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోట్పుస్తకాలు, బెల్టు,బూట్లు, స్కూల్ బ్యాగ్తో పాటు ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీ కూడా ప్రభుత్వంపిల్లలకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుపొన్నాడ సౌజన్యతో పాటు సహచర ఉపాధ్యాయులు బొడ్డేపల్లి మల్లేశ్వరి,జి.పాల్బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సమస్యలకోసం పోరాటం చేసేది జనసేనపార్టీ

కవిటి,ఏప్రెల్20ప్రభాతవార్త:



సమస్యలకోసం పోరాటం చేసేది జనసేనపార్టీయే నంటూ ఇచ్చాపురంనియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త ధాశరి రాజు అన్నారు.గురువారంనాడు కవిటిమండల కేంద్రంలోగల ప్రయాణీకుల విశ్రాంతి భవనంలో కవిటిలో డిగ్రీకళాశాల ఏర్పాటు చేయాలంటూ ధర్నాను నిర్వహించారు.ఈ ధర్నాలో పాల్గొన్న ధాశరి రాజు మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసరాలు,హక్కులుగా ఉన్న విధ్య,వైద్యం అందంచడంలో అధికార ప్రతిపక్షపార్టీలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని ధ్వజమెత్తారు.ఈ సందర్భముగా స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్కు మద్దతు పలికారు.ఉద్దానంలో ప్రధానంగా ప్రభలుతున్న కిడ్నీ వ్యాధిపై జనసేననేత పవన్కళ్యాణ్ స్పందిస్తే తప్పా ప్రభుత్వాలు దిగిరాలేదని వచ్చినా కంటితుడుపు చర్యేనంటూ వ్యంగంగా అన్నారు.సంక్షేమ పథకాలంటూ ఓట్లుకోసం ఆత్రుత పడుతున్నారు తప్పా ప్రధాన సమస్యలు పరిష్కరించడంలో విపలమౌతున్నారని ఎద్దేవా చేసారు.కవిటి మండలంలో ఆర్ధిక,సామాజిక విధ్యాపరంగా వెనుకబడి ఎన్నోకులాలు,జాతులువారు ఉన్నారని విధ్యకోసం డబ్బులు వెచ్చించలేక ఎందరో విధ్యార్ధులు డ్రాపౌట్స్గా మిగులుపోతున్నారని తక్షణమే కవిటిమండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో నియోజకవర్గానికి చెందిన పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పపరిష్కారంపై ప్రత్యేక చొరవ

కవిటి,ఏప్రెల్20ప్రభాతవార్త:



గ్రామ సమస్యలు పపరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు కవిటిమేజర్పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈమేరకు గురువారంనాడు మండలకేంద్రంలోగల సచివాలయంలో పలుశాఖాదికారులుతో ప్రత్యేక గ్రామసభను నిర్వహించి పలు సమ స్యలపై చర్చలు చేసారు.ఈ సందర్భముగా లక్ష్మణరావు మాట్లాడుతూ పంచాయితీ పరిదిలోగల పలు సమస్యలుపై ప్రత్యేక దృష్టి సారించామని వీటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో ఇఆర్డిఓ శివాజీ పాణిగ్రహి,ఇఓ వీరబద్రస్వామి, ఎంపిటిసిలు పూడి నీలాచలం,దుద్ది హేమలత ధర్మారావు,శంకరరావు,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన,వైసిపి నేతలు పిన్నింటి జైరామ్,బెందాళం రమణమూర్తి,పలువురు వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## పేద విధ్యార్ధులకు కల్పతరువు శ్రీచింతామణి ట్రస్టు

కవిటి,ఏప్రెల్20ప్రభాతవార్త:



పేద విధ్యార్ధులకు కల్పతరువుగా శ్రీచింతామణిట్రస్టు హైదరాబాద్ వారు నిలుస్తున్నారు.గత రెండేళ్ళు కాలంలో ఎందరో పేద ఉత్తమ విధ్యార్ధుల పైచదువులకు ఆర్ధిక ప్రోత్సాహం కల్పిస్తున్నారు.అందులో బాగంగా గురువారంనాడు కవిటిలోగల శ్రీచింతామణిదేవస్థానం ప్రాంగణంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులమీదుగా కొత్తపాలెం గ్రామానికి చెందిన కర్రి చందనం యోగేశ్వరి కుమార్తె కర్రి కళ్యాణికి ఎంఎస్సి చదువు నిమిత్తమై 20వేల రూపాయిల చెక్కును అందించాఉ. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ బెందాలం వెంకటేవ్వరరావు,కవిటి అగ్నికులక్ష త్రియకులనాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి,పెద్ద పొల్లాయి సింహిచలం,ఉషోదయ ప్రతినిధులు బెందాళం రంగారావు,వార్డుమెంబరు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాదికూలీలకు వేసివి దృష్ట్యా ఓఆర్ఎస్ పేకెట్లు

కవిటి,ఏప్రెల్20ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల సంస్థ ఆదేశాలు ప్రకారం ఉపాధికూలీలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా దాహార్తిని అలానే బలాన్ని చేకూరర్చే ఓఆర్ఎస్ పేకెట్లును పంపిణీ చేసే కార్యక్రమము మండలపరిషత్ ఉపాధ్యక్షులు కర్రి గోపయ్య చేపట్టారు.ఈమేరకు గురువారంనాడు కర్రివానిపాలెం గ్రామమువద్ద గెనామరిగెడ్డ వద్ద ఉపాధిపనులు చేపడుతున్న కూలీలకు ఆశవర్కర్ సమక్షంలో ఓఆర్ఎస్ పేకెట్లు పంపిణీ చేసే కార్యక్రమము చేపట్టారు.ఈ విధంగా ఉపాధికూలీలకు ఎండ తీవ్రతనుంచి రక్షణ కల్పించే కార్యక్రమము చేపడ్డడంతో కూలీలంతా సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమములో బెజ్జిపుట్టుగ పంచాయితీ కన్వినర్ దీనబందు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార



రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్లధర్మారావు అన్నారు. చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు సందర భంగాచిదంబరేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడే కేక్ కట్ చేసివేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల జయదేవ్యాదవ్, లోపింటిపద్మనాభం, కృష్ణయ్య, ఢిల్లీ లోహిదాసు, కృష్ణ, గిరీష్, కాళ్ల అర్జునుడు,పరశురాం, జన్నెల సంతోష్, సాలిన జగదీష్, రెయ్యి జానకిరావు, నందిగాం కోటి,సంతోష్ రథో, బోర ప్రసాద్, దక్కత విశ్వనాధరెడ్డి, పురుషోత్తం, కిరమణి, గోపి,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల స్మశానవాటికకు నిధులు మంజూరు చేయండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



క్రైస్తవుల స్మశానవాటిక అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ మరియుమున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్కుమార్లు కోరారు. ఈ మేరకుముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆంధ్రా, ఒడిశాసరిహద్దుల్లో గల నియోజకవర్గంలో 62 చర్చిలు ఉన్నాయని, 14679 మందివిశ్వాసకులు ఉన్నారని చెప్పారు. బ్రిటిష్ కాలం నాటి స్మశాన వాటిక ఉందనిచెప్పారు. దానికి రహదారి నిర్మించాలని, ప్రహరీ నిర్మించాలని కోరారు. క్రైస్తవకమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## జ్ఞానభారతిలో సైన్స్ టాలెంట్ టెస్ట్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

సిబిఎస్ఇ బోర్డు ఆధ్వర్యంలో స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్మీడియం స్కూల్లోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. 8 నుంచి పైతరగతులకు నిర్వహించినటాలెంట్ టెస్ట్కు 120 మంది హాజరయ్యారు. సెక్రటరీ జోహార్ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, హెచ్ఎం ఐబి పండా, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటబొమ్మాళి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదినం పురస్కరించుకుని గురువారం కోటబొమ్మాళిలోని కొత్తమ్మతల్లి ఆలయంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేకపూ జలు నిర్వహించారు. అనంతరం కేక్ను కోసి అందరికీ పంచిపెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ మండల అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, కోరాడ చిన గోవిందరావు, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటిసి సభ్యురాలు బాడాన రమణమ్మ, బోయిన సత్యశ్రీనివాస్,ఎస్.రామ్కుమార్, బోయిన ద్వారకానాథ్, మట్ట లక్ష్మణరావు, గొందు లక్ష్మణరావు,తంగుడు సునీల్, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), గంగు సుదర్శనరావు, బోరఅప్పారావు, జి.నర్సింగరావు, చింతల సింహాచలం, వాన భాస్కరరావుతదితరులు పాల్గొన్నారు.

హరిశ్చంద్రపురంలో:మండలంలోని హరిశ్చంద్రపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు మాజీ సర్పంచ్ మరియు టెక్కలినియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజసత్యన్నారాయణ ఆధ్వర్యంలో కేక్ను కోసి ఘనంగా జన్మదిన వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ కార్యకర్త హనుమంతు అప్పలరాజు, జి.అప్పన్న, కింజరాపు యువసేన సభ్యులు తదితరులుపాల్గొనగాఅనంతరం ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.

21-04Pg10exHMNWJQEGL:Layout 1 4/21/23 12:53 AM Page 1



# మొహాలిలో చెలరేగిన ఆర్సీబీ

## 24 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

**మొహాలి, ఏప్రిల్ 20:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 27వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో ఆర్సీబీ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొహాలి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ అదిరిపోయే ఆటతీరు చూపించింది. పంజాబ్‌కింగ్స్‌పై బౌలింగ్; ఫీల్డింగ్‌లోకూడా మెరుపులు మెరిసిన ఆర్సీబీ 24 పరుగుల తేడాతో సులువుగా విజయం సాధించింది. మ్యాచ్‌లో గెలిచే అవకాశం ఉన్నా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు తడబడటంతో చేజార్చుకున్నారు. జట్టులో ఇద్దరు టాప్ ఆర్డర్ బ్యాటర్లు లేనిపరుగు కోసం ప్రయత్నించి రనౌట్ అయ్యారు. పేసర్ మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లు తీసి ఆర్సీబీ విజయంలో క్రియాశీలకంగా నిలిచాడు.



మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 174 పరుగులుచేయగా పంజాబ్‌కింగ్స్‌టీమ్ 18.2 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ డుప్లెసిస్ 84 పరుగులుచేసాడు. 56 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదుసిక్స్‌లు బాదాడు. తాత్కాలిక కెప్టెన్ విరాట్‌కోహ్లీ 59 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఐదు ఫోర్లు ఒకసిక్స్‌సాధించాడు. ఇద్దరూ మొదటి వికెట్‌కు 137 పరుగులుచేసినా తర్వాత వచ్చిన బ్యాటర్లు మాక్స్‌వెల్ పరుగులు బోణీచేయలేదు. దినేశ్‌కార్తీక్ ఏడు, లూమర్ ఏడు పరుగులుచేసారు. షబాజ్ అహ్మద్ ఐదుపరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. బెంగలూరు 174 పరుగులతోనే సరిపెట్టుకుంది. పంజాబ్‌కింగ్‌స బౌలర్లలో హర్‌ప్రీత్ రెండు, అర్షదీప్ ఎలిస్, చెరోవికెట్‌తీసారు.



# ఐపిఎల్‌లో కోహ్లీ అరుదైన రికార్డు

మొహాలి: ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు నమోదుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తో మొహాలి వేదికగా గురువారంజరిగిన మ్యాచ్‌లో 47 బంతులతో కోహ్లీ ఐదుఫోర్లు ఒకసిక్స్‌సాయంతో 59 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌కి ఆర్సీబీ కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన కోహ్లీ ఓపెనర్ డుప్లెసిస్84 పరుగులతోకలిసి తొలివికెట్‌కు 137 పరుగులు భాగస్వామ్యం కూడా తెచ్చాడు. దాంతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మ్యాచ్‌లో హాఫ్‌సెంచరీ నమోదుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో 100 సార్లు 30కిపైగా స్కోరుచేసిన తొలిప్లేయర్‌గా నిలిచాడు. 2008 నుంచి ఐపిఎల్ జరుగుతుంటే ఈ 16 ఏళ్లలో ఏప్లేయర్‌కి కూడా ఈరికార్డుసాధ్యంకాలేదు. సుదీర్ఘ ఐపిఎల్ కెరీర్‌లో 229 మ్యాచ్‌లు ఆడిన విరాట్‌కోహ్లీ 129.63 స్ట్రైక్‌రేట్‌తో 6903 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డు సాధించాడు. 2008నుంచి ఆర్సీబీ టీమ్‌కి విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. ఇలా ఒకే జట్టుకి 16 ఏళ్లపాటు ఆడిన ఏకైక ప్లేయర్‌గా ఇప్పటికే కోహ్లీకొనసాగుతున్నాడు. ఆర్సీబీ తరపున ఐదు సెంచరీలు బాదిన కోహ్లీ 603 ఫోర్లు, 229 సిక్సర్లు కొట్టాడు. అలాగే బౌలింగ్‌చేసి నాలుగు వికెట్లు కూడా తీయడం కొసమె రుపు.కానీ బెంగళూరు టీమ్‌కి టైటిల్‌ని మాత్రం అందించ లేక పోయాడు.



# సిఎస్కేతో అమీతుమీకి సన్‌రైజర్స్ సిద్ధం

## నేడు చేపాక్ స్టేడియంలో 29వ ఐపిఎల్ మ్యాచ్

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి పాలయిన సన్‌రైజర్స్‌జట్టు మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. శుక్రవారం చెన్నైలో చేపాక్‌మైదానం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుసోటములతో టోర్నీని ప్రారంభించిన సన్‌రైజర్స్ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. సొంతగడ్డపై ముంబయి ఇండియన్స్‌తోమ్యాచ్‌ను వైఫల్యాలతో చేజార్చుకుంది. ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ పటిష్ఠంగా కనిపిస్తోంది. ఇరుజట్లమధ్య హోరాహోరీ పోరు తప్పేలాలేదు. సన్‌రైజర్స్ జట్టులో స్టార్ ఆటగాళ్లు మొత్తం ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. పేలవ బౌలింగ్, మిడిలార్డర్ వైఫల్యం కనిపిస్తోంది. ముంబయితోమ్యాచ్‌చివరిలో ధారాళంగా పరుగులిచ్చుకోడం, బ్యాటింగ్‌చివరిలో ధీటుగా ఆడలేకపోవడం సన్‌రైజర్స్ కొంపముంచింది. జమ్ము ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్‌మాలిక్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. యార్కర్ల కింగ్ నటరాజన్‌పై వేటు పత్వదు.చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలం కావడంతో లోకల్‌భాయ్ వాషింగ్టన్‌సుందర్, మాయంక్ మార్కండేలు కొనసాగుతారు.నటరాజన్‌కు కూడా ఇది హోంగ్రౌండ్ అయినా పేలవమైన ఫామ్‌ుండటం సమస్యగా మారింది నట్టూను కొనసాగిస్తే ఉమ్రాన్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. బౌలింగ్‌లో భువీ ఒక్కడే రాణిస్తున్నాడు. మార్కోజాన్సెన్ వికెట్లు తీసినా పరుగులు ఇచ్చేస్తున్నాడు. మయాంక్ మార్కెండే గత మ్యాచ్‌లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. మయాంక్ అగర్వాల్ కూడా ఫామ్‌లోకి రావడంతో బ్యాటింగ్‌లో మార్పులు ఉండకపోవచ్చు. టాప్ ఐదు బ్యాటర్లలో ఏ ముగ్గురురాణించినా సన్‌రౌజర్స్‌కు తిరుగు ఉండదు. మయాంక్ అగర్వాల్, హ్యారిబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, మార్కోజాన్సెన్, వాషింగ్టన్‌సుందర్, మయాంక్ మార్కంటే భువనేశ్వర్‌కుమార్ ఉమ్రాన్‌మాలిక్, టి టనరాజన్‌లుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్ సమద్ కొనసాగుతాడు.

# బ్యాటింగ్ వైఫల్యమే ఓటమిని శాసించింది

## పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శామ్‌కరన్



**మొహాలి:** బ్యాటింగ్‌లో వైఫల్యంతోపాటు వర్షం వస్తున్నదన్న ఆలోచనతో మ్యాచ్‌లో తమ పతనం శాసించిందని పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ సామ్ కరన్ అన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో పేలవమైన బ్యాటింగ్‌తోపంజాబ్‌కింగ్స్ 24 పరుగులతేడాతో ఓటమిపాలయింది.మ్యాచ్ తర్వాత ఓటమి గల కారణాలను సామ్‌కరణ్ వెల్లడించాడు. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్‌లు అద్భుత బ్యాటింగ్‌చేసారని కొనియాడాడు.మేం అద్భుతంగానే బౌలింగ్‌చేసాం. కానీ కోహ్లీ డుప్లెసిస్‌లు అసాధారణ బ్యాటింగ్‌చేసారు. అయితే మేం వారిని తక్కువ స్కోర్‌కే పరిమితంచేసాం. కానీ పేలవ బ్యాటింగ్‌తో ఓటమి పాలయ్యాం. ఆర్సీబీ బౌలర్లు మంచి బౌలింగ్‌చేసారు. దాంతో మేం వెంటవెంటనే వికెట్లు కోల్పోయామని రెండురనౌట్లు కూడా మా విజయావకాశాలను దెబ్బతీసాయని శామ్‌కరన్ చెప్పాడు. దీనికితోడు వర్షం వస్తుందన్న భయం కూడా ఓటమిని శాసించిందని వికెట్ బాగున్నప్పటికీ ప్రనాళికలకు తగ్గట్లు బ్యాటింగ్‌చేయలేకపోయామన్నాడు. మా బ్యాటింగ్‌తీరును విశ్లేషించుకోవాలని అన్నాడు. శనివారం ముంబైతో జరిగే మ్యాచ్‌తో మా సత్తాచూపిస్తామని, అక్కడ ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నామని, ముంబయి వికెట్ మా బౌలింగ్‌కు సరిపోతుందని శామ్‌కరన్ చెప్పాడు.

# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు ఆసీస్‌జట్టు ఖరారు



**మెల్‌బోర్న్:** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్, యాషెస్ సిరీస్‌లో మొదటి 2 టెస్టులకోసం ఆస్ట్రేలియా సెలక్టర్లు 17 మందితోకూడిన జట్టునుప్రకటించారు. ఓవల్ వేదికగా జూన్ ఏడున ప్రారంభం కానున్న ప్రపంచ టెస్ట్ ఫైనల్‌కోసం ఎంపికచేసిన జట్టులో డేవిడ్ వార్నర్‌కు చోటు దక్కింది. గత ఫిబ్రవరిలో భారత్‌తో జరిగిన టెస్టుసిరీస్‌లో వార్నర్ మోచేతికి గాయం అయింది. ఆ గాయంనుంచి కోలుకున్న వార్నర్ ఇపుడు ఐపిఎల్‌లో వాడుతున్నాడు. మిచెల్‌మార్ష్, రెన్‌షాలకు కూడా స్థానం లభించింది. తల్లి అనారోగ్యంకారణంగా భారత్‌తో టెస్టుసిరీస్‌మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన పాట్‌కమిన్స్ భారత్‌తో జరగనున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌కు కెప్టెన్సీ తీసుకున్నాడు. ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్‌ను నాలుగేళతర్వాత తొలిసారి టెస్టులకు ఎంపికచేసారు. గాయాలతో సతమతం అయిన మార్ష్ ఇటీవ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటడంతో డబ్ల్యుటిసి ఫైనల్‌తోపాటు యాషెస్ తొలిరెండు టెస్టులకోసం ప్రకటించిన జట్టులో ఉన్నాడు. అందరూ ఊహించినట్లే ప్రధాన ఆటగాళ్లను ఫైనల్‌కు ఆసీస్ ఎంపికచేసింది. డేవిడ్ వార్నర్,ఉస్మాన్‌ఖ్వాజాకు బ్యాటకప్ ఓపెనర్‌గామార్కస్ హ్యారీస్‌ను ఎంపికచేసారు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌తోపాటు మిచెల్‌మార్ష్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్‌బోలాండ్‌రూపంలోనలుగురు పేసర్లను ఎంపికచేసారు. కామెరాన్‌గ్రీన్, మిచెల్‌మార్ష్‌లాంటి ఆల్‌రౌండర్లతోపాటు నాథన్ లియన్, టాడ్‌మర్ఫీరూపంలో ఇద్దరుస్పిన్నర్లకు సైతం ఛాన్స్ ఇచ్చింది. జట్టులో ప్యాట్‌కమిన్స్ కెప్టెన్‌గా ఉంటాడు. స్కాట్ బోలాండ్, అలెక్స్‌కేరీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హారీస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్‌హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్‌ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియాన్, మిచెల్‌స్టార్క్, టాడ్‌మర్ఫీ, మాథ్యూరెన్‌షా, స్టీవ్‌స్మిత్ మిచెల్ స్టార్క్ డేవిడ్ వార్నర్లు జట్టులో ఉంటారు. భారత్‌తో టెస్టు ముగిసిన తర్వాత జూన్ 16నుంచి 20 తేదీల్లో తొలిటెస్టు జరుగుతుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఈమ్యాచ్ ఉంటుంది. జూన్ 28 నుంచి జులై 2 తేదీలమధ్య లార్డ్స్‌వేదికగా రెండోటెస్టు ఉంటుంది. ఈ రెండుటెస్టులకు కూడా ఈ 17 మంది ఆటగాళ్లే ఉంటారు. యాషెస్ సిరీస్‌లో చివరిమూడు టెస్టులు హెడింగ్లీ,ఓల్డ్‌ట్రాఫర్డ్, ది ఓవల్ వేదికగా జరుగుతాయి.

# రెండోసారి తండ్రి అయిన సఫారీ మాజీక్రికెటర్

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాక్వెస్ కలిస్ రెండోసారి తండ్రి అయ్యాడు. భార్య చార్లీన్ పండంటి పాపాయికి జన్మనిచ్చింది. 47 ఏళ్ల కలిస్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించాడు. అందమైన అమ్మాయిని పరిచయం చేస్తున్నా చోలే గ్రేస్ కలిస్ ఈ ఉదయం 8.37 గంటలకు జన్మించింది. మాచిన్నారి రాకుమారి 2.88 కిలోల బరువుతో పుట్టింద.ి ఇప్పటికే తానుడాడీ చేతిని పట్టేసుకుంది. తల్లీకూతురు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. జోష్‌కితన చిట్టిచెల్లెలు ఎంతో నచ్చింది. మా హృదయాలం ఆనదంతంతో ఉప్పొంగుతున్నాయని కలిస్ ట్వీట్‌చేసాడు. తన భార్య కూతురితో కలిసి దిగిన ఫోటోలను అభిమానులకు పోస్టుచేసాడు. మరో రెండువారాల్లో మేం నలుగురుసభ్యులున్న ఫ్యామిలీగా మారుతున్నట్లు చెప్పాడు. తనభార్యకుమారుడితోకలిసి దిగినఫోటో ఇప్పటికే ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. ఇప్పటికే కలిస్ దంపతులకు జోషువా హెన్నీ కలిస్ అనే కుమారుడున్నాడు.



# రెండో ఆపిల్ స్టోర్‌ను ప్రారంభించిన టిమ్ కుక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఆపిల్ భారత్‌లో రెండు అధీకృత విక్రయశాలను గురువారం ప్రారంభించింది. సిఇఒ టిమ్ కుక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేడ్రె బ్రియాన్‌తో కలిసి వినియోగదార్లకు స్వాగతం తెలిపారు. కుక్‌తో సెల్ఫీలు దిగేందుకు, ఆటోగ్రాఫ్‌లు తీసుకునేందుకు కస్టమర్లు పోటీ పడ్డారు. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బికెసి పేరిట తొలి స్టోర్‌ను ఏప్రిల్ 18న ప్రారంభించిన విషయం విదితమే. ఢిల్లీ స్టోర్‌ను ఆపిల్ సాకేత్‌గా వ్యవహరిస్తున్నారు. దీన్ని సెలెక్ట్ సిటీ వాక్ మాల్‌లో ఏర్పాటు చేశారు. ఆపిల్ బికెసి తో పోలిస్తే ఢిల్లీలోని స్టోర్ విస్తీర్ణంలో సగం మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఆపిల్ సాకేత్‌లో 70 మంది నిపుణులైన ఆపిల్ ప్రతినిధులు కస్టమర్లకు సేవలు అందించనున్నారు. వీరు 18 రాష్ట్రాలకు చెందినవారు. అందరూ కలిసి మొత్తం 15 భాషల్లో మాట్లాడ గలరు. స్టోర్ల ప్రారంభం నిమిత్తం ఏప్రిల్ 17నే భారత్ చేరుకున్న టిమ్ కుక్ మంగళవారం ఆపిల్ బికెసిని ప్రారంభించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ విపణి అయిన భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు కుక్ తెలిపారు. దేశంలోని తమ కాంట్రాక్టు తయారీదార్ల వద్ద ఉద్యోగుల సంఖ్యను పెంచి 2 లక్షలకు చేర్చాలని ఆపిల్ నిర్ణయించినట్లు సమాచారం. తమ విడిభాగాల తయారీ సంస్థలను భారత్‌లో విస్తరించేందుకు ప్రభుత్వ మద్దతును టిమ్ కుక్ కోరినట్లు తెలిసింది. గత 15యేళ్లలో తమ వ్యాపారానికి చైనా ఎంత సహాయపడిందో, అదే తరహాలో భారత్ మార్కెట్ తమకు కలిసి వస్తుందని ఆపిల్ భావిస్తోంది.



# మైక్రోబ్లాగర్ 'కూ' లోనూ 30% ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** ఇప్పటి వరకు ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని అమెరికా దిగ్గజ మైక్రో బ్లాగర్ ట్విట్టర్ వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి దీని భారత పోటీదారైన కూ కి కూడా వచ్చింది. వివరాల్లోకి వెళితే, దాదాపు మూడేళ్ల కిందట ప్రారంభమైన భారతీయ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ కూ కష్టాలను ఎదుర్కొంటోంది. ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో నష్టాలు, నిధులు సేకరణలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే చేసేది లేక మూడో వంతు మంది ఉద్యోగులను తొలగించిది. ఈ నిర్ణయం వల్ల దాదాపు 260 మంది ప్రభావితమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్లోబల్ సెంటిమెంట్ వృద్ధి కంటే సామర్థ్యంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తుందని కూ ప్రతినిధి వెల్లడించారు. అయితే ప్రస్తుతం తొలగించబడిన ఉద్యోగులకు పరిహారం ప్యాకేజీతో పాటు, ఆరోగ్య ప్రయోజనాలు, కొత్త ఉద్యోగం కనుగొనేందుకు కంపెనీ మద్దతునిస్తోంది. సవాళ్లున్న పరిస్థితుల్లో సామర్థ్యాన్ని పెంచుకుంటూ ముందుకు సాగాలని ఈ భారతీయ సంస్థ భావిస్తోంది. గత సంవత్సరం ట్విట్టర్ కంపెనీని ఎలాన్ మస్క్ కొనుగోలు చేశాక భారీ మార్పులను ప్రవేశపెట్టారు. దీంతో చాలా మంది తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చింది. ఆ సమయంలో మాజీ ట్విట్టర్ ఉద్యోగులను నియమించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నమంటూ కూ సహ వ్యవస్థాపకుడు మయాంక్ బిదావత్కా ప్రకటించారు. అయితే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా తలకిందులయ్యాయని తెలుస్తోంది. దేశీయ మెసేజింగ్ మైక్రో బ్లాగర్ ప్రస్తుతం 6 కోట్ల డౌన్‌లోడ్‌లు ఉన్నాయని పేర్కొంది. వీలైనంత త్వరగా కంపెనీ లాభాల్లోకి రావాలని ప్రయత్నిస్తోంది. ఇతర సోషల్ మీడియా కంపెనీల్లో ఒక యూజర్‌కి అత్యధిక ఆదాయాన్ని కలిగి ఉన్న కంపెనీ తమదేనని పేర్కొన్నారు.




# కాగ్నిజెంట్ వేతనాల పెంపు..

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** కొత్త యేడాది ఉద్యోగులు కంపెనీలు జీతాల పెంపుపై ఎలాంటి ప్రకటన చేస్తాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అమెరికా, యూరప్‌లో ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రముఖ భారతీయ ఐటి సర్వీస్ కంపెనీలన్నీ క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా, టిసిఎస్, ఇన్ఫోసిస్ సంస్థలు బెంచ్ ఉద్యోగుల సంఖ్య పెరగడాన్ని పెద్ద సమస్యగా చూస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని టెక్ కంపెనీలు మాత్రం ఉన్న ఉద్యోగులనే ఇంటికి పంపుతున్నాయి. అయితే ఇండియన్ ఐటి సంస్థలు మాత్రం ఇప్పటి వరకు అలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కాగ్నిజెంట్, తమ వద్ద పనిచేస్తున్న 3,00,000 మందికిపైగా ఉద్యోగులకు తక్షణమే జీతాలు పెంచబోతున్నామని కాగ్నిజెంట్ సిఇఒ రవికుమార్ తెలిపారు. అయితే ఇక్కడ మరో ఇబ్బంది ఏమిటంటే, అమెరికా దిగ్గజం యాక్సెంచర్ లేఆఫ్ ప్రకటన చేసింది. ఈ భారీ తొలగింపుల ప్రకటనలో ఎవరిని కంపెనీల ఇంటికి పంపుతుంది. ఎవరిని ఉంచుతుందని ఆందోళన చేస్తున్నారు. కానీ ఒక విధంగా జీతాల పెంపు ప్రకటన ఆందోళనకర ఆర్థిక పరిస్థితుల్లో ఊరటనిచ్చే ప్రకటనేనని కొంత మంది టెక్కీలు భావిస్తున్నారు. గడచిన 18 నెలల కాలంలో జీతాలను పెంచడం ఇది మూడోసారి కావడం విశేషం. కాగ్నిజెంట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ రెబెకా ష్మిత్ తన పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత వేతన పెంపు ప్రకటన వచ్చింది. ఈ క్రమంలో కంపెనీ అట్రిషన్ రేటు నాలుగవ త్రైమాసికంలో 28శాతం నుంచి 26శాతానికి తగ్గింది.




# పవార్‌తో అదానీ భేటీ

**ముంబై, ఏప్రిల్ 20:** వ్యాపారి గౌతమ్ అదానీ ఎన్సీపీ చీఫ్ శరత్ పవార్‌ను కలిశారు. వీరిద్దరూ ముంబైలోని పవార్‌కు చెందిన సిల్వర్ ఓక్ రెసిడెన్సీలో కలిశారు. అయితే ఈక్రమంలో వారిద్దరి మధ్య దాదాపు చర్చలు రెండు గంటల పాటు కొనసాగాయి. అసలు ఇందులో ఏం చర్చించారనే దానిపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పవార్ అదానీ గ్రూప్‌కు అనుకూలంగే కీలక వ్యాఖ్యలు చేశారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు తాను వ్యతిరేకం కాదని అంటూనే సుప్రీంకోర్టుతో కమిటీ ఉంటే మంచిదంటూ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలవడం అటు రాజకీయంగానూ, ఇటు వ్యాపార వర్గాల్లోనూ ఆసక్తి కొనసాగుతోంది. ఇద్దరి మధ్య సమావేశం ఎందుకు జరిగిందో ఇంకా తెలియరాలేదు. గతంలో ప్రతిపక్షాలు టాటా–బిర్లాలను టార్గెట్ చేసేవని, ప్రస్తుతం అంబానీ–అదానీలపై ప్రస్తుతం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ కామెంట్ చేశారు. అయితే దేశాభివృద్ధిలో టాటా, బిర్లాలు ఎంతగా తోడ్పడ్డారనే విషయం ప్రస్తుతం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకు అదానీ–అంబానీ గ్రూప్ షేర్లను వాడుతున్నారని తెలిపారు. అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ పెట్రో కెమికల్స్, ఇతర రంగాల్లో గణనీయమైన కృషి చేయగా, అదానీ గ్రూప్ పవర్, ఇతర రంగాల్లో చాలా కృషి చేసిందన్నారు. అయితే వీరు చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సరైన సాక్ష్యాలతో రుజువు ప్రజాస్వామ్యంలో అవకాశం ఉండగా, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిందించడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకే అదానీకి వ్యతిరేకంగా హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్టును కాంగ్రెస్ పట్టుకుందన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజులు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఆరంభంలో లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు తర్వాత అమ్మకాల ఒత్తిడితో చతికిలపడ్డాయి. చివరి వరకు ఊగిసలాట ధోరణిలోచలించాయి. చివరికి సెన్సెక్స్ 64.55 పాయింట్లు లాభపడి 59,632.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.70 పాయింట్లు లాభపడి 17,624.45 వద్ద స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 10 పైసలు పెరిగి రూ.82.51 వద్ద నిలిచింది.




టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, విప్రో, టిసిఎస్, టైటాన్ షేర్లు పుంజుకున్నాయి. హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## ఐటి మేజర్ స్టాక్స్ పతనం

**ముంబై, ఏప్రిల్ 20:** ఇటీవల ఐటిమేజర్లు టిసిఎస్, ఇన్ఫోసిస్ తమ నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక మందగమనం ప్రభావం, సవాళ్లను ఈ ఫలితాలు చూపాయి. పైగా ఈ కంపెనీలకు అమెరికా, యూరప్ మార్కెట్ల నుంచే దాదాపు 95 నుంచి 97 శాతం ఆదాయం వస్తోంది. ఈ నెల 18 వరకు స్టాక్ ధరలను పరిశీలిస్తే గత యేడాదిలో ఇన్ఫోసిస్ స్టాక్ 22శాతం పతనం కాగా, టిసిఎస్ స్టాక్ దాదాపు 11 శాతానికి పైగానే పతనమైంది. ఈ క్రమంలో ఇతన ఐటి దిగ్గజాలను గమనిస్తే విప్రో 32శాతం, హెచ్‌సి



ఎల్ టెక్నాలజీస్ షేర్లు 4శాతం, టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు 24శాతం మేర పతనమయ్యాయి. ఇలా టెక్ రంగంలోని పెద్ద కంపెనీల షేర్లు భారీ నష్టాలను ఇన్వెస్టర్లకు అందిస్తున్నాయి. ఈ క్రమంలో మిడ్ క్యాప్ ఐటి కంపెనీలు మాత్రం భారీ రాబడులను అందించాయి. ప్రధానంగా ఈ విభాగంలోని సిగ్నిటీ టెక్నాలజీస్ గడచిన 12 నెలలకాలంలో దాదాపు 68శాతానికిపైగా రాబడిని అందించి టాప్ గెయినర్‌గా నిలిచింది. గత సంవత్సరం ఏదో రోజున రూ.452.25గా ఉన్న ఈకంపెనీ షేర్లు ఏప్రిల్18న రూ.761.85 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో డి-లింక్ 64.50 శాతం, కెపిఐటి టెక్నాలజీస్ 57.90 శాతం, యాక్సెల్య సొల్యూషన్స్ ఇండియా 51.50 శాతం, న్యూక్లియస్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 35.20శాతం, సొనాటాసాఫ్ట్‌వేర్ 35.20 శాతం చొప్పున లాభపడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద ఐటి సంస్థల నుంచి వచ్చే ఆదాయాల్లో మృధుత్వం కారణంగా దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహంలో భాగంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను నిఫ్టీ ఐటి, ఐటి ఇటిఎఫ్‌లతో సహా ఐటి రంగంలోని ఇతర ఎంపికల్లోకి మార్చడాన్ని పరిగణించవచ్చని ట్రేడ్‌ప్లస్ సిఇఒ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో గందరగోళాలు ఉన్నప్పటికీ రానున్న కాలంలో కంపెనీ షేర్లు మెరుగైన పనితీరును కనబరుస్తాయని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ మార్కెట్‌పై దృష్టిసారించే మిడ్‌క్యాప్ ఐటి సంస్థల్లో పెట్టుబడి భవిష్యత్తులో మంచి ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.